తాళ్లపాక అన్నమయ్య పాటలు

అన్నమాచార్య ప్రాజెక్టు
తిరుమల తిరుపతి దేవస్థానములు

తాళ్లపాక అన్నమయ్య పాటలు

M B S Sastry
11-9-00

ప్రచురణ

అన్నమాచార్య ప్రాజెక్టు

తిరుమల తిరుపతి దేవస్థానములు

1999

T.T.D. Religious Series - 559

ప్రథమ ముద్రణ : 1976
ద్వితీయ ముద్రణ : 1999

© తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ప్రతులు : 2,000

వెల : రు. 15-00

ప్రచురణ :
డా॥ I.V. సుబ్బారావు I.A.S.
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

ముద్రణ :
త్రివేణి ఆఫ్‌సెట్ ప్రింటర్స్
14/264, ఈడేపల్లి
మచిలీపట్నం - 1
ఆంధ్రప్రదేశ్

మున్నుడి

కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామిని కీర్తిస్తూ **32,000** పదాలను రచించిన అన్నమాచార్యులు సార్థకజన్ముడు. పద్యకవిత్వం మాత్రమే ప్రాచుర్యం వహించి యుండిన **15**వ శతాబ్దంలో పదకవితలకు శ్రీకారంచుట్టి. శ్రీనివాసుని తత్త్వాని, మహత్త్వాన్ని గానం చేశాడు. మధురభక్తి, శరణాగతి ప్రధానాంశాలుగా శృంగార, ఆధ్యాత్మ కీర్తనలను సృజించి పదకవితా పితామహుడైనాడు.

1978 సం॥ నుంచి అన్నమాచార్య ప్రాజెక్టును స్థాపించి టి.టి.డి. ఈ సంకీర్తనా ప్రచారాన్ని ఒక ఉద్యమస్ఫూర్తితో నిర్వహించడం జరుగుతూ ఉంది. పరమభాగవతోత్తముడైన అన్నమయ్య ప్రచారం భగవత్ భాగవతకైంకర్యంగా సాగుతూ ఉంది. అన్నమాచార్యుల వారి సంగీత సాహిత్యాలతో పాటు పెదతిరుమలయ్య, చినతిరుమలయ్య వంటి ఇతర తాళ్ళపాక కవుల ప్రచారం కూడ ప్రాజెక్టు నిర్వహిస్తూ ఉంది. అన్నమాచార్య ప్రాజెక్టు స్థాపనకు పూర్వరంగంలో ఈ వాఙ్మయంపై అనితర సాధ్యమైన కృషి సల్పిన శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ, శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు, శ్రీసింగరాజు సచ్చిదానందం వంటి సాహితీమూర్తుల సేవలు చిరస్మరణీయాలు. అందులోను సంగీత సాహిత్యాలలో ప్రకాండులైన శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ తాళ్ళపాక వాఙ్మయ పరిష్కరణమే కాక, అన్నమాచార్యుల వారి కొన్ని కీర్తనలను స్వరపరచి కళాకారులకు మార్గదర్శకులైనారు. ఆబాలగోపాలాన్ని అలరింపచేసే అన్నమయ్య పాటల్ని అందరూ పాడుకోవచ్చు. అయితే ఎవరి ఇష్టం వచ్చిన మేరకు వారు పాడుతూ పోతే మనం అన్నమయ్య బాణీలకు న్యాయం చేసినట్లు కాదు.

ఒక్కొక్క కళాకారుని వద్ద ఒక్కొక్క రాగంలో ఈ కీర్తనలు వింటే భక్తులకు కూడ భక్తిరసానుభూతి కలుగదు. అందుకే ఈ రంగంలో నిష్ణాతులైన శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ నేదునూరి కృష్ణమూర్తి వంటి కర్ణాటకసంగీత జగత్ప్రసిద్ధులు స్వరపరచిన అన్నమాచార్య కీర్తనలు ఆలపించడం సముచితంగా ఉంటుంది. సంప్రదాయబద్ధంగా సాగిన ఆ ప్రతిభామూర్తుల కృషిని మనం గౌరవించినటవుతుంది. ప్రఖ్యాత కళామూర్తులేర్పరచిన సంప్రదాయ మార్గంలో వర్థమానకళాకారులు నడిచినపుడే అన్నమాచార్య ప్రచారోద్యమం సత్ఫలితాల నిస్తుంది.

ఈ సంకల్పంతోనే కచేరీలలో అన్నమయ్య పాటలను గానం చేసే కళాకారులందరికీ ఉపయోగకరంగా ఉండాలని **1976**లో ముద్రితమైన ఈ గ్రంథాన్ని మళ్ళీ పునర్ముద్రిస్తున్నాం. భక్తులు, కళాకారులు మా యీ ప్రయత్నానికి చేయూతనివ్వవలసిందిగా కోరుతున్నాం.

డా. ఐ.వి. సుబ్బారావు
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

తాళ్లపాక అన్నమయ్య పాటలు

M. B. S. Sastry

అన్నమాచార్య ఇరువది ఎనిమిదవ
వర్ధంతి మహోత్సవ సందర్భమున
ఆవిష్కరింపబడినది

తొలిపలుకు

తాళ్ళపాక అన్నమాచార్యులు 15వ శతాబ్దికి చెందిన కవి. ఇతడు మహాభక్తుడు; గొప్ప వాగ్గేయకారుడు. 32,000 పాటలను రచించి వేంకటేశ్వరుని శ్రీపాదములను అర్చించి తరించిన మహాభాగవతోత్తముడు అన్నమయ్య. వీరిరచనలను తాళ్లపాకవంశీయులు రాగిరేకులమీద వ్రాయించి తిరుమల దేవాలయమున సంకీర్తన భండారములో భద్రపరచినారు. ఈ రేకులలోని పాటలను పండితులచేత పరిష్కరింపజేసి ప్రచురిస్తున్నాము. ఇప్పటికి 23 సంపుటాలు వెలువడినవి. సంగీతసాహిత్య పరిపుష్టులైన శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు స్వరపరచి ప్రకటించిన రెండు పాటలపుస్తకములూ నేడు అందుబాటులో లేవు. అవికూడ మళ్లీ ముద్రించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అన్నమయ్య పాటలు త్యాగరాజు కృతుల వలె దేశవ్యాప్తం కావాలంటే గాయకులందరూ సహకరించవలసి ఉన్నది. ఎవరికి తోచిన రాగంలో వాళ్లు పాడుకొంటూ పోతే వీనికి స్థిరత్వం ఏర్పడదు. ఈ పాటలు సార్వజనీనం కావాలంటే గాయకులందరు ఈసిద్ధమైన వర్ణమెట్లను అనుసరించే గానం చేయవలెను. అప్పుడే అవి త్యాగరాజు మొదలైన వాగ్గేయకారుల రచనలవలె స్థిరత్వాన్ని, వ్యాప్తిని పొందుతాయి.

ఈదృష్టితోనే రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు స్వరపరచినవి పదిహేను పాటలు, వేంకటేశ్వర సంగీత నృత్యకళాశాల ప్రిన్సిపాలు నేదునూరి కృష్ణమూర్తిగారు స్వరకల్పన చేసినవి పదిహేను పాటలు, కలిపి ఒక సంపుటిగా ప్రచురిస్తున్నాము. పాఠకుల సౌకర్యార్థం ఈ పాటలకు భావవివరణను కూడ చేర్చినాము. దీనిని వేంకటేశ్వర కళాశాల ఆంధ్రోపన్యాసకులైన కామిశెట్టి శ్రీనివాసులుశెట్టిగారు నిర్వహించినారు. ఇటువంటి సంపుటాలను వరుసగ మరికొన్ని ప్రచురించవలెననే మా సంకల్పం.

అన్నమయ్యసంకీర్తనలు ఆపాతమధురమైన సంగీతంతో, ఆలోచనామృతమైన సాహిత్యంతో, భక్తిభావంతో విలసిల్లే నిండురచనలు. వీనిని భావించి అనుభవించడమే రసానందము; దీనిని రసహృదయులకు అందివ్వడమే మా ధ్యేయం.

తిరుపతి,
19—3—76

నామాట

శ్రీవేంకటేశ్వర సంగీతనృత్యకళాశాల ప్రిన్సిపాలుగా నాబాధ్యత 14-3-73 న ప్రారంభమైంది. కళాశాల పరిస్థితులను పరిశీలించి వీనికి రూపురేఖలు తీర్చడం ఎలా అని ఆలోచిస్తున్న సమయంలో శ్రీయుతులు సి. అన్నారావు గారు, శ్రీ పి. యస్. రాజగోపాలరాజు గారు పదవుల లోనికి వచ్చి ఈ కళాశాల స్థాపనకు ప్రధాన ఆశయం అన్నమయ్యపాటలను ప్రచారం చేయడమే అని ఆ బాధ్యత నా మీద తదితర అధ్యాపకుల మీద ఉన్నదని సూచించారు. ఒకవంక వారి ప్రోత్సాహం మరొకవంక నా మిత్రుడు శ్రీ శ్రీనివాసులుశెట్టి అన్నమయ్య సాహిత్యసౌందర్యాలను నా మనసులో ప్రవేశపెట్టడం రెండూ నన్ను ఈ పాటలకు స్వరకల్పన చేసి పాడడానికి ప్రేరేపించినవి. నేను పాడిన ప్రతిపాట కళారసికులను ఆకర్షించడం నా అదృష్టం. నేను మెట్లు కట్టిన పాటలు సంగీతకళానిధి రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారు విని మహదానందం పొందినారు. శ్రీనివాసుని కృప మీపై సంపూర్ణంగా ఉన్నదని నన్ను మనసారా ఆ కళాతపస్వి ఆశీర్వదించినారు. ఈ సన్నివేశాలన్నీ తలచుకొంటూంటే - నేను తిరుపతికి రావడం, తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యంలో పనిచేయడం శ్రీ అన్నమాచార్య కళారాధనకేనేమో అని తోస్తుంది. నేను వచ్చిన పనిని స్వామి నాకు గుర్తుచేసినట్లైనది. శ్రీనివాసుని చరణ పద్మాలను ఎన్నటికీ వాడని భావకుసుమాలతో అర్చించిన ఆ సంకీర్తనాచార్యుని సంకీర్తనలను గానం చేయడం నా పూర్వజన్మ సుకృతంగానే భావిస్తున్నాను.

పరమభాగవతోత్తముడైన శ్రీ అన్నమాచార్యులకు నేను చేసే తొలిపూజ ఈ పదిహేను పాటల స్వరకల్పన. ఈ సందర్భంలో నేను చెప్పవలసిన ముఖ్యమైన మాట ఒకటున్నది. ఈ పాటలలోని సాహిత్య

భావాన్ని అనుభవించినప్పుడు స్ఫురించిన రాగాలలో వర్ణమెట్లను ఏర్పరచినాను. రాగిరేకులలోని రాగాలను ఇలా మార్పుచెయడానికి సాహసించిన నన్ను రసికహృదయులైన పెద్దలు మన్నిస్తారనె విశ్వసిస్తున్నాను. నా దృష్టిలో సాహిత్యప్రధానాలైన అన్నమయ్య వాటలను పాడడానికి విశేషమైన సంగీతజ్ఞానం అవసరం లేదు. ఏమాత్రం పాడే అభ్యాసమున్నవాళ్ళైనా ఈ పాటలను పాడుకోవచ్చును. ఈ ఉద్దేశ్యంతోనే నేను స్వరాలను సులభశైలిలో కూర్చి అందరికీ అందుబాటులో ఉండేటట్లు తయారుచేశాను. సాహిత్యభావం చెడకుండా సంగీతశక్తి న్యూనత కలుగకుండా కూర్చిన ఈ చిట్టలను నలుగురూ పాడుకోగల్గినప్పుడే నా ఈ ప్రయత్నం అర్థవంతం ఔతుంది.

తిరుపతి
22–8–1976

నేదునూరి కృష్ణమూర్తి,
ప్రిన్సిపాలు, శ్రీవేంకటేశ్వర సంగీతనృత్యకళాశాల,
తిరుపతి.

మనవి

అన్నమయ్య ఒక మహావ్యక్తి. ఇతని కవితాశక్తి పదరచనలలో అనంతముఖంగా వ్యాపించింది. ఈతని కవితకు సంగీతం రుచిని కలిగిస్తే - భక్తి వర్చస్సు నిచ్చిందీ. అందుకే వీరి పాటలు అలమేలు మంగా వల్లభునే అలరించినవి. అన్నమయ్య సంకీర్తనములు విన్న శ్రీనివాసుడు 'ఇతరవాగ్విరక్తుడైనాడట.' లోక మితనిని హరిభక్తుడని పూజించినది - పదకవితాపితామహుడని స్తుతించినది - సంకీర్తనాచార్యుడని కీర్తించినది. పదకర్త అనే నిరసనభావంతో కాబోలు పండితలోకం ఈ మహాకవి ప్రతిభను గుర్తించి స్తుతించలేక పోయినది. ప్రబంధ కవులందరూ అన్నముని అన్నివిధాలుగా ఉపయోగించుకొన్నవారే. అదేమిచిత్రమోకాని ఒక్క ప్రబంధకర్త కూడ ఈ కవిని పేర్కొనలేదు; తెనాలివానిపేర తాళ్ళపాక కవులను గురించిన చాటు వొకటి మాత్రం ప్రచారంలో ఉన్నది. తిరుమల వేంకటేశ్వరుడు మాత్రము ఈ పరమభాగవతోత్తముని రచనలను తన కోవెలలోని సంకీర్తనభండారంలోనే కొన్ని వందల ఏండ్లు భద్రపరచి తన భక్తపక్షపాతమును చాటుకొన్నాడు. కాలం కలసి వచ్చినది. శ్రీనివాసచరణముద్రాంకితములైన అన్నముని 'పదము' లను దేశవ్యాప్తం చేయాలనే అచంచల దీక్షతో దేవస్థానం ఛేర్మన్ శ్రీ సి. అన్నారావుగారు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి. యస్. రాజగోపాలరాజుగారు విశేషమైన కృషిచేస్తున్నారు. ఈ పవిత్రకార్యమును చేపట్టిన వీరికి ఆంధ్రదేశమంతయు ఋణపడి ఉన్నది. వీరి సంకల్పమునకు ప్రతీక ఈ "తాళ్ళపాక అన్నమయ్య పాటల పుస్తకము."

అసాధారణమైన ఈ అన్నమయ్య సాహిత్యం మీద నాకు అభిరుచిని కలిగించినవారు పూజ్యులు శ్రీమాన్ రాళ్లపల్లి అనంత

కృష్ణశర్మగారు. ఈ వాఙ్మయం మీద నాకు గల అనురక్తిని పసిగట్టి అన్నమయ్య రచనలను నా సిద్ధాంత వ్యాసంగానికి సూచించినవారు గురువర్యులు ప్రొఫెసర్ జి. యన్. రెడ్డిగారు. ఈ మహాభాగుల అనురాగమే నా సాహితీజీవిత రాగోదయం. అన్నముని మీద నాకుగల శ్రద్ధే శ్రీ అన్నమాచార్య సారస్వత కళారాధనలో పాలుపంచుకొనే అదృష్టాన్ని కలిగించింది. అన్నమయ్య గేయాలకు భావవివరణం చేయడమనే గొప్పపనికి నేను పూనుకోవడం రసహృదయులు నేదునూరి కృష్ణమూర్తిగారి ప్రోత్సాహంవల్లనే. ఈ "తాళ్లపాక అన్నమయ్య పాటల"కు భావవివరణ చేయవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారు ఆదేశించినప్పుడు నాకు ఆశ్చర్యం కలిగింది. ఇది ఆ శ్రీనివాసుని ఆదేశంగానే భావించినాను. 'శేరె యితరుల్నీ లీలకుం బాత్రముల్' అనే విష్ణుచిత్తీయంలోని వాక్యం గుర్తుకు వచ్చింది. వారి ఆమోదంతో బెంగళూరుకు వెళ్లి పూజ్యులు శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారి మంగళాశీస్సులను పొంది ఈ భావవివరణ కార్యానికి శ్రీకారం చుట్టినాను. అన్నమయ్యది ఒక 'సారస్వత క్షీరసముద్రం' అందు నావంటి అల్పజ్ఞుడు చేయగలిగినదేమున్నది. 'తితీర్షుర్దుస్తరం మోహాదుడుపేనాఽస్మి సాగరమ్' అన్న కాళిదాసోక్తి నాపట్ల సత్యమైనది.

ఈ పుస్తకంలో ఉన్న పాటలసంఖ్య ముప్పై. ఇందులో పదిహేను పాటలు శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు స్వరపరచినవి. మిగిలిన పదిహేను శ్రీ నేదునూరి కృష్ణమూర్తిగారు స్వరకల్పన చేసినవి. శ్రీమాన్ రాళ్లపల్లివారి పదిహేను పాటలు వారు ఇంతకు ముందు స్వరపరచి ప్రకటించిన సంపుటములనుండి గ్రహించినవే. వీనికి లఘుటీక వారు పొందుపరచినదే. వారి మాటలను "రా. అ. కృ. శర్మ" అనే పుటాంతరాలతో సూచించినాను. శ్రీ నేదునూరి వారి పాటలకు, 'దీనుడ నేను,' 'అదివో అల్లదివో,' 'పలుకు తేనెల తల్లి'

అను మూడింటికి తప్ప, మిగిలిన పం(డెండింటికి లఘుటీక నేను సంత రించినదే. మొత్తం పాటలకన్నింటికీ భావవివరణం నేను చేసినదే. నా వ్రాతను 'కా. శ్రీ' అనే పుటాక్షరాలతో సూచించినాను. ఈ పాట లకు కూలంకషంగా వ్యాఖ్యానంచేసే అధికారం నాకులేదు. ఈ పుస్తకాన్ని ప్రచురించడంలో అధికారులదృష్టి అదికాదు. శబ్దాల సాధ్వసాధుత్వ నిర్ణయాలకు నేనుపూనుకోలేదు. శబ్దాలకు అర్థాలు, అందుబాటులో ఉన్న నిఘంటువులను చూచి, నలుగురు పెద్దలతో చర్చించి నా ఊహాకందినంతవరకు జోడించి కూర్చినవే. పాట మొత్తం చదివి నా బుద్ధికందిన బొమ్మను పట్టి భావాన్ని వివరించాను. ఇందలి శైలి వ్యావహారికమే. కేవలం పఠితలనేగాకుండా శ్రోతలనుకూడ దృష్టిలో ఉంచుకొని రచన సాగించినాను. ఈ సంపుటిలోని పాటలన్నీ అన్నమయ్యవే. ఒక్క 'కంటి శుక్రవారము' అనే పాట అన్నమయ్యదో, తిరుమలయ్యదో స్పష్టంగా తెలియదు. 'అలమేలుమంగ' దివ్యనృత్యపు పాటతో ప్రారంభమై 'పలుకు తేనెలతల్లి' పవ్వళింపు పాటతో ఈ పాటలపుస్తకం పరిసమాప్తం కావడం ఊహాకందని విచిత్రం. అంతా జగన్మంగళ అలమేలుమంగ ఆశీర్వాదంగానే భావిస్తున్నాను.

ఈ భావవివరణ విని నన్ను సవరించి, ప్రోత్సహించి ముందుకు నడిపించిన శ్రేయోభిలాషులు, స్నిగ్ధహృదయులు పద్మశ్రీ డా॥ పుట్టపర్తి నారాయణాచార్యులు, ఈయుణ్ణి గోపాలకృష్ణమాచార్యులు, యల్లంరాజు శ్రీనివాసరావు, డా॥ ముట్నూరి సంగమేశం, సముద్రాల నాగయ్య, గౌరిపెద్ది రామసుబ్బశర్మ గార్లు - వీరికి నా హార్దమైన కృతజ్ఞతలు.

ఇంత స్వల్పకాలంలో ఇంత చిక్కైన పనిని రాత్రింబవళ్లు పనిచేసి ఇంత అందంగా అచ్చొత్తించిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రెస్ మేనేజర్ శ్రీ ఎం. విజయకుమార్ రెడ్డి గారికి, కవర్ పేజీని సర్వాంగ

సుందరంగా తీర్చిన సప్తగిరి సంపాదకులు శ్రీ కె. సుబ్బారావు గారికి, ఇతర సాంకేతిక సిబ్బందికి నా హృదయపూర్వకమైన ధన్యవాదములు.

ఈ కార్యభారాన్ని తనదిగానే భావించి నాకు త్రికరణశుద్ధితో చేయూతనిచ్చిన ఆత్మీయమిత్రము చేట్లూరు శేషాద్రికి నేను చెప్పగలిగిన దేమున్నది. అతనికి శ్రీనివాసుని మంగళాశాసనాలు.

పూజ్యులు గురువర్యులు శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారి అడుగుందామరలే ఆశ్రయమైన నాకు 'పాలుపోసి పెంచిన నాపాలి వేంకటేశ నే తోలుబొమ్మ(జుమ్మీ' అన్న అన్నమాచార్యుల అమృతవాక్కే స్మరణీయము. ఇంతకన్న నేను మనవి చేయగలిగిన దేమున్నది. ముందు పుస్తకమున్నది. ఆర్యమిత్రులే ప్రమాణము.

తిరుపతి,
25–3–1976

కామిశెట్టి శ్రీనివాసులుశెట్టి
ఆంధ్రోపన్యాసకులు, శ్రీవేంకటేశ్వర కళాశాల

ఉపోద్ఘాతము

తెలుఁగుసారస్వతమున కాలమునందును పరిమాణమునందును
గుణమునందును ఇప్పటికి అగ్రస్థానమలంకరించినవి శాళ్ళపాక
అన్నమయ్యగారి గేయరచనలు. ఇంచుమించు ఆయంతస్తుకే రాఁ
గలిగినవి ఆయనకుమారుఁడు తిరుమలయ్యగారి గేయములు. తిరుమ
లయ్యగారి పుత్రుఁడు చినతిరుమలాచార్యుని రచనలును గణనీయములే.
పదునాలుగు వేలకు ఈషదూనముగానుండి, శ్రీ వేంకటాచలము మీఁది
స్వామిసన్నిధిలోనే, రాగిరేకులందు రచయితలే చెక్కించి సంకీర్తన
భండారమున ఈ నాలుగువందల యేఁబదియేండ్లుగా అసూర్యంపశ్య
ముగా భద్రపఱచియున్న యీ రచనలను వెలికిఁదీసి పరిశోధించి ప్రక
టించు చుండు శ్రీ తిరుమల తిరుపతి దేవాలయ కార్యనిర్వాహకుల
మహా ప్రయత్నము సర్వవిధముల ఆ శ్రీనివాసులయనుగ్రహమునకును
శ్రీ అన్నమాచార్యుల యాశీస్సులకును పాత్రమైనది.

౧౯౩౮ లోఁ గాఁబోలు ఈ కీర్తనలు మొట్టమొదలు నాదృష్టి
నాకర్షించినవి. వట్టి సాహిత్యము మాత్రము ప్రకటింపఁబడియుండుటచేఁ
అదిగూడ చాల సవరింపవలసియుండుట వలన, ఇంతలో ఏవో కారణ
ములచే ఆ పాటల తరువాతి ముద్రణము కొంతకాలము నిలుపఁబడి
నందున వానివిషయమై కొంత యుదాసీనముగా నుంటిని. కాని
యెప్పుడైనను చదివినప్పుడు ఆ రచనలందలి అసాధారణ భావనాశక్తి,
భాషయందలి స్వతంత్రమధురధార, భావములందుఁ గానవచ్చు అసంది
గ్ధమైన యార్జవము, విషయవైవిధ్యము - వీనికి పరవశము కాక
తప్పినదికాదు. మీఁదు మిక్కిలి ఇవి నిబద్ధమైన గేయ ప్రబంధములుగా
రచింపఁబడినవే తప్ప పద్యగద్య కావ్యములవలె చదువరికి స్వాతంత్ర్యము
నిచ్చునవికావు. నిబంధించు రాగతాళములలో ఎందును — ఒకటి రెండు

చోట్లఁ దప్ప – తాళమును జేర్కొనియుండలేదు. పట్టి రాగము పేరు మాత్రము సూచింపఁబడి యున్నది. రాగతాళములలో రాగముకంటె తాళమే ప్రబలతరమైనది. రాగమును మార్చినంత సులభముగా, ధారాళముగా, పాటతాళమును మార్చలేము. పాటయందలి యక్షరములు ప్రాయశః తాళగతినిబట్టియే కూర్చఁబడి యుండును. ఇట్టిచో రాగములను మాత్రము పేర్కొని, రేకులు చెక్కించినవారు తాళముల నేల చెప్పరైరో ఊహించుట కష్టము. మఱి ఆ రాగములలోఁగూడ ఎన్నో ఇప్పుడు పాడుకలో లేనివి. కొన్ని ప్రబలరాగములలో కలిసిపోయినవి. మఱికొన్నిటి స్వరూపమే మనకిప్పటికి తెలియదు. తెలిసిన రాగములలోను కర్తలు ఏ కృతిని, ఏ స్వరములో, ఏయే మెఱుఁగు మెఱుఁగులతో ఎట్లు ఎత్తి, ఎట్లు ముక్తాయించిరో తెలిసికొనుమార్గము కానరాదు. రచనలు వ్రాసిపెట్టు లిపి యేర్పడవందున, సంగీతకళ మనదేశమందెంత అభివృద్ధిఁ జెందెనో అంత నష్టమును అనుభవించినది. స్వరపఱచి, తాళమాత్రలను అంగములను సూచించి వ్రాయుపద్ధతి సంగీతమునకు ప్రాయశః కడచిన శతాబ్దపు కడపటిభాగములోనే వ్యాప్తికి వచ్చినదనవచ్చును. అంతకు వెనుక గానకళయంతయు శ్రుతిపాఠమువలె, ఉపాధ్యాయశిష్యపరంపరల వాదానువాద ప్రవాహమందే నిలిచియుండెను. నే నెఱిఁగిన ప్రాచీన సంగీత విద్వాంసులందఱును పాఠముచేసిన కీర్తనలభాషనుమాత్రము వ్రాసిపెట్టుకొని స్వరరచనను శక్తికొలఁది ఏకసంథగానో బహుసంథగానో గురువుగారినుండి గ్రహించి సాధించినవారే. ఇఁక ఈ తాళ్ళపాక వారి పాటలు పాడు పరిపాటి యేకారణముల చేతనైననేమి, చాలనాళ్ళక్రిందనే క్షీణించినది. దక్షిణదేశమందలి నిత్యభజనక్రమములో సంప్రదాయముగా 'దేవేశగణారాధిత' 'నారాయణ తేనమో నమో' అను నిట్టి తాళ్ళపాక వారి పాటలొకటి రెండు పాడు పద్ధతి నేఁటికిని కలదని విన్నానుగాని నేనెఱుఁగను. తాళ్ళపాక వంశీయులలోగూడ ఆపాటలపద్ధతిని నిలుపుకొన్న వారు నాకుఁగాన రాలేదు. మఱి సంగీతము కళగా, జీవనో

పాధిగా, అభ్యసించు ఆధునిక విద్వాంసులను త్యాగరాజస్వామి, దీక్షితులు, శ్యామాశాస్త్రులు మొదలగు మహనీయుల యపూర్వోదార రచనలుఆకర్షించి అంతకు వెనుకటి రచనల విషయమున అశ్రద్ధ గలుగఁ జేసినవి. ప్రాచీన విద్వాంసులు వీనిని పాడుచుండిరనుటకు సందేహము లేదు. ఈ శతాబ్దము మొదటిభాగమున సంగీతరచనలు సస్వరతాళ గమక చిహ్నముగా ప్రచురించుటలో భగీరథ ప్రయత్నము చేసిన మహానుభావుఁడు ఎట్టియాపురపు శ్రీ సుబ్బరామదీక్షితులు, తన 'సంగీత సంప్రదాయ ప్రదర్శిని' రెండవభాగపు అనుబంధమున (పుట. ౫౨.) 'నామొ రాలింపవే అయ్యా వెంకటరమణా' అను కాంభోజిరాగ ఝంపతాళ కీర్తనను, తన 'ప్రథమాభ్యాసపుస్తకము' నందు (పు. ౧౦౧.) 'శ్రీపతిపాదతీర్థమే చెడనిమందు' అను అట్టతాళపు శంకరాభరణ కీర్తనను, మొట్టమొదలు ప్రకటించెను.*

తరువాతి యే సంగీతగ్రంథమందుఁగాని తాళ్ళపాక బయకారుల పేరుగూడఁ గానరాదు. పై రెండుకృతులైనను ఏ సంగీత విద్వాంసుఁడుగాని పాడఁగా నే వినలేదు. ఎవరైనను అనుభవరసికులగు సమర్థులు ఈ రచనల సంగీతసంప్రదాయము నుద్ధరింతురేమో యని యెంతో యాసతో నుంటిని కాని అట్లు జరుగలేదు.

ఉన్న స్వరూపము తెలియనప్పుడు ఊహించియైనను అనుభవింపజూచుట మానవ స్వభావచాపలము. కనుక నాకు తెలిసి రాగముల సంకీర్తనములలో, నే నూహింపఁగల తాళమునకు సరివచ్చు వానిని, నే నెఱిఁగినంతలో ప్రాచీనమైన వాగ్గేయకారకుల సంప్రదాయము నూఁతగాఁగొని, మెట్టులువేసి పాడుకొనఁ ప్రయత్నము

---

* ఈ రెండు కీర్తనలును రేకులలో కానరావు. 'శ్రీపతిపాద' అను నది మాత్రము శ్రీ తాళ్ళపాక వెంకటశేషాచార్యుల వారింటి వ్రాతప్రతిలో ఈ షట్పాఠ భేదములతో నున్నది. ఇవి రెండును తాళ్ళపాకం చిన్నయ్యరచనలని దీక్షితులు వ్రాసిరి. చిన్నన్నవి ద్విపదకృతులు లభించినవిగావి గేయములు ఇంతను లభింపవలసియున్నవి.

చేసితిని. అట్లు మొట్టమొదలు నేఁ బాడుకోఁగలిగినది 'అలరులు గురియగ' అను అలమేలుమంగమ్మ దివ్యనృత్యపుపాట. కనుక ఈ పాటల సంగ్రహములో దానినె నాందీపదముగా చేర్చితిని. నే నూహించిన స్వరరచనతోఁగూడ ఈ తాళ్ళపాక పాటలను ప్రప్రథమున తమ ఆంధ్ర వారపత్రికలో క్రమముగా ప్రకటించి నన్ను ధన్యుని జేసినారు శ్రీ శివలెంక శంభుప్రసాదుగారు. వారియప్పు నేను నీఁగ లేనిది.

ఈ పాటలకు వర్ణమెట్లను కుదిరించుటకు మూలమైనది నా రచనాశక్తికాదు. మఱి ప్రాచీన వాగ్గేయకారుల దాటులే, వారి పలుకుబడులే యిందు బహుళముగా నుండుట అనుభవముగలవారందఱికిని సుగ్రహమే. మనదేశమున సంగీత సాహిత్యరచనలు అనాదిగా అవినాభూతముగా కలిసి నడుచుచున్నను సంగీతము సాహిత్యమునకు శోభాకరము మాత్రముగానే వెనుకనుండి నడచినదనియు వట్టి నాద రచనలు అంతగా పూర్వకాలమున లేవనియు చెప్పవచ్చును. ఎట్లును దక్షిణ దేశమున భక్తి, శృంగారము, వీరము మొదలగు భావములను భగవద్విషయముగాఁగాని, ప్రభువులను గూర్చిగాని, వెలువరించు రచనలు చాలవఱకు నిబద్ధగేయములేయైనను వాని భాషారచనకు దేశములోనున్న విలువ నాదరచకు లేదుగావుననే ఆ గానపద్ధతులు నశించినవి. లేదా అసలు గుర్తింపరానంత మార్పును జెందినవి. ఆళ్వార్ల, నాయన్మార్ల శ్రీసూక్తులన్నియు నిట్లే పరిణమించినవి. అందును ఆళ్వార్లదివ్యప్రబంధములు వాని కేర్పడిన ప్రాచీనరాగతాళములు రెంటిని పూర్తిగా త్యజించినవి. ఇప్పటి వానిపఠనపద్ధతిలో సంగీత గంధము కూడ లేకుండుట యట్లుండఁగా కర్ణవేధకమైన కటుధ్వనియే ఆవాపో ద్వాపముతో వినవచ్చుచున్నది. శైవసమయాచారుల గేయరచనలు ఎంతో మేలనియు వాని సాంప్రదాయిక గానమును ఆయా మఠాధిపతులు ఎంతోజాగ్రత్తతో కాపాడుకొనుచు వచ్చుచున్నారనియు

విన్నాను. కావచ్చును. రాజాస్థానములలోని గేయరచనలు ఆయా రాజులతో సన్నియోగశిష్టములై అంతరించినవి. భగవద్భక్తపరంపర వారు సంగీతమైననేను సాహిత్యమునేమో బహుళః సంరక్షించుకొని వచ్చినారు. ఆంధ్ర కర్ణాటదేశములలో విష్ణుభక్తిని శివభక్తిని ఎక్కువ వ్యాప్తికిఁ దెచ్చిన శ్రీ ఆనందతీర్థ బసవేశ్వరుల కాలమునకు తరువాతనే గానశోభితమైన భక్తిశృంగార రచనలు ఎక్కువగా బయలుదేరినవి. జనుల నుద్బోధించి యాకర్షించుటయందు, ఆత్మానుభవమునందు గానకళకుఁగల ప్రబలశక్తి నాకాలమువారు ఎక్కువగా కనుఁగొన్నారు. కాని వీరశైవ మతభక్తులు పాట పద్యము గద్యము ఏదియుఁగాక అన్నిటి గంధమునుగల 'వచనము' అనఁబడు రచనలయందు మతి ప్రచారమును సాగించిరి. కన్నడములో అవి అసంఖ్యముగాఁ గలవు. కర్ణాటక వైష్ణవులు రాగతాళనిబద్ధమైన పదములనే యుపయోగించుకొనిరి. కాని రాజకీయ విప్లవముల కారణమునఁగాఁబోలు ౧౫-వ శతాబ్దమువఱకు వారి రచనాకార్యము సుస్థమై సాగలేదు. విజయనగర సామ్రాజ్యము వేళ్ళూరి నిలుచుచున్న కాలమది. మహమ్మదీయ దండయాత్రల భయము క్షీణించి దేశము శాంతిదాంతుల ననుభవింప నుపక్రమించిన సమయమది. ప్రజలలో అంతఃకలహములు స్వార్థపరత మొదలగు విప్లవము తర్వాత ప్రబలు దుర్గుణములను తొలఁగించి సంస్కరింపవలసిన యవసరమది. మాధ్వమత ప్రవర్తకులలో శ్రీపాదరాయ స్వామి, ఆయనశిష్యుఁడు వ్యాసరాయస్వామి, ఆయన శిష్యుడైన పురందరదాసు మొదలగు మహామహులు పాటలమూలమున భక్తి, తత్త్వ నీతి, ధర్మాదులను బహుముఖముగా కన్నడభాషలో బోధించిరి. మాధ్వవైష్ణవ సంప్రదాయమందు 'దాసకూటము' అనఁబడు శాశ్వత సంస్థనే నెలకొల్పిరి. అది నేఁటికిని నడచి వచ్చుచున్నది. ఆ సంస్థ రచించిన 'దేవరనామములు' అనఁబడు పాటలు లక్షలకు మించినవి. అదే ౧౫-వ శతకమందే వీరశైవ మతానుయాయుఁడగు 'నిజగుణ శివయోగి' అనునతఁడు చక్కని పాటలమూలముననే తత్త్వములను

బోధించెను. 'కైవల్యపద్ధతి' అను పేరుగల అతని కన్నడగేయములు — సుమారు రెండువందలకు పైఁబడినవి — నేఁడునుగలవు. కాని వీరశైవులలో తరువాత ఆ సంప్రదాయము వర్ధిల్లలేదు. భగవద్రామానుజుని శ్రీవైష్ణవ మతమునకును ఆంధ్రదేశములో ఆశతాబ్దమందే వ్యాప్తి మొదలైనట్లున్నది. ప్రాచీన వీరశైవుల వచన రచనలు అనుకరించియే కాఁబోలు, కృష్ణమాచార్యుఁడను శ్రీవైష్ణవభక్తుఁడు పదుమూఁడవశతకమున కాకతీయ సామ్రాజ్యకాలమున రచించిన 'సింహగిరి నరహరి వచనములు' అనునవి తప్ప ప్రాచీన రామానుజీయుల రచనలు తెలుఁగులోఁ గానరావు. అవిగూడ ఇంకను వెలువడలేదు. పదునైదవ శతకమందే అహోబల నృసింహదేవత నాశ్రయించి శ్రీఆదిశఠగోప యతీంద్రుని ప్రయత్నము తెలుఁగుదేశమున విశిష్టాద్వైత సంప్రదాయము వ్యాప్తినెక్కువ సాధింప మొదలిడినది. నందవరీకనియోగియైన తాళ్ళపాక అన్నమయ్యకు విశిష్టాద్వైత సిద్ధాంతోపదేశ మీ యతీంద్రునివద్దనే జరిగినది. పంచ సంస్కారములు మాత్రము అన్నమయ్యకు చాల చిన్నతనమందే శ్రీ వేంకటేశ్వరుని యాజ్ఞచే 'విష్ణు' నామకుఁడగు నొకానొక యాచార్యుడు తిరుమల మీఁదనే చేసినాఁడు. ఆ కాలమందలి శ్రీ పాదరాయస్వామి కర్ణాట గేయరచనలు చూచిన యుత్సాహముచేఁగాబోలు, అన్నమాచార్యుఁడును తెలుఁగున పాటలు రచించుట కుపక్రమించి సహజప్రతిభా బలముచే అవిచ్ఛిన్నమైన భగవద్భక్తి తపశ్శక్తిచే అధ్యాత్మశృంగార భావభరితములైన పాటలు ముప్పది రెండువేలు రచించి, తక్కిన వారికెల్లను, తెలుఁగువారికి సత్యమైన 'పదకవితాపితామహుఁడు' అయ్యెను. అతని కుమారుఁడు పెద తిరుమలాచార్యుఁడు, మనుమలు చిన్నతిరుమలయ్య, చిన్నన్నయనఁబడు చిన్నతిరువేంగళనాథుఁడును ఆ సంప్రదాయమును ముందుకు సాగించిరి. తరువాతఁగూడ ఎందఱో పదకవులు తెలుఁగున రచనసాగించిరి కాని వారు అన్నమాచార్యుల శృంగారరసపదముల ననుకరించినంత అధ్యాత్మభక్తిపదముల ననుకరింప

లేదు. మఱియు, అన్నమాచార్యులనే పూర్తిగా మఱచి తరువాతి వెట్టి శృంగారపదముల కర్తయగు క్షేత్రయ్యనే పదకవితకు మూలముగా భావించినాము మనము. * తెలుగులో పదమనగా శృంగారమయమైన గేయరచనకే పేరైనది.

విస్తరమునకు జంకవ్యుఁడను. చెప్పవచ్చినదేమనగా: ఈ ఐదు శతాబ్దములుగా మనదేశమున - ముఖ్యముగా తెలుఁగు కన్నడ సీమలందు - ప్రవహించుచున్న పదసారస్వతమున కండగా నిలిచిన సంగీతకళ, ఒక సంప్రదాయముగా ఏర్పడి, ఇంచుమించుగా ఒక స్వరూపముతోనే, ఎక్కువ రచనాభేదములు లేక, నిలిచియున్నది. రాగముల సంఖ్యగూడ మితము. మనకు లభించిన యీ ౧౪ వేలకీర్తనములందెల్ల నియుక్తములైన రాగములు ౮౯; ఒక నూటికిని దక్కువ! ఇప్పుడు లభించిన త్యాగరాజ కీర్తనలు ౭ వందలకే ౨౧౦ కి మించిన రాగములుపయోగింపఁబడినవి! ఆ ౮౯ టిలోను ఎక్కువగా నుపయోగించినవి ౨౫ రాగాలు మాత్రమే. ఇఁక తాళములమాట రేకులలో లేదని చెప్పితిని. కాని కన్నడాంధ్రములలోఁగల యితర పదములను పాడునట్టి పద్ధతిని జూచినచో, ఈ పాటల యతరప్రమాణమును యతిప్రాసలను పరీక్షించితిమేని, ఆది, రూపకము, జంపె, అట్ట, మిశ్రచాపు, త్రిపు[illegible]దలగు సుప్రసిద్ధ తాళములే ఇందును ఉపయోగింపఁబడినట్లు ఊహింపవచ్చును. భావము భాషారూపముగా మనస్సులో స్ఫురించిన వెంటనే, తత్కాలమునకు స్ఫురణకు వచ్చిన యే సిద్ధమైన వర్ణమెట్టునో గ్రహించి రచన సాగించినట్లే కానవచ్చునే తప్ప నూతన నాదశరీర కల్పనకై ప్రత్యేకముగా వారు పరిశ్రమించినట్లు తోఁపదు.

---

* ఇట్లే కీర్ణాటకుఁడు కర్ణాటక సంగీతకళకే పితామహుఁడని పురందరదాసులను పొగడుచున్నారు. పురందరదాసుల రచనలన్నియు గానవిషయమున ఆయనకాచార్యప్రాచార్యులైన వ్యాసరాయ శ్రీపాదరాయుల పద్ధతిలోనే యున్నవి. మఱియు పురందరదాసుఁడు అన్నమాచార్యులకు శిష్యునివంటివాఁడు. (చూ. అన్నమాచార్య చరిత్రము పు. ౪౪-౪౫)

కనుకనే ఈ పాటలను స్వరపఱుచుటయందు నాచేసినపని యెల్ల నాకు తెలిసినంతలో ప్రాచీన పదకీర్తనల మెట్టులకే ఈసంకీర్తనముల సాహిత్యమునతికించుట. మఱియు స్వతంత్రముగా క్రొత్తవర్ణమెట్లు కల్పించు సాహసమునకు చేయివేతమని చాపల్యము పుట్టినను, స్థిరమైన యతిప్రాసలు, దాని ననుసరించిన పదవాక్య భావముల విఱుపులు - వీనిచే దృఢముగా నియమితమైన యీరచనలు ఆ స్వతంత్రమునకవకాశమీయలేదు. ఆ ప్రాకారములోపల నాచేయఁగలిగినంత చేసితిని. చేయవలసినవి వేలు. నేఁజేసినవివందలు గూడఁగావు. స్వతంత్రముగా నవనవముగా వీనికి స్వరరచన చేయఁగల ప్రతిభాధన్యులకు కావలసినంత యవకాశమున్నది.

ఈ పాటలకు రేకులలో పేర్కొనఁబడిన రాగములన్నియు ఇంచుమించు ప్రాఁతఁబడినవ్యతను గోల్పోయినవనియు, కనుక ఇప్పుడు జనప్రియమైన క్రొత్తక్రొత్తరాగములలో పోకడలలో వీనిని పొదిగించిననే తప్ప లోకులువీని నాదరింపరనియు పలువురికి సందేహమున్నది. కొంత నిజమే. కాని రాగములరక్తికి వాని స్వరూపమునకంటె పాడునట్టి కళావంతుని ఆధ్యాత్మికచిత్తవృత్తి ముఖ్యకారణమని నాయనుభవము. ఏరాగమందు రచించిన యేకృతినైనను మఱి యేరాగమందైనను పాడవచ్చుననుట సామాన్య సంగీతవిద్యార్థులుగూడ ఎఱిఁగిన విషయమే. కనుక రాగభేదముచేత రక్తికలుగుననుట చాలా స్థూలమైనయభిప్రాయము. మఱియు నేఁటి క్రొత్త రేపటికి ప్రాఁతగా మారకతీరదు. ఇంతేకాదు. కర్తయుపయోగించిన పదములు భావములును ప్రాఁతపడినట్లు మనకు తోఁపవచ్చునుగదా. అప్పుడు వానిని గూడ మనరుచికిఁ దగినట్లు మార్చుటయు పూనుకొంటిమేని మననవ్యప్రియత్వపుదెబ్బకే ప్రాచీనమహాకవియును తట్టుకోలేఁడు! కనుక కళోపాసకులుపయోగించిన పరికరముల యంతస్తును మీఱి లోఁతుకు దిగి వారి యాధ్యాత్మికవృత్తులను గ్రహించి యనుభవించుటయే కళారసికుల ప్రయత్నము గావలయును.

తాళ్ళపాక వారుపయోగించిన రాగములనేకము లిప్పుడు వాడు
కలో లేవని చెప్పితిని. కాని దేశాక్షి, సామంతము మొదలగు కొన్ని
రాగముల స్వరూపము ఇంకను పూర్తిగా అంతరించలేదు. క్వాచిత్క
ముగా నున్న లక్ష్యములను లక్షణగ్రంథములను బట్టి, స్వరసంచార
స్వరూపమునుబట్టి, వాని వ్యక్తిని నిలుపవచ్చునని నానమ్మిక. ఇది
గాక ఇప్పుడెక్కువగా వాడుకలో ఉండు రాగములస్వరూపముగూడ
వట్టి జన్యజనకస్వరూపముల ఆరోహణావరోహణముల మెట్టును
దాఁటి, స్వరసంవాదములు, చతుష్కముల (స-మ, ప-స, మ-ని)
పరస్పర సాంగత్యము, వివాదానువాదములు, సిద్ధమైన సంకేతము,
చారిత్రిక పరిణామము,- మొదలగు తత్త్వములను బట్టి నిర్ణయింపవలసి
యున్నది. ఈ సంపుటమందలి రాగములకీదృష్టితో కొంతస్వరూప
నిర్వచనము చేయఁ బ్రయత్నించినాను. అనుభవముగల రసిక విద్వాం
సులు నా నిర్వచనము విలువను నిర్ణయింపఁగలరు.

ఇందుపయోగించిన తాళములుగాని, స్వరపఱచి వ్రాయు
పద్ధతిగాని ఇప్పటి సంగీతవిద్యార్థులందఱికిని పరిచితములైన సామాన్య
విషయములే. అట్టతాళమును ౩-౪, ౩-౪గా విభజించి. జంపెతాళ
మును ౨-౩, ౨-౩ గా పంచి 'చాపు' తాళముగా వేసి కీర్తనలు పాడు
నట్టి పద్ధతి చాలనాళ్లుగా వచ్చుచున్నది. చిట్టవ్రాయుటలో మాత్రా
సంఖ్యను ఆవర్తముల ఆద్యంతములను స్పష్టముగా వివరించే చూపితిని
గాన దానికి విరోధములేక యెట్లైనను తాళమును వేసికొని పాడ
వచ్చును.

మొత్తముమీఁద తాళ్ళపాక వారి రచనలు అర్థభావప్రధాన
ములైనవి. త్యాగరాజదీక్షితాదులవాసివలె నాదరచనాప్రధానములు
కావు. కనుక గాయకులు ఆదృష్టితో సాధించి పాడిరేని తప్పక
సభ్యుల నాకర్షింపఁగలరని నా నమ్మిక. దానికై పదములకు లఘు
టీకగూడ చేర్పఁబడినది.

భగవన్నామములకు అష్టోత్తరశతమొక పవిత్రసంఖ్యగా పెద్దలంగీకరించినారు. సంపుటము చేతికదనుగా నుండవలెనని దాని సగముగా ౫౪ కృతులను ఇప్పుడు ప్రకటించడమైనది. సంకీర్తనలను యథారుచిగా యథానుకూలముగా ఏరుకొన్నాను. అన్నమాచార్యులవే యెక్కువగా, పెదతిరుమలాచార్యులవి కొలఁదిగా అధ్యాత్మ శృంగార సంకీర్తనలు రెండును ఇందు గ్రహింపఁబడినవి. శ్రీ వేంకటేశ్వరుల సంకల్పాధీనముగా ముందు రెండవ సంపుటముగా మరి ౫౪ సంకీర్తనలు త్వరలో ప్రకటించు నాశగలదు.

నిరుద్యోగిగానున్న నన్ను ప్రణయగౌరవపాశములతో మైసూరి నుండి శ్రీ శ్రీనివాసుని సన్నిధికి పట్టితెప్పించి, స్థానమానములు కల్పించి, వలసినయనుకూలములు స్వతంత్రమునిచ్చి, నాచే వీనిని వ్రాయించి, పాడించి వివి నిస్సంకోచముగా ఆనందమును వెలువఱిచి. ఈ పాటలముద్రణ ప్రకటనమునందు అసాధారణమైన అభినివేశమును అత్రమును జూపుతున్న తిరుమల తిరుపతి దేవాలయముల ప్రధాన కార్యనిర్వాహకులగు శ్రీ చెలికాని అన్నారావుగారి నిర్హేతుక విశ్వాసము నేను మోయలేని బరువు. నా పేరనున్న యీ కైంకర్యము నిజముగా వారిదే. శ్రీ వేంకటేశ్వరుఁడు దీనినంగీకరించి వారి నను గ్రహించుఁగాక !

చాల చిక్కు పనియైన యీ ముద్రణకార్యమును ఎంతో ఓర్పుతో అభినివేశముతో ఇంతయందముగా నెరవేర్చిన తిరుమల తిరుపతి దేవస్థాన ముద్రాశాలవారికి నాహార్దమైన అభినందనలు. *

తిరుపతి
నందన సం॥ మార్గశీర్ష బహుళ
ద్వాదశి. భౌమవారము
(13–12–1952)

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ,
తిరుపతి ప్రాచ్యపరిశోధనశాలలో సంగీత వాఙ్మయ పరిశోధకుఁడు.

---

* ఈ ఉపోద్ఘాతం తాళ్ళపాక పాటలు (స్వరసహితము) మొదటి సంపుటము నుండి గ్రహింపబడినది.

MBS

శ్రీ

సంకీర్తనల అకారాది సూచిక

సంకీర్తన	రాగము	పుట సంఖ్య
అదివో అల్లది	హిందోళం	96 N
అలమేలుమంగ	భైరవి	84 N
అలరులు	శంకరాభరణం	1 R
ఆకటివేళల	ముఖారి	74 R
ఇప్పుడిటు	భూపాళం	8 R
ఉగ్గువెట్టరే	కమాస్	127 N
ఉయ్యాలా	మధ్యమావతి	124 N
ఏమొకో చిగురు	తిలంగ్	145 N
ఏలరాదమ్మ	కాంభోజి	24 R
కంటి శుక్రవారము	ఆనందభైరవి	100 N
కులుకక నడవరో	అఠాణా	139 N
కొలని దోపరికి	యదుకులకాంభోజి	135 N
చక్కని తల్లికి	పాడి	63 R
చేరికొల్వరో	శ్రీరాగం	89 N
జయజయరామా	మణిరంగు	105 N
తెప్పగా	లలిత	30 R
దిబ్బలువెట్టుచు	కాంభోజి	78 R
దీనుడనేను	నీలాంబరి	110 N
నానాటి	రేవతి	115 N
పలుకుతేనెల	కర్ణాటక దేవగాంధారి	151 N
బ్రహ్మకడిగిన	ముఖారి	38 R
భక్తికొలది	రామక్రియ	68 R

కీర్తన	రాగము	పుట సంఖ్య
భావములోన	శుద్ధధన్యాసి	120
మలసీ జూడరో	శంకరాభరణం	46
ముద్దుగారే	కురంజి	131
మొత్తకురే	కాంభోజి	19
మోవులచిగురుం	వరాళి	58
విన్నపాలు	భూపాళం	13
సామాన్యమా	ధన్యాసి	4[illegible]
సువ్వి సువ్వి	కేదారగౌళ	5[illegible]

Page 2/2

By Nedunuri

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు స్వరపరచినవి

శ్రీః

శ్రియై నమః శ్రీనివాసాయ నమః

తాళ్ళపాక అన్నమయ్య పాటలు

1

శంకరాభరణం — ఆదితాళం

అలరులు గురియఁగ - నాడె నదే । అలకలఁ గులుకుల - నలమేలుమంగ. ॥ పల్లవి ॥

1. అరవిరి సొబగుల - నతివలు మెచ్చఁగ । అరతెర మరుగున - నాడె నదే ।
వరుసగ పూర్వదు - వాళపు తిరుపుల । హరిఁ గరగింపుచు - నలమేలుమంగ. ॥ అలరులు ॥

2. మట్టపు మలపుల - మట్టెలకెలపుల । తట్టెడి నడపుల - దాటె నదే ।
పెట్టిన వజ్రపు - పెండెపుదళుకుల । అట్టిటు చిమ్ముచు - నలమేలుమంగ. ॥ అలరులు ॥

3. చిందులపాటల - శిరిపొలయాటల । అందెల మ్రోతల - నాడె నదే ।
కందువ తిరుపెం - కటపతి మెచ్చఁగ । అందపు తిరుపుల - నలమేలుమంగ. ॥ అలరులు ॥

[XII — 24]

లఘుటీక :

[ప] అలకల(గులుకులన్ = ముంగురులందలి కులుకులతో.

1. అరవిరి సొబగులన్ = సగము వికసించిన పూల అలంకారములను, అథవా అట్టి పూలవంటి యందాలను. అరతెర = నటించు వ్యక్తి సగము కానవచ్చునట్లు పట్టిన తెర, చూచువారి కుతూహలము ఇనుమడించుటకు. పూర్వదువాళపు తిరుపులు = 'మొట్టమొదలు నటి రంగస్థలమునకు వచ్చునప్పుడు రెండు కాళ్లతో కుప్పళించి యెగిరి నేల తాకు లోపలనే ఒక చుట్టు తిరిగి దూ(కుట' యని శ్రీ॥ శ్రీ॥ ప్రభాకరశాస్త్రిగారి యూహ. 'వరున పూర్వ' అనియే రేకుపాఠము. లయమునకు చాల దని 'వరునగ' అను చేర్పు.

2. మెట్టపు మలపులు = లయబంధము శిథిలము కాని అంగవిక్షేపములు. కెలపులు = చప్పుడులు. 'కెలయు' ధాతువు భావార్థ రూపము. దీనికి 'విజృంభించు' అను శ. ర. లోని యర్థము సామాన్యము. 'కెలె' ధాతువునకు కన్నడమున 'ధ్వనిచేయు' అనియే యర్థము కలదు. తప్పెడి నడపులు = సశబ్దముగా అడుగులు పెట్టుటలు. పెండెపుతళుకులు = బిరుదుగా పాదమున ధరించు అందెల మెరుగులు.

3. చిందుల పాటలు = రాగ భావములకంటె లయము ప్రధానముగా(గల పాటలు. శిరి బొలయాటలు = అర్థము అస్పష్టము. 'చిఱుబొలయాటల' అని పాఠ ముండునేమో. 'పులైయాట్టమ్' అను పదమునకు తమిళులో 'చాంచల్యము' అను నర్థము గలదు. అప్పటికి చిఱుత దుడుకు(దనము అని యర్థముకా(గలదు. కందువ = చోటు అని సామాన్యార్థము.

అనుకూలము, సత్యము, చమత్కారము – ఇత్యాదిగా ఛాయార్థము లెన్నో కలవు. తాళ్ళపాకవారు ప్రాసస్థానములలో సుఖముగా ఈ పదము నందుకొని వాడుదురు – ఎక్కువ అర్థవివక్ష లేక.

[తా. పా. Vol. I పు. 4 – 5] [రా. అ. కృ. శర్మ]

శిరిపొలియాటలు: కడప జిల్లాలో 'శిర్రాట పొలాట' అనే ఆట ఒకటి ప్రచారంలో ఉంది. దీని స్వరూపాన్ని కొందరు మిత్రులు ఇట్లా తెలిపినారు. ఇది ఇంచుమించు చెడుగుడువంటిది. 'శిరిశిరి' అని కూత పెట్టూ ఒకరు ఎదురు పక్షంలో ఉన్న వాళ్ళను తాకడానికి ప్రయత్నిస్తారు. ఎదుటి పక్షంలో వాళ్ళు 'పొలిపొలి' యని వానిని ఆక్రమించుకొంటారు. ఈ ఆట స్వరూపాన్ని పూజ్యులు అనంత కృష్ణశర్మగారికి వ్రాసి పంపినాను. వారు దీనిని గురించి ఇట్లా చర్చించినారు – "అలమేలుమంగ నాట్యం తెరమరుగున నడచేది గదా. హరిని కరగించుట ప్రధాన ఫలం. ఇతరులకు అర తెరలో దాన్ని దర్శించే భాగ్యం ఏకొందరు అంతఃపురంవారికో ప్రాప్తించుండునేమో! కనుక ఆ యాట 'చెడుగుడు' వలె వలువురితో గూడి యాడునట్టిది గాదు. మరీ శాస్త్రీయమై గంభీరమైనదీ గాదు; 'చందుల పాటలతో' ఆడేది. 'చిందు' లలో శాస్త్రగాంభీర్య వివక్షకంటె వినోదమూ, స్వేచ్ఛా ఆకర్షక ధర్మాలు. కనుక ఇది ఒంటివటి కొంత స్వచ్ఛందంగా ప్రియనాయకుని యెదుట శృంగారరసోద్బోధకంగా చేయు చిలిపి చేష్టం జాతిది అని నా యూహ. అందుకే 'చిరుపులై యాట్టం' అని పాఠశోధన నా సూచన. తాళ్ళపాకవారి తెలుగులో అరవ-కన్నడ పదాలు ఇట్లు రూపుమారి వ్యవహారములోనికి దిగినవి కొన్ని కానవచ్చునుగదా. పట్టి 'పులై యాట్టం' గాక 'చిఱుపొలియాట' యిదిగనుకనే, తిరువేంకటపతిముందు ఏకాంతంలో ఆడింది. ఆయన మెచ్చినాడు. ఈ పాఠ మింకా పరిశోధింపవలసినది. అది నీవంటి ఉత్సాహి యువలు చేయదగిన పని. [రా. అ. కృ. శర్మగారు వ్రాసిన లేఖ. తా. 25–1–76]

ఇది అలమేలుమంగ దివ్య నృత్యపు పాట

ఆడినది మంగమ్మ. పాడినది అన్నమయ్య. అలమేలుమంగ అలక లల్లలలాడినవి. కురులలోని విరులు జలజల రాలినవి. నర్తకి రంగస్థలపూజ నిర్వహించినట్లైనది. ఆమెకు అడ్డముగా చెలికత్తెలు తెరపట్టినారు. నటి సగము మాత్రమే కనిపించినది. అరతెరమరుగున ఆమె ఆడినది; అర విరిసిన అందాల పూలబాలవలె తోచినది. వనిత 'పూర్వ దువాళపు తిరుపులను' ప్రదర్శించినది. ఆ తిరుపులు తిరుమలదొరను కరగించినవి. అతివ అశిథిల లయబంధములైన అంగవిక్షేపాలను ప్రదర్శించినది. ఆ మదమరాళగమన పదములు లయానుగతులను విస్తరించినవి. కాలిమట్టెలు తాళగతులను తెలిపినవి. అందెల మెరుగులు మట్టెల రవళులతో పందెము లాడినవి. నృత్తగీతాలు చెలరేగినవి. అంగనామణి 'శిరిపాలయాట'లనే ఆడినది. ఆమె అభినయము అభినవ శృంగారాలనే ఒలకబోసినది. అంగజగురుడు మురిసినాడు. ఆ శ్రీనివాసరసికుడు ఎదపై చేయివేసి 'ఓహో' 'శెబాస్' అని సిరి మురిపెములను మెచ్చినాడు.

ఇది భావలయ. ఇది నాదలయ. ఇది శ్రీనివాస పదకవితాలయ. [శా. శ్రీ]

పల్లవి:—

1. , గమా పపా గమరీ సస | సా, ధ఼ ని఼ సా,,
అల రులు గు రి యగ వా డెన దే

2. , గమా పధపా గమరీ సస | గరిసని ధని సా,,

అల రు లు గు రి యగ. వా డి న దే

3. , గమప సనిపా గమ ధపపా గమరీ స | గరిసని ధని సరిస సా

అల రు లు గు రి య గ వా డి న దే

1. , గమా పపా మమమమ | పాధని పా మగ గామప గా

అల కలఁ గులుకుల నల మే లు మం గ

2. మరి గమా పధపా పమపా నిధనీ | సస సనిసని ధపా, పమగా పమ

అల క లఁ గు . లు కు ల నల మే లు మం గ

3. గరి ససా ససా సనిధప ధని | సనిగరీ సనిధరిసని పా,మ పమ

అల కలఁ గులు కుల న ల మే లు మం గ

4. గరి గమా పధని సాంరిగ మగరిస | సగరి సనిస సధని నిపధ పమగ మ
అల రులఁ గులు కు ల వ ల సే లు మం గ

గరి (అలరులు గురియఁగ)

చరణము :—

, గమా పపా పప మమ | , మపా సధప పమపమగా పమ
అర విరి సొబ గుల నతి వలు మె చ్చఁగ

గరి గమా పధపా గమరీ సని | సా గరిగా , ,
అర తె ర మరు గున నా డెనదే

1. , పపా గమా పాధని సని | సాంగరి సస సధనీ సస
పదు నగ పూ ర్వపు వా శశు తి యు శుల

2. , ప ధ పా మ గ మ మ ప ధ ని స స ని | స రి గా మ గ రి స సా స రి స ధ ని స
వ రు స గ పూ ర్వ దు వా ళ పు తి రు పు ల

1. , ప సా స సా స ని ధా పా ధ ని | స స స ధ స ని పా ప మ గా ప మ
హా రిం గ ర గిం పు చు న ల మే లు మం గ

2. గరి ,, ,, | స గ రి స ని స స ధ ని ని ప ధ ప మ గ మ
న ల మే లు మం గ

గరి (అలరులు గురియగ)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

2

భూపాళరాగం - జంపెతాళం

ఇప్పు డిటు కలగంటి - నెల్ల లోకములకు । అప్పఁడగు తిరువేంక - టాద్రీశుఁ గంటి. ॥ పల్లవి ॥

1. అతిశయంబైన శే - షాద్రిశిఖరము గంటి । ప్రతిలేని గోపుర - ప్రభలు గంటి ।
శతకోటి సూర్యతే - జములు వెలుఁగఁగఁ గంటి । చతురాస్యుఁ బొడగంటి - చయ్యన మేల్కాంటి. ॥ ఇప్పు ॥

2. కనకరత్నకవాట - కాంతు లిరుగడఁ గంటి । ఘనమైన దీపసం - ఘములు గంటి
అనుపమమణీమయ - మ్మగు కిరీటము గంటి । కనకాంబరము గంటి - గ్రక్కన మేల్కాంటి. ॥ ఇప్పు ॥

3. అరుదైన శంఖచక్రాదు లిరుగడఁ గంటి । సరిలేని యభయహస్తము గంటిని ।
తిరువేంకటాచలా - ధిపుని జూడఁగఁ గంటి । హరిఁ గంటి గురుఁ గంటి - నంతట మేల్కాంటి. ॥ ఇప్పు ॥

లఘుటీక : [V — 38]

"మేలుకంటి, మణిమయమగు" అను రేకులోని పాఠము ఐదు మాత్రల తాళపు నడకకై స్వల్పముగా సవరింపఁబడినది. ఇట్లే 'హస్తము గంటివి' అను పాఠము 'హస్తమును గంటి' అని సవరించుకొనుట చరణాల అంత్యప్రాస కనురూప మగును. "చయ్యన, గ్రక్కన, నంతట" అనుచోట్ల కడపటి లఘువును ఇంకొక మాత్ర కాలము ఈడ్చి పాడఁదగును.

1. చతురాస్యున్ = నాల్గు ముఖముల బ్రహ్మను.

2. గురుఁ గంటిన్ = తన కాచార్యుఁడై ముక్తి ననుభవించుచున్న శ్రీ శఠకోపయతిని దర్శించితిని.

[తా. పా. Vol. II పు. 28.] [రా. అ. కృ. శర్మ]

["అన్నమయ్యకుఁ బదునాఱవ యేఁట స్వామి ప్రత్యక్షమయిన ట్లాయన సంకీర్తనముల తొలి రాగి రేకు మీదఁ జెక్కఁబడి యున్నది. నాఁటనుండియే స్వామియానతి చొప్పున నాతఁడు సంకీర్తనములు రచింప నారంభించెను. నమ్మాళ్వార్లు (శఠకోపయతి) కూడఁ బదునాఱవ యేఁటనే ప్రజ్ఞాపూర్ణులై దివ్యప్రబంధ రచన సాగించిరి. అన్నమయ తనకు స్వామి బాల్యమున దర్శనమిచ్చుట నిట్లు సంకీర్తనముఁ జెప్పుకొన్నాడు" అని కీ॥ శే॥ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు ఈ పాటను పేర్కొన్నారు. (చూ. పీఠిక. అన్నమాచార్య చరిత్ర. పు. 4)]

అన్నమయ్య కన్న కల లన్నీ పదకవిత లైనవి. ఒక్కొక్క పదము ఒక్కొక్క కళాఖండమై విరాజిల్లినది.

భక్తుని మనసులో పారవశ్యము ప్రారంభమైనది. ఏదో ఒక సుందరసుఖస్వప్నములో తేలియాడినాడు. నింగిని తాకే శేషగిరి శిఖరములు తోచినవి. వేంకటేశ్వరుని ఆలయగోపురము ప్రభలు చిమ్మినది. కాంతిపుంజములు పుంఖాను పుంఖము లైనవి. శతకోటిసూర్యబింబాలతేజస్సు అంతటా అలముకొన్నది. సృష్టికర్తయైన చతుర్ముఖుడు కనిపించినాడు. కమలభవుని తన కన్నుల కరువుతీర తిలకించినాడు. భావనామయ విశ్వ మింకను సాగుచునే ఉన్నది.

బంగారు తలుపులు భళ్లున తెరచుకొన్నవి. కనకరత్నకవాటకాంతులు అన్ని దిశలా వ్యాపించినవి. కారులు తీరిన దీపములు వెలుగురేఖల నెగజిమ్మినవి. మణిఖచితకిరీటము ధగధగ మెరసినది. పీతాంబర కాంతులు కదలినవి. అన్నముని పురాకృత సుకృతము ఫలించినది. జగదేకపతిచేతులలో శంఖచక్రా లున్నవి. సుదర్శన దర్శనోత్సాహముతో పాంచజన్యజన్యసంగీతసుధలలో నాట్యమాడినాడు. అభయహస్తమును చూచినాడు. భక్తుడు స్వామి దివ్య మంగళ స్వరూపమును నయనాలతో అర్చించి ఆస్వాదింపసాగినాడు. అనంతశయనుని చెంత శతకోపయతిని దర్శించిన అన్నమయ్య మధురావేశముతో ఊగిపోయినాడు. ముక్తుడైన ఆచార్యుని, భగవంతుని సమీపమున చూచి ఈ భక్తుడు 'హరిఁ గంటి గురుఁగంటి' అని గానంచేసినాడు. అన్నమునికల నిజమైనది. తాను కన్న కలను మన కన్నుల యెదుట నిలిపినాడు.

[శా. శ్రీ.]

పల్లవి :—

1. , స ధ̣ స రి గ ప గ గ రి స ।
ఇ ప్పు డి టు క ల గం టి

2. , స రి ధ̣ స రి గ రి గ ప గ రి స
ఇ ప్పు డి టు క ల గం టి

3. , స రి ధ స రి గ గ గా గ | , గ రి గ ప ప ద గ ధ ధా
ఇప్పు డిటు క ల గం టి ఎల్లలో క ము ల కు

1. , మ ధ గ గ గ మ మ దా ప | మ ధ గా గా ధ పా ధ గ గా రి స
అ ప్పడగు తి రు వేం క టా ద్రీ శు గం టి

2. , గ గ మ ధ మ ధ సా స | సా రి ధ ధా ప గ గ ధ ధ మ ప గ గ రి రి
అ ప్పడగు తి రు వేం క టా ద్రీ శు గం టి

3. మ స మ ధ గ ప ధ మ ధ గ రి స | సా రి గ రి స ధా మ గ గ ధా గ రి స ||
అ ప్ప డ గు తి రు వేం క టా ద్రీ శు గం టి

(ఇప్పుడిటు)

చరణము :—

గ గ గ గా గ మ గా రి పా | స గ రి స ధ స రి గా గ
అ తి శ యం బై న శే షా ద్రి శి ఖ ర ము గం టి

మ ధ గ దా ధ గ ప ధా | ధ ప ధ సా రి గ రి స సా , , ,
ప్ర తి రేని గో పుర ప్రభలు గం టి

మ ధ గా గ గా గ గా | గ గ మ గ గ రి స స సా గ రి స
శత కో టి సూర్య తే జము లు వెలు గ గ గం టి

1. ధ ధ రీ రి స స స రి దా ధ | ధ గ మ ధా ధ గ గ రి స
చతు రాస్యు బొ డగం టి చ య్యా న కే ల్యాం టి

2. ధ ధ గ రి గ రి స ధ మ ధ రి స రి ధా మ | ధ గ మ ధ ధ ని స రి ధా గ గ ధ ధ మ మ గ గ రి రి || ప స
చతు రా స్యు బొ డ గం టి చ య్యా న కే ల్యాం టి (ఇప్పుడిటు)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

3

భూపాళరాగం - రూపకతాళం

విన్నపాలు వినవలె - వింతవింతలు । ॥ పల్లవి ॥

పన్నగపు దోమతెర - పైకెత్త వేలయ్యా. ॥ అనుపల్లవి ॥

1. తెల్లవారె జామెక్కె - దేవతలు మునులు । అల్లనల్ల నంతనింత - నదిగో వారే
చల్లని తమ్మిరేకుల - సారసపుఁగన్నులు । మెల్లమెల్లనె విచ్చి - మేలుకొన వేలయ్యా. ॥ విన్న ॥

2. గరుడ కిన్నర యక్ష - కామినులు గములై । విరహపుగీతముల - వింతాలాపాల
పరిపరివిధములఁ - బాడేరు నిన్నదివో । సిరిమొగము దెరచి - చిత్తగించ వేలయ్యా. ॥ విన్న ॥

3. పొంకపు శేషాదులు తుం - బురు నారదాదులు । పంకజభవాదులు నీ - పాదాలు చేరి
అంకెల నున్నారు లేచి - అలమేలుమంగను । వేంకటేశుఁడా రెప్పలు - విచ్చి చూచి లేవయ్యా. ॥ విన్న ॥

[IV — 25]

లఘుటీక :

(ఈ పదమునందలి పాఠములు రేకులతో సంప్రతించి సవరింపఁబడినవి.)

[ప] విన్నపాలు = వేరువేరు అధికారులు నిత్యము చేయు సునామణి మాటలు అవి వింతవింత లైనవి.

[అను] పన్నగపు దోమతెర = 'నివాస శయ్యాసన పాదుకాంశుకోపధాన వర్షాతప వారణాదిభిః। శరీరభేదై స్తవ శేషతాంగతై ర్యథోచితం శేష ఇతీరితే జనైః॥' అని శ్రీ యామునాచార్యు లానతిచ్చినట్లు (స్తోత్రరత్నము. వ. 40.) ఆదిశేషుఁడు శ్రీమహావిష్ణువునకు పలువిధములగు భోగోపకరణములుగా సేవచేయును. అట్లే ఆ పన్నగము - పాము దోమతెరగాఁగూడ రూపెత్తి సేవించును.

1. అంతనింతన్ = దూరముగా దగ్గరగా. పెద్ద చిన్న గుంపులుగా. సారసపు = సరసమే సారసము - రసముతో - ప్రీతితో కూడినది.

2. గములు = గుంపులు. వింతాలాపాలన్ = క్రొత్త క్రొత్త రాగాలాపములతో ('ఆళాపాల' అని రేకుల పాఠము). సిరి మొగము = శ్రీమంతమైన ముఖము. తెరచి = దోమతెర మఱుఁగుఁ దొలగించి చూపి.

3. అంకెలన్ = సమీపమున. అలమేలుమంగ = అలర్ మేల్ మంగై - పూవు (తామర) మీఁది స్త్రీ - అను తమిళ పదమున కిది తెలుఁగువికృతి. తమిళులో 'మంగై' అనునది పదునాల్గవ యేఁడు మొదలు 18 వ యేఁటిదాఁక వయస్సు గల స్త్రీకి పేరు. నిద్ర మేల్కొనిన నీ మొదటి చూపు మంగళదేవత యైన ఆ పద్మావతీదేవి మీఁద ప్రసరించుట జగన్మంగళ హేతు వగు నని తా.

[తా. పా. Vo l.II పు 24] [రా. అ. కృ. శర్మ]

పాము శ్రీనివాసుని పాదుక లగుటకు –

“.... సకలవైభవమహోజ్జ్వలతఁ బెంపొంది । గమనోన్ముఖుండయిన గదలు దా నెఱిఁగి ।
పాదారవింద సంస్పర్శంబు సేయఁ । గోరిక దలకూడఁ గుండలి కర్త (భర్త)
వసిడి పాదుకల స్వభావమై నిలువ........... .. ..”

(శృంగారమంజరి – అన్నమయ్య)

ఇది స్వామికి మేలుకొలుపు. ఇది సకల చరాచర సృష్టికే మేలుకొలుపు. మనకే కాదు – భగవంతునికి కూడ దోమతెర కట్టుకొనుట తప్పలేదు. ఆదిశేషు డున్నంతవరకు స్వామికి ఏ కొరత లేదు. అవతారము లెత్తుటలో శేషుడు తన ప్రభువునకు ఏమీ తీసిపోవువాడు కాడు. ‘ఆదిశేషుడు, శ్రీ మహావిష్ణువునకు పలు విధములగు భోగోపకరణములుగా సేవచేయు’ నని యామునాచార్యులవారు ఆనతిచ్చినారు. వారు ‘వారణాదిభిః’ అనుట మేలైనది. అన్నమయ్య పన్నగమును దోమతెరగ కూడ భావించినాడు. అతని దొక విలక్షణమైన భావచిత్రణ.

అందరి విన్నపాలు వినవలె నని, మేలుకొను మని అన్నమయ్య తన విన్నపాలనే స్వామికి తొలుత వినిపించినాడు. భక్తపరాధీనుడైన భగవంతునకు వినక తప్పలేదు.

అదిగో – తెలతెలవారినది. ప్రొద్దు జామెక్కినది. ముక్కోటి దేవతలు, మునులు – అరుగో అంతలంతల నిలిచినారు. మెలమెల్లగా నీకన్నుందామరలు విచ్చి చల్లని చూపులు వారిపై చల్లవయ్యా!

అవిగో - క్రొత్త క్రొత్త రాగాలాపనలు నీకు వినిపించుట లేదా? అవి గుంపులు గుంపులుగ నీయొద్ద చేరిన గరుడ కిన్నర యక్ష కామినుల విరహగీతములు. నీ ప్రణయదృక్కులతో వారి కోరికలను తీర్పుము. దోమతెర తొలగించి, సిరులుచిందే నీముఖమును చూపుము. ఆ హరిణేక్షణల చిత్తములను తెలిపే పాటలను చిత్తగించవయ్యా!

అరుగో - (దోమతెర ప్రైన) శేషుడు, తుంబురు నారదాదులు, బ్రహ్మ - అందరు నీపాదాలసన్నిధిలోనే నిలిచి ఉన్నారు. తొంగలిరెప్పలు విచ్చి నీతొలిచూపు కలిమికలికిపై నిలుపవయ్యా! జగన్మంగళ - అలమేలుమంగను చూడవయ్యా!

ఈ వింత వింత విన్నపములు విని సిరిమగడు ముసిముసి నగవులతో నిద్రలేచియే ఉండును.

[శా. శ్రీ.]

పల్లవి :—

1, , ధ రి సా సా స రి ధ ని | పా ని ధ ధ గ ధ ని దా | , గ ని ధా రి | పా , , స ని
వి న్న పా లు వి న వ లె విం త విం త లు

2. ధ ధ రి స రి స ధ స ధ ధ ని | ని ధ గ గ గా ధ ప ధా | , గ ప గ ని ని ధ ని ధ గ రి | సా , , స రి స స
వి న్న పా లు వి న వ లె విం త విం త లు

3. మధ స రి గా రి రి స స ధ మ | గా , ధ మ ద రి రి స స మ ధ | మ ధ గ మ మ ధ స రి గా రి | సా , రి స స ధ మ గ ప ధ స
వి న్న పా లు వి న వ లె విం త విం త లు

4. రిగ రి స సా రి ధ పా |
వి న్న పా లు

అనుపల్లవి :—

1. , ప ధ స సా | సా రి గ రి సా |
ప న్న గ పు దో మ తె ర

2. మ ధ స రి | ప ధ స రి గ రి సా | సా , , , రి సా రి ధ ధ | మ గా గా ధ మ ధ
ప న్న గ పు దో మ తె ర పై కె త్త వే ల య్యా

3. , మ ధ స స రి గా | గా , రి మ గ గ రి సా | సా రి గ రి గ రి స రి ధ ద | మ ధ మ మ గ గ మ మ ధ ధ స స || రి గ
ప న్న గ పు దో మ తె ర పై కె త్త వే ల య్యా

(విన్నపాలు)

—: చరణము :—

, మ ధ మ ధ గా గ । గ రీ గ మ గ గ రి స । స రి గ రి రీ, స రి స రి గ రి రి స పా
తెల్ల వా రె జా మె క్కె దే వ తలు ము ను లు

, స రి స రి ధా ధ । సా రి గ రి రీ । స రి గా గ రి । గా పా , ,
అల్ల న ల్ల నం త నిం త న ది వో వా కె

, మ ప ధ ధ ప మ గ । గ మ ధ సా స । , మ ధ స రి గా గ రి । సా స రీ గ రి రి స సా
చల్ల ని త మ్మి రే కు ల సా ర స పు గ న్ను లు

, ధ ధ గ రి స । సా రి గ రి గ రి స రి ధ పా । మ ధ గా గ ధ మ ధా । మ ధ ప ప గ గ మ మ ధ ధ స స । రి గ
మెల్ల మె ల్ల నే వి చ్చి మే లు కొ న వే ల య్య (విన్నపాలు)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

4

కాంభోజిరాగం - రూపకతాళం

మొత్తకురే అమ్మలాల - ముద్దులాఁడు వీఁడె । ముత్తెమువలె నున్నాఁడు - ముద్దులాఁడు ॥ పల్లవి ॥

1. చక్కని యశోద తన్ను - సలిగతో మొత్త రాఁగా । మొక్కఁబోయీఁ గాళ్లకు - ముద్దులాఁడు
వెక్కసాన రేపల్లె - వెన్నలెల్ల మాపుదాఁక । ముక్కున వయ్యఁగఁ దిన్న - ముద్దులాఁడు ॥ మొత్త ॥

2. రువ్వేది - రాళ్లఁ దల్లి - రోలఁ దన్నుఁ - గట్టె నంట । మువ్వల గంటలతోడి - ముద్దులాఁడు ।
నవ్వేదిఁ - జెక్కులనిండ - నమ్మిక బాలువివలె । మువ్వురిలో - నెక్కుడైన - ముద్దులాఁడు ॥ మొత్త ॥

3. వేలసంఖ్యల సతుల - వెంటఁబెట్టుకొనిరాఁగా । మూలఁ జన్నుగుడిచీని - ముద్దులాఁడు
మేలిమి వెంకటగిరి - మీఁద నున్నాఁ డిదె వచ్చి । మూలభూతి దానైన - ముద్దులాఁడు ॥ మొత్త ॥

[IV — 142]

లఘుటీక :

[ప] **మొత్తకురే = కొట్టవద్దు. సామాన్య వ్యవహారములో మొత్తుట అనఁగా మొద్దుదెబ్బ వేయుట.**

1. సలిగ = చనవు. రెండును ఒక మూలనుండి వచ్చిన ధాతువులే. 'చెల్లు' గూడ ఇట్టిదే. 'సలిగ'కు శబ్దరత్నాకర మిచ్చిన ప్రాపు, ఆశ్రయము అను నర్థము ఊహామాత్ర సిద్ధము. చెల్లుబడి యనుట సరియైన యర్థము. మొక్కఁబోయీ = మ్రొక్కుటకు పోవును - అమ్మా కొట్టవద్దని. వెక్కసానన్ = హెచ్చుగా. వయ్యఁగ = కారునట్లు. కన్నడపు 'పుయ్యు', తెలుఁగు 'పోయు' దీనికి చేరినవే.
2. రువ్వెడి రాళ్లన్ = రాళ్లతో కొట్టుచున్నాడు. 'తాళ్ల' అని రేకులోని పాఠము. అన్వయము కుదురదు. మువ్వురిలో = త్రిమూర్తులలో.
3. వేలసంఖ్య... రాఁగ = తల్లితో దూరు చెప్పద మని మీ రిందఱు గరితలను వెంటఁ దీసికొని వచ్చి చూడఁగా. మూల భూతి = పరమైశ్వర్యము గల మూర్తి.

[తా. పా. Vol. I పు. 52] [రా. అ. కృ. శర్మ]

దుండగీఁడైన కృష్ణుని ఎవతో కొట్టఁబోఁగా మఱొక్క గరిత వారించుట పదవస్తువు.

ముంగర ముత్తెమువలె ముద్దులు కులికే చిన్ని కృష్ణుని మొత్తుటకు ఎవరికి మాత్రము చేతు లెట్లాడును?

గొల్లభామ మరొక్క గొల్లభామకు బాలకృష్ణుని లీలావిలాసాలను వినిపిస్తున్నది. యశోద తన చిన్నికృష్ణుని మొత్తబోయినది. వెంటనే ముద్దు కృష్ణుడు తల్లికాళ్ళకు మ్రొక్కబోయినాడు. బాలకృష్ణుడు సామాన్యుడా?

అందితే జుట్టు-అందకపోతే కాళ్ళు - కృష్ణున కిది వెన్నతో బెట్టిన విద్య. ఇంకేమున్నది! గోపెమ్మలకా మటు మాయమైనది. కృష్ణునకు అలుసు చిక్కినది. సఖులతో పరిహాసకులతో ఊరిమీద ల్లయిండ్లను కొల్లగొట్టినాడు. వెన్నముద్దలు మాపుదాకా ముక్కున కారునట్లు మెక్కినాడు.

గోపకిశోరుని అల్లర మితిమీరినది. యశోదమ్మ బాలుని దండింప దలచినది. చిన్నికృష్ణుని రోట గట్టినది. అది అంత తేలికా? దామోదరునికి కోపమే వచ్చినది. తన్ను రోటికి కట్టిన తల్లిపై రాళ్ళు రువ్వినాడు. తన చిన్ని చేతులకు అందినంతవరకు విసరినాడు. చిదిమిన పాలుగారు చిన్ని బుగ్గలతో, చిలికిన నవ్వులతో, మొల చిరు మువ్వలతో గోకులమంతా కలయదిరిగే నందకిశోరుడు బాలుడా! పరబ్రహ్మస్వరూపుడు. త్రిమూర్తులలో మేటియైనవాడు.

బాలకృష్ణకేళీవిలాసాలు చిలికి చిలికి పెద్దవైనవి. యశోదతో ఫిర్యాదు చేయుటకు వ్రజభామలు కదలి వచ్చినారు. గోకుల మిల్లిల్లు కదలినది. అక్కడి దృశ్యమును చూచి పల్లీబిబ్బోకవతులు ఆశ్చర్యచకితలైనారు. కృష్ణుడు పసిబాలునివలె ఒక మూలకు ఒదిగి, యశోదాదేవి యొడిలో చేరి పాలు త్రాగుతున్నాడు. ఆ తల్లి కన్నులతో వాత్సల్యాన్ని కురిపిస్తూ, తన తనయుని తల నిమురుతున్నది. ముద్దుగుమ్మలు ఆ ముద్దుల బాలుని చూచి ముసి ముసి నగవులతో వెనుకకు మరలినారు.

ఆ లీలామానుషవిగ్రహుడే నేడు వెంకటగిరిమీద మూలభూతియై నిలిచినవాడు.

[కా. శ్రీ.]

పల్లవి:—

1. , ప మ గ గా పా । పా , ధ సా స ని ధా ధ ని । ప ప ధ స ని పా ధా । సా , స స ని ధ మ ప
మొ త్త కు రే అ మ్మ లా ల ము ద్దు లాఁ డు వీఁ

2. నిధ ప మ మ గ గా పా । ప ధ ప ధ రి స ధ స ని ధ పా । , ప ధ రి స ని ప ధా । సా , రి గ రి స స ని ధ మ ప
డే మొ త్త కు రే అ మ్మ లా ల ము ద్దు లా డు వీ

3. నిధ „ । ప ధ స రి మ గ సా , ధ ని ధ పా । , ప ధ స రి గ మ రి గ । సా రి స ని ధ మా ప ధ
డె „ అ మ్మ లా ల ము ద్దు లా డు వీ డె

4. పధ „ „ । , ప ధ స రి మ గ రి ప । మ గ రి స ని ధ ప మ గ రి స రి
„ „ ము ద్దు లా డు వీ

గమ (మొత్తకురే) „ । , ప ధ స ని పా ధా । పా , , ధ ప మా
డె ము ద్దు లా డు వీ,

1. మ ప ధ స ధ ధ ప । ని ధ ధ ప మ గా ప రీ । , గ గ మ గ రీ సా । రి గా స సా , , .
డె ము త్తె ము వ లె ను న్నా డు ము ద్దు లాఁ డు

2. , ప ధ స రి గా సా ని ధ | మ వ ధ స ధ ప మ గా స రి | , గ వ మ గా , రి స రి | రి గా స సా , ,
ము త్తె ము వ లె ను న్నాఁ డు ము ద్దు లా డు (మొత్తకురే)

చరణము:—

, ని ధ పా వ | వ ధ మా గ పా ధ | , ధ వ ధ సా , | , స స ధ స ని ధ పా
చ క్క ని య శో ద క న్న స లి గ తో మొ త్త రాఁ గా

, మ ప ధా స పా , | ని ధ న ప మ గ పా రి ‖ , గ గ మ గ రి సా రి | గా , స , , , ,
మొ క్కఁ బో యఁ గా ళ్ళ కు ము ద్దు లా డు

, స స ధ స ని ధ ప | ధ మ గ వ ధా సా , రి గా | మ గ స రి గ వ మ గ రి సా | ధ స రి గ రి గ సా , ధ ని ధ
చ క్క పా న రే ప ల్లె వా న్న లె ల్ల మా పు డాఁ క

ధా వ ధ మ గ రి సా , | స రి నీ ధా వ మ వ మ పా | ధ మ వ ని ధ ధ వ మ గ | మ గ గ రి సా స రి గ మ ప ధ | వ ధ
మొ క్క న వ య్యఁ గఁ ది న్న ము ద్దు లాఁ డు (మొత్తకురే)

ఇట్లే మిగిలిన చరణములు

——[ం]——

5

కాంభోజిరాగం - త్ర్యశ్రత్రిపుటతాళం

ఏల రాఁడమ్మా - ఇంతిరో వాఁ । దేల రాఁడమ్మా న - న్నేలినవాఁడు ॥ పల్లవి ॥

1. పచ్చని పులుగుల - బండిమీఁద నుండు । వచ్చవింటి పిన్న - బాలుని తండ్రి
పచ్చని చాయలఁ - బాయని బంగారు । పచ్చడముగట్టిన - బాగైనవాఁడు. ॥ ఏల ॥

2. తెల్లని పులుగుపై - తిరుగ మరిగినట్టి । తెల్లని సతిపాలి - దేవరతండ్రి
తెల్లని పళుపుపై - తేలి పొరలువెట్టు । తెల్లని కన్నులఁ - దెలివైనవాఁడు. ॥ ఏల ॥

3. కొండవింటివాని - గుత్తగొనినయట్టి । కొండుకప్రాయపుఁ - గూతురుతండ్రి
కొండలరాయఁడు - కోనేటి తిమ్మయ్య । కొండ తల నెత్తి - గుఱుతైనవాఁడు ॥ ఏల ॥

[XII — 234]

లఘుటీక :

1. పచ్చని పులుగులబండి = చిలుకలతేరు. పచ్చవింటి పిన్నబాలుఁడు = చెఱకువిల్లు గల మన్మథుఁడు. మనపాలికి మన్మథుఁడు మహాసుందరుఁడైన, విశ్వతరుణుఁడైనను, మన్మథమన్మథుఁడగు ఇతని ప్రక్కలో అతఁడు పిన్నబాలుఁడే. చాయలు = కాంతులు.

2. తెల్లని పులుగు = హంస; తెల్లని సతిపాలి దేవర = సరస్వతికి భర్తయగు బ్రహ్మ. అతనికి తండ్రి. తెల్లని పఱపు = శేషశయ్య. తేలి పొరలు వెట్టు = తేలికగా - విశ్లేషముగా - పొరలాడుచుండు - నిద్రలేక కదలుచున్నాఁడనుట. అదే యోగనిద్ర. తెల్లని కన్నులన్ = తెల్లదామరపూలవలె సుప్రసన్నములైన కన్నులతో. తెలివైనవాఁడు = జ్ఞానమయమూర్తి.

3. కొండవింటివాని = మేరువు విల్లుగాఁ గల శివుని. గుత్తగొనినయట్టి = స్వాధీనునిగా చేసుకొన్న. కొండుకప్రాయపు కూతురు = ఎలప్రాయపుబిడ్డ - గంగ. ఆమె శివుని నెత్తిన గదా కూర్చున్నది. భూలోక గంగగా, పాతాళ గంగగా పెరిగి పెద్దగాక మునుపే శివుని తల కెక్కినది గావ కొండుక ప్రాయము. కొండిక, కొండొక - అను రూపాంతరములును గలవు. గంగ 'విష్ణుపాదోద్భవ' గదా. కోనేటితిమ్మయ్య = స్వామి పుష్కరిణీతటమం దుండు తిరుమలయ్య. కొండతలనెత్తి = గోవర్ధన పర్వతమును తలమీఁది కెత్తుకొని. గుఱుతైన = కీర్తిగల.

[తా. పా. Vol. I పు. 48] [రా. అ. కృ. శర్మ]

"ఈ పదమున శ్రీ వేంకటేశ్వరుడు సంపత్తు, భోగము, సామర్థ్యము గల కమనీయగృహస్థుగా ప్రత్యక్షమగుచున్నాడు."

[భగవంతునితో భక్తునకు గల సంబంధము విచిత్రమైనది. భక్తు డొకపరి బంటగును; వేరొకపరి సఖు డగును; సఖి యగును; ఒకమారు తల్లి యగును; మరొకమారు పత్ని యగును. దీనివలన భక్తునకు భగవంతుని సామీప్యము, సాహచర్యము రెండును లభించును. భక్తుల అనుభవమున కిది మధుర భావమైనది. ఇదియే ప్రణయము. ఇదియే శృంగారము. దీనిని శృంగార భక్తి అనీ వ్యవహరించినారు. నమ్మాళ్వారులలో ఈ మధుర భక్తియే మెండు.

గోపికలు ఈ మార్గము ననుసరించియే సిద్ధిని పొందిరి. రాధ ఈ పద్ధతినే అనుసరించి తరించినది. గోదాదేవి తన్ను తాను శ్రీరంగనాథున కిటులనే సమర్పించుకొన్నది. అన్నమయ్య ఈ మహాభక్తుల మార్గములోనే శ్రీనివాసుని ఆరాధించి, అతని అనుగ్రహమునకు పాత్రుడైనాడు. ఈ పాటలో నాయిక అన్నమయ్య. నాయకుడు శ్రీనివాసుడు. ఇది నాయికా నాయక భావము.]

నాయిక ప్రియునికొరకు నిరీక్షించినది. ప్రియుడు వచ్చు జాడ లేదు. ప్రకృతి తొందరపెట్టినది. చలువ వెన్నెలలు, సరోవర సరసిజసుగంధములు పుంస్కోకిలకలకూజితములు, నాయిక ఉల్లమును తల్లడిల్లచేసినవి. ఉత్కంఠ మితిమీరినది; తమి రేగినది; సంయోగకాంక్ష బలసినది. ఆ ముద్దరాలు ఒంటరితనమును సహించలేకపోయినది. నర్మసఖిని చేరి నిట్టూర్చినది. చెలితో పలుక సాగినది – 'ఏలరాడమ్మా? నన్నేలినవాడు ఏల రాడమ్మా? అని పల్లవాధర ఆ ఇంతితో తన మనసు విప్పి మాటలాడినది.

ఇప్పు డామెకు మన్మథతాపము. ఆమె మదిలో చెరకువిల్లు చేతబట్టి తిరిగే చిలుకపశాని రౌతు మెదలినాడు. వాడు 'విరహాతుర పాంథజనాపహారి'. అనంగు డెంత సుందరాంగు డైనను, మన్మథమన్మథుడైన శ్రీనివాసుని ప్రక్క పిన్నబాలుడే. నాయిక హృదయమంతటా నిండిన శృంగార నాయకుడు వేంకటేశుడు. బంగరు రంగుల హొరంగు లీను పీతాంబరముతో మురిపెములు కురిపించే శృంగారరాయని రాకనే నాయిక నిరీక్షించినది.

విరహిణియైన నాయికను వెన్నెలలు వెక్కిరించినవి. తెరవతెలికన్నులలో హంసలు పారాడినవి. హంస వాహన శారదాదేవి స్మరణకు వచ్చినది. శారదావల్లభుడు చతుర్ముఖుడు గోచరించినాడు. అతని కన్నతండ్రి తెల్లనికన్నులవాడు స్మృతికి తగిలినాడు. నాయికపాలిటి శ్రుతి స్మృతి అతడే. శేషశయనమున నిర్లేపముగా యోగనిద్రాముద్రితుడైన పుండరీకాక్షుడు, జ్ఞానమయమూర్తి 'ఏల రాడో' అని నాయిక నిట్టూర్చినది.

నాయిక కాపుర మున్నది కొండలలోనే. ఆమెదృష్టి కొండలపైననే నిలచినది. కొండను విల్లుగా చేసుకొన్న శివుడు తోచినాడు. వెండికొండవేలుపు చిత్తమునే గుత్తకొన్న లేబ్రాయపు జవరాలు గంగ కనులలో కదలినది. ఆ గంగను కన్నతండ్రి యెదలో మెదలినాడు. ఆమెకు కొండంత ఆశ కలిగినది. నాయిక నాయకుని కొరకు నిరీక్షింపసాగినది. 'ఆ గోవర్ధనగిరిధారి ఏల రాడే! కొండలరాయడు ఏల రాడే! కోనేటి తిమ్మడు ఏల రాడే!' అని నాయిక నాయకసమాగమకాంక్షతో ఉన్మాదినియై పలవరించినది.

అన్నమయ్యను ఎక్కడ చూచినను మాధుర్యమే. మధురభక్తికి నివాళులెత్తు మృదుపదధ్వను లివి.

[శా. శ్రీ.]

పల్లవి:—

1. , పా , ధ స నిధా నిధ పా | పధ మా గా పా పా నిధ | , స నిపా పా ధా సా | , , , , నిధ పధ ,

ఏ ల రాఁ డ మ్మ ఇం తి కో వాఁ

2. , మ ప ధ ప ధ రి స ని ధ ధ ని పా | ప ధ ప ధా మ పా పా ని ధ | , రి స ని ప పా ని ధ సా | , , , స రి గ మ
డే ల — డ మ్మ ఇం తి రో వాఁ

3. , పధపధ గమగా రిస నిధపా | పధనిధ ధపమగ గా పాసనిధా | , సారిసిసాపా ధమాగ రిస సా, | , , , రి సనిధపమగసరి |
డే ల రా డ మ్మ ఇం తి రో వాఁ

4. గమ పధపధ గమగా రిగరి సరిసానిధ | ధపమగ సరిగపామ పాధా „ „ రిస సా | , , , , , పమపమ |
డే ల రా డ మ్మ „ „ రో వాఁ

1. పమ పా , ధ ని ధ ధ ప మ గా స | సా , రి మ గ సా , స ని | పా పా , సా , రి గా | గ పా ధ ధ ని ప పా , ప ధ పా |
డే ల రా డ మ్మ న న్నే లి న వాఁ డు

2. మపమా పా,ధ ధసధప పమమగ | సరిగమరిగరిస సా సని | పధసరిగా సరిగమపధనిధ | మగపధసరి గామగ రిగరిసా సనిధ || పమ
ఏ ల రా డ మ్మ న న్నే లి న వాఁ డు (ఏలరా)

చరణము :—

, , ధ పా మ ప మ గ | గా ప మ గ రి సా , రి గా | , సా గ రి గా మ గ గ రి గ రి | రి మ గ సా , ని ధ పా పా ని ధ |
వ చ్చ ని ఫు లు గు ల బం డి మీఁ ద నుం డు

, , రి సా రి స ని ప | ప ధా పా ధ సా , రి గ మ గా రి స | రి గ సా గ రి గా ప మ పా ని ధ | ధ ప మ గ రి స రి గా స సా |
వ చ్చ విం టి వి న్న శా లు ని తం డ్రి

, , మ గ పా పా ని ధ | సా , ధ సా గ రి రి | స స రి గ మ గా రి గ రి | సా , స రి ధ ధ ప ధా ॥
వ చ్చ ని చా యఁ లఁ బా య ని బం గా రు

, , పధ సరిమగసా | సదానిధప పమపమ పధ | , పమపమ పధసధ ధనిపా | మపమగాస సా,రిగా,మ ॥ పమ
వ చ్చ డ ము గ ట్టి న శా కై న వాఁ డు (ఏలరా)

(ఇట్లే మిగిలిన చరణములు)

—[o]—

6

లలితరాగం - రూపకతాళం

తెప్పగా మఱ్ఱాకుమీఁద - తేలాడువాఁడు । ఎప్పుడు లోకములెల్ల - నేలేటివాఁడు ॥ పల్లవి ॥

1. మోత నీటిమడుగులో - ఈఁత గలిగినవాఁడు । పాఁతగిలే నూతిక్రిందఁ - బాయనివాఁడు
మూఁతిఁ దోసిపట్టి మంటి - ముద్ద పెల్లగించువాఁడు । కోఁతయైన పేగుల పేరులు గలవాఁడు ॥ తెప్ప ॥

2. కోడికూఁతనోరివాని - కుఱ్ఱతమ్ముఁడైనవాఁడు । బూడిదిఁబూసినవాని - బుద్ధులవాఁడు
మాడవన్నె లేడివెంట - మాయలఁబడినవాఁడు । దూడల నావులఁ గాచి - దొరయైనవాఁడు ॥ తెప్ప ॥

3. ఆకసానఁ బారే పూరి - అతివలమానముల । కాకుసేయువాఁడు తుర - గముపైవాఁడు
ఏకమై వెంకటగిరి - నిందిరారమణిఁ గూడి । యేకాలముఁ బాయని - యెనలేనివాఁడు. ॥ తెప్ప ॥

[III — 161]

లఘుటీక :

1. మోఁతనీటిమడుగు = ఘోషించు నీరు గల సముద్రము [మత్స్య]. పాతగిలే = ప్రాచీనుఁ డయియే. నూతిక్రింద = సముద్రము వడుగున. అతనిపాలికి సముద్రము మడుగు నూయివంటిది [కూర్మ]. తోసి పట్టి = చాచిపట్టు కొని....[వరాహ]. పేగులపేరులు = హిరణ్యకశిపునివి [నృసింహ].

2. కోడి....వాఁడు = అహల్యను పొందుటకై అర్ధరాత్ర మందే కోడియై కూసిన ఇంద్రునితమ్ముడు ఉపేంద్రుడు [వామన]. బూడిది....వాఁడు = విభూతి దాల్చిన పరమశివునివద్ద అస్త్రవిద్యలు నేర్చినవాఁడు [పరశురామ]. మాడవన్నె = బంగారు వన్నెగల. లేడి....వాఁడు = మారీచునిచే వంచితుఁడు [రామ]. దూడల....వాఁడు = బలరామకృష్ణులలో ఎవరైనఁ గావచ్చును.

౩. ఆకసాన....వాఁడు = త్రిపురముల రాణుల వడతను చెఱచినవాఁడు [బుద్ధ]. తురగముపైవాఁడు = కల్కిగా నవతరించి గుఱ్ఱముమీద స్వారిచేయువాడు [కల్కి].

[తా. పా. Vol. I పు .181] [రా. అ. కృ. శర్మ.]

["సృష్టికి పూర్వము ఏకోదకములో వటపత్రశాయిగా నున్న విష్ణుని దశావతారముల యుల్లేఖము నదవస్తువు."

ధర్మానికి గ్లాని కలిగినప్పుడు లోకపాలకుడైన భగవంతుడు అవతారా లెత్తక తప్పదు. దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించుటయే వేంకటేశ్వరుని కర్తవ్యము. శ్రీ కృష్ణపరమాత్మ భగవద్గీతలో ఇట్లు చెప్పెను :

యదా యదా హి ధర్మస్య గ్లాని ర్భవతి భారత । అభ్యుత్థాన మధర్మస్య తదాఽఽత్మానం సృజా మ్యహమ్ ॥

[భగవద్గీత 4 అధ్యా. 7 శ్లో.]

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ । ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥

[భగవద్గీత 4 అధ్యా. 8 శ్లో.]

సోమకాసురుడు వేదాలను అపహరించి, ధర్మచ్యుతికి కారకు డై నాడు. సముద్రమున దాగిన ఆ రాక్షసుని విష్ణువు మత్స్యాకృతి దాల్చి సంహరించినాడు. వేదోద్ధరణము చేసినాడు.

క్షీరసాగర మథనము ప్రారంభమైనది. మందర పర్వతము మునుగసాగినది. శ్రీ మహావిష్ణువు ఆదికూర్మమై దానిని మోసి నిలిపినాడు.

భూమిని చాపచుట్టగ చేసి ప్రజలను బాధించిన హిరణ్యాక్షుని వరాహావతారమును ధరించి సంహరించినాడు; భూమిని కోరలతో పట్టి ఎత్తినాడు.

నృసింహాకృతి పూని లోకకంటకుడైన హిరణ్యకశిపుని పొట్ట చీల్చి ప్రేగులను హారములుగ వేసికొన్నాడు.

వామనరూపుడై మూ డడుగుల దాన మడిగి, త్రివిక్రముడై బలిని పాతాళమునకు త్రొక్కి, ఇంద్రునకు స్వర్గము నప్పగించినాడు.

ధరలో క్షత్రియుల ఔద్ధత్యము మితిమీరినది. హరి పరశురాము డై నాడు. శివునికడ అస్త్రవిద్యల నభ్యసించినాడు. ఇరువదియొక్క మారులు భూప్రదక్షిణము చేసి, దుష్టులైన క్షత్రియవీరులను నిర్జించినాడు.

మాయామృగాకృతితో మారీచుడు శ్రీరాముని వంచించినాడు; సీతాపహరణమునకు కారకు డై నాడు. రాముడు ఆ మాయావిని నేలకూల్చినాడు.

గొల్లపల్లెలో గోవులతో, గోపాలురతో ఆడుతూ, పాడుతూ తిరిగిన నందకిశోరుడు యాదవకులప్రభు వైనాడు; పరమాత్ముడైనాడు.

త్రిపురముల గర్వముతో కన్ను మిన్ను కానక తిరిగిన త్రిపురాసుర సంహారమునకు హరి దోహదము చేసినాడు. బుద్ధుడై ఆ రాక్షసుల రాణుల శీలము నపహరించినాడు.

ఇక, కల్కిగా అవతరించి, ధర్మరక్షణ చేసేవాడు, గుఱ్ఱముమీద స్వారిచేసేవాడు శ్రీమన్నారాయణుడే.

ఇవి వేంకటగిరినిలయుని అవతారలీలలు. ఆ ఇందిరారమణుడు సాటిలేనివాడు. సర్వకాలసర్వావస్థల యందు ప్రాణికోటిని అనుగ్రహించుటకే శేషగిరిశిఖరముల నిలచినాడు.

[రా. శ్రీ.]

పల్లవి :—

1. , సస సనిధా ధ : మా ధ నిధధ | , ధమ ధనిని | సా , , సనిధమ
తెప్ప గా మఱ్ఱాకు మీఁద తే లాడు వాఁ డు

2. ధని సస సరీనీ ధ | గామ నినిధనిధ | , మగమా నిధనీ సరి | సా నిరిసనిధమ గమ
తెప్ప గా మ ఱ్ఱాకు మీ ద తే లా డు వా డు

3. ధని సి సని రి స ని ధ ధ మ । గ మ ధ ని స రి స ని ధా ధ । , గ గ మ మ ధ ధ ని ని గ రి । సా , రిసనిధమగరి గమ ॥ ధని
తె ప్ప గా మ త్తా కు మీ ద తే లా డు వా డు (తెప్పగా)

అనుపల్లవి :—

1. , ని స రి సా । ని ని స రి స ని ధా
ఎ ప్పుడు లో క ము లె ల్ల

2. , ని స గ రి స సా । స రి స రి స ని ధ మ ధ ని
ఎ ప్పుడు లో క ము లె ల్ల

3. , ని స మ మ గ రీ । స ని స రి స ని ధ మ గ మ ధ ని । సా ., రి ని ధ మ । గ మ గ మా ధ మ ధ
ఎ ప్పుడు లో క ము లె ల్ల నే లే టి వా డు

4. ని „ „ „ „ । సని సారిస నిరి సనిధా మ । గమగరిసని సమగమ ధమ ॥ ధ ని
„ „ „ „ నే లే టి వా డు (తెప్ప)

చరణము :—

, మ మ మా మ । మ గ మ ధా , । , గ మ ధ ధా । ని ని ధ నీ ధ మ గ
మోఁత నీ టి మ డు గు లో ఈఁత గ ల చి న వాఁ డు

, మ మ మ మా । గ రి గ మ గ రి స । , స రి స రి స ని̣ ధ̣ మ̣ ధ̣ ని̣ । సా , , , ,
పాఁత గి రి నూ తి క్రిం దఁ దా య ని వాఁ డు

, గ మ ధ మ ద । ని ధ ని స రి స । , స స గా గ । మ గ రి స ని సా రి గ రి స
మూతిఁ దో సి ప ట్టి మం టి ము ద్ద పె ల్ల గిం చు వా డు

ని రి రి రీ రి । సా ని ధ మా ధ ని । స ని స రి స రి స ని ధా మ । గ మ గ రి స ని̣ స రి గ మ ధ ని ॥ స రి
కో త యైన పే గు ల పే రు లు గ ల వా డు

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

7

ముఖారిరాగం - ఆదితాళం

బ్రహ్మ గడిగిన - పాదము। బ్రహ్మము తానె నీ - పాదము. ॥ పల్లవి ॥

1. చెలఁగి వసుధఁ - గొలిచిన దీ పాదము। బలితల మోపిన - పాదము।
తలఁకక గగనము - తన్నిన పాదము। బలరిపుఁ గాచిన - పాదము. ॥ బ్రహ్మ ॥

2. కామిని పాపము - కడిగిన పాదము। పాముతల నిడిన పాదము।
ప్రేమపుశ్రీసతి - పిసికెడి పాదము। పామిడితురగపు - పాదము। ॥ బ్రహ్మ ॥

3. పరమయోగులకు - పరిపరివిధములఁ। పర మొసగెడి నీ - పాదము।
తిరువేంకటగిరి - తిరమని చూపిన। పరమపదము నీ - పాదము. ॥ బ్రహ్మ ॥

[XI — 259]

లఘుటీక :

[ప] బ్రహ్మ కడిగిన = దినమున రాత్రివేళ బ్రహ్మ వచ్చి శ్రీనివాసుని నారాధించు నని యైతిహ్యము.

1. చెలఁగి.... = త్రివిక్రమావతారకథ యిచట అనుసంధింపవలసినది. తలఁకక = సంకోచింపక. బలరిపు = ఇంద్రుని.

2. కామిని = ఇంద్రుని కామనకు లొంగిన అహల్య. పాముతలనిడిన = కృష్ణావతారమున కాళియుని పడగలపైఁ బెట్టి నటించిన. పామిడి = ప్రామిడి - క్రూరుఁ డని శబ్దరత్నాకర మిచ్చిన యర్థము. గయ్యాళి, ధూర్తుఁడు అను వర్థములను వే. ప్రభాకర శాస్త్రిగా రిచ్చిరి. (చూ. బసవపురాణపీఠిక. 120) ఇక్కడ ధూర్త లేక ఉద్దండము అను వర్థమే యుచితము. వ్యుత్పత్తి విచారింపఁదగును. కల్క్యవతారము అభిసంహితము.

[తా. పా. Vol. I పు. 21] [రా. అ. కృ. శర్మ]

[వ] బ్రహ్మ కడిగిన పాదము = త్రివిక్రమావతారసందర్భమున స్వామిపాదము సత్యలోకమును తాకినది. బ్రహ్మ దానిని తన తండ్రిపాదముగ గుర్తించి కమండలూదకములతో కడిగి పూజించినట్లు భాగవతమున కలదు.

[పోతన. భాగ. అష్టమస్కం. వ. 63]

2. కామిని....పాదము : అహల్యాశాపవిమోచన వృత్తాంతమును అనుసంధింపవలెను. ఇంద్రుని కామనకు లొంగిన తన భార్య అహల్యనుచూచి గౌతముడు అసహ్యించుకొనెను. నీవు ఆహారపానవిహీనవై వాయుభక్షణవై ఇక్కడనే బూడిదలో పడి ఉండుము. అదృశ్యాకారముతో అంతులేని తాపముతో పొరలుచుండుము అని ఆ నారిని శపించెను. దశరథరాముని దర్శనముతో నీవు పవిత్రత్వమును పొందుదువని ముని అనుగ్రహించి వెడలెను. యాగసంరక్షణార్థము విశ్వామిత్రుని వెంట వెళ్లిన రామలక్ష్మణులు గౌతముని ఆశ్రమమును ప్రవేశించినారు. కామినిపాపమును శ్రీరాముని పాదరజము నాశనము చేసెను.

[కా. శ్రీ.]

పరమపదమైన శ్రీనివాసుని శ్రీపాదమును బహుధా ఉల్లేఖించు పాట ఇది.

పరబ్రహ్మస్వరూపుడైన వేంకటేశ్వరుని పాదము బ్రహ్మ దేవుడు అర్చించినది. వామనావతారమున బలిచక్రవర్తిని మూడడుగుల దాన మడిగినాడు; త్రివిక్రముడై ఒక అడుగుతో భూమిని, మరొక అడుగుతో గగనమును ఆక్రమించి నాడు. మూడవ అడుగు బలి తలమీద మోపి పాతాళమునకు త్రొక్కినాడు. ఇంద్రునకు స్వర్గమునను గ్రహించి నాడు. కావుననే విష్ణుపాదము వసుధను కొలిచినది; గగనమును తన్నినది; బలితలమోపినది; ఇంద్రుని గాచినది. ఇది అహల్య పాపమును కడిగిన పాదము; కాళియుని మర్దించిన పాదము. ఆదిలక్ష్మి ప్రేమతో ఒత్తే పాదము. (జగద్రక్షణవ్యాపారమున తన భర్త అలసినాడని కాబోలు!!). కల్కి పురుషుడై ఉద్దండమైన తురగముపై నిలిపిన పాదము. తిరువేంకటగిరి స్థిరమని చూపిన పాదము. పరమయోగులకు పర మొసగెడునది ఈ పాదము.

అనాది నుండి అందరూ సేవించిన స్వామిపాదమును కొలిచి తరించుడనియే అన్నమయ్య బోధన. ఇదియే శాశ్వతపదమని అతని విశ్వాసము. పదకవితా పితామహుడు పాదపాదమున శ్రీనివాసుని దివ్యపాదమును నిలిపినాడు.

[కా. శ్రీ.]

వల్లవి :—

1. , స ని̣ ధ̣ స స రి రి | మ మ గా , రి రి పా , ,
బ్ర హ్మ గ డి గి న పా ద ము

2. , సరి నీ ధా స స రి రి | రి మ పా ధ ప మా ప మ గ రి | రి గ సా సా రి గ
బ్ర హ్మ గ డి గి న పా ద ము „

3. సగ రి స నీ ధా స రి రి స రి మ ప ధ | మ పా మ గా రి |
బ్ర హ్మ గ డి గి న పా ద

1. , రి మ మ పా ధ మ , పా , ప ప మ ధ ప ప మ గ రి ॥ స రి
బ్రహ్మము తా సె నీ పా ద ము (బ్రహ్మ)

2. , రి మ మ పా స ని ని ధ ధ మ | , పా ప రి రి మ పా ధ ప మా ప మ గ రి ॥ స రి
బ్రహ్మము తా సె నీ పా ద ము

3. , రి మ మ పా స ని ని ధ ధా | సా , రి స ని ధ ప మ ప స ని ధ ప మ గ రి | స రి
బ్రహ్మము తా సె నీ పా ద ము

4. , „ „ | స రి మా ప మ గ రి స రి స ని ధ పా మ గ రి ॥ స రి
పా ద ము (బ్రహ్మ)

చరణము :—

1. , మ మ మ మ మ మ గ రి పా | రి రి మా పా ప ప
చె లఁ గి వ సు ధఁ గొ లి చి న దీ పా ద ము

, రి మా ప పా పా ధ మ | పా , ని ధ పా ధ ని
బ లి త ల మో పి న పా ద ము

2. ధప మ మా మ మ మ ధ ప మ గ రి స | రి మ రి మ పా , మ మ నీ ధ ధ ప
చె ల గి వ సు ధ గొ లి చి న దీ పా ద ము

, రి మా ప పా పా ని ధ ధ మ | పా , ధ స ని ప ధ పా , ,
బ లి త ల మో పి న పా ద ము

1. , ని ధా ప ధా స స స స | , స ని ధ గ రీ సా రి ని ధ ప
త లఁ క క గ గ న ము ద న్నిన పా ద ము

2. , ని ధా మ పా ధ ధ స స | , రి ప మ గ రి స రీ గ రి స ని ధ ప
త ల క క గ గ న ము ద న్ని న పా ద ము

, రి రీ మ పా ని ధ ధా ధ రి | స ని ధా పా మ ప స ని ధ ప మ గ రి స || రి గ
బ ల రి పుఁ గా చి న పా ద ము (పల్లవి)

(ఇట్లే మిగిలిన చరణములు)

8

ధన్యాసిరాగం - జంపెతాళం

సామాన్యమా పూర్వసంగ్రహం బగు ఫలము ॥ పల్లవి ॥

నేమమునఁ బెనగొనియె నేఁడు నీవనక ॥ అనుపల్లవి ॥

1. జగతిఁ బ్రాణులకెల్ల - సంసారబంధంబు । తగుల బంధించు దురి - తంపుఁ గర్మమున
మగుడ మారుకుమారు - మగువ నీయురముపై । తెగి కట్టి రెవ్వరో - దేవుండ నవక. ॥ సామాన్య ॥

2. పవిలేక జీవులను - భవసాగరంబులో । మునుఁగ లేవఁగఁ జేయు - మోహదోషమున
వనిపూని జలధిలోఁ - బండఁబెట్టిరి నిన్ను । వెన కెవ్వరో మొదలి - వేలు పనక. ॥ సామాన్య ॥

3. ఉండనీయక జీవ - నోపాయమున మమ్ము । కొండలను గొబలఁ దతి - గొని త్రిప్పుఫలము ।
కొండలను నెలకొన్న - కోనేటిపతి వనఁగ । నుండవలనెను నీకు - నోపలే ననక. ॥ సామాన్య ॥

[XI — 264]

లఘుటీక :

[ప] పూర్వసంగ్రహంబు = మొదలు చేసిన కర్మముచేత కూర్చుకొన్నది.

[అను] నేమమునన్ = నియమముచేత - తప్పక. నీవనక = నీవు గొప్పవాడ వని లెక్క-పెట్టక.

1. మగుడన్ = మరల. మగువన్ = స్త్రీని - లక్ష్మిని. తెగి = సాహసించి.

3. గొందలన్ = గుహలందు. తరిగొని = సమయము చూచి. ఓపలే వనక = నా చేతఁగాదనక.

[శా. పా, Vol. I పు. 40] [రా. అ. కృ. శర్మ]

"చేసిన కర్మమునకు ఫలము వేంకటేశ్వరునికిని అనుభవింపక తీర దని కవి ముఖాముఖిగా పరియాచక మాడు మాట యిది".

ఈపాటలో కవి ఉద్దేశించినది - లక్ష్మీధరుడు, క్షీరసాగరశయనుడు, వేంకటగిరినిలయుడు అయిన శ్రీనివాసునే.

పురాకృతకర్మమును తప్పించుకొనుట ఎవ్వరికినీ సాధ్యము కాదు. అది సామాన్యమైనది కాదు. నియమము తప్పకుండ దేవుడవైన నిన్ను కూడ పట్టి పెనగుచున్నది.

చేసినదానికి చేసినంత అనుభవింపక తప్పదు. లోకములోని ప్రాణుల కందరికీ సంసార మనే బంధమును తగిలించి, బంధించినావు. ఆ కర్మఫలమే నిన్ను సంసారిగా చేసినది. నీవు దేవుడ వనే గౌరవము కూడ లేకుండ

ఎవ్వరో తెగించి, లక్ష్మీదేవిని నీకు అంటగట్టినారు; నీహృదయేశ్వరిగా చేసినారు. సంసారపు తగులమును జీవులతో పాటు నీవుకూడ అనుభవింపక తప్పదు.

నీకు ఏమి పని చేయుటకు పాలుపోలేదు కాబోలు; జీవులను భవసాగరములో మునుగుతూ లేస్తూ ఉండునట్లుగ చేసినావు. జనన మరణ సంకులములోపడి నలిగేటట్లు చేసినావు. ఈ దోషానికి ప్రాయశ్చిత్తము చేయ దలచి, పూర్వు లెవ్వరో ఆదిదేవుడ వనక, పట్టుబట్టి కట్టకట్టి, నిన్ను పాలసముద్రములో పండబెట్టినారు.

వాకు నిలువ నీడ లేక - మమ్ము నీడ నిలువనీక జీవనోపాధికై కొండలలో గుహాలలో తిరిగేటట్లు చేసినావు. ఆ పాపానికి ఫలమును నీవు అనుభవింపక తప్పదు. కోనేటిపతి అనే పేరుతో కొండలలో కాపురము చేయవలసిన గతి పట్టినది నీకు. శక్తి ఉన్నా లేకపోయినా, సాధ్యమైనా కాకపోయినా, నీవు పర్వతాలలో ఉండక తప్పదు. [శా. శ్రీ.]

పల్లవి :—

1. , స ని స మ గా రి సా స రి నీ స । , గ మ పా మ మ గ గ రి స
సా మా న్య మా పూ ర్వ సంగ్ర హం బ గు ఫ ల ము

2. స ని స ప మ గ రి సా సా గ రి రి నీ స । , గ మ ప ని ధ ప మ గ ప మ ధ ప మ గ రి స
సా మా న్య మా పూ ర్వ సంగ్ర హం బ గు ఫ ల ము

3\. రిని సా గమపని ధప పమాగ గరి , స | , గమ పనిసా సనిధప మగ ధప మగ ॥ రిస
సా మా న్య మా పూ ర్వ సం(గ హం బ గు ఫ ల ము (సామాన్య)

అనుపల్లవి :—

1\. , గమ పప పపని సనిధా ప | , గమ పని నిధాప మగ ధప మగరిస ॥ ,
సేమ ముఁ బెన గొ ని రా సేఁ డు నీ వ న ర (సామాన్య)

2\. , గమ పనినిప పపని సససా | , సరి నిస పధమప గమ పని సనిధపమగ ॥ రిస
సేమ ము న బెన గొ నిరా సే డు నీ వ న ర (సామాన్య)

3\. , గమ పని పని సససమ | మగరి స నిధపా గమ పనిధప మగరిస ॥ రిని
సేమ ము న బెన గొ ని రా సే డు నీ వ న ర (సామాన్య)

చరణము :—

, పపపా పా పప పనిధాప | , మపా మా , గ గమపాప
జగ తిఁ (ప్రా ణుల కె ల్ల సం సా ర బం ధంబు

, ప ధా ప మ గ మ ప ప మ గా రి స స | , రి ని స గ మ ప ధ ప ధ పా ,
త గు ల బం ధిం చు దు రి తం పు(ణ్య) క ర్మ ము న

1. , ప గ మ పా ని స ని రి స ని ధా | , ప ని స సా సా స రి ని సా
మ గు డ మా రు కు మా రు మ గు వ నీ యూ ర ము పై

2. , ప గ మ ప నీ ప ప ని రి ని స ని ధా ప | , ప ని సా గ రీ స స రి స రి నీ సా
మ గు డ మా రు కు మా రు మ గు వ నీ యూ ర ము పై

, ప ని సా స స ని స రి స రి స ని ధా | ప మ ధ ప మ గా గా గ మ ప ని స ని ధ ప మ గ || రి స
తె గి క ట్టి ర వ్వ రో దే వుం డ వ న క (పాఱూస్య)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

9

శంకరాభరణం - రూపకతాళం

మలసీఁ జూడరో - మగసింహము । అలవి మిరిన - మాయల సింహము ॥ పల్లవి ॥

1. అదివో చూడరో - ఆదిమ పురుషుని । పెద యోబళముమీఁది - పెనుసింహము
వెదకి బ్రహ్మాదులు - వేదాంతతతులు । కదిసి కానఁగ లేని - ఘనసింహము. ॥ మలసీ ॥

2. మెచ్చి మెచ్చి చూడరో - మితిమీఱినయట్టి । చిచ్చఱకంటితోడి - జిగిసింహము
తచ్చిన వారిధిలోని - తరుణిఁగౌఁగిటఁజేర్చి । నచ్చిన గోళ్ళ శ్రీ - వరసింహము. ॥ మలసీ ॥

3. బింకమునఁ జూడరో - పిరితీయక నేడు । అంకపుదనుజసం - హారసింహము
వెంకటనగముపై వేదాచలముపై । కింకలేక వడిఁ బెరి - గిన సింహము. ॥ మలస ॥

[V — 13]

లఘుటీక :

[ప] మలసీ = మలయును, సంచరించును.

1. అదివో = అదిగో పెదయోబళము = పెద్ద అహోబిలక్షేత్రము. చిన్న అహోబిలము, పెన్నహోబిలము అను క్షేత్రములు వేఱుగాఁ గలవు.

2. చిచ్చుఱకంటితోఁడ = అగ్నిమయమైన కంటితోఁ గూడిన, నరసింహమూర్తికి శివునివలె అగ్నిమయమగు మూఁడవ కన్ను గలదు. జిగి = ప్రకాశించునట్టి. తచ్చిన వారిధి = మథించిన సముద్రము. అందలితరుణి = లక్ష్మి. నచ్చిన గోళ్ల = గోళ్లను నమ్మిన: గోళ్లను – చక్రాద్యాయుధములను గాదు – నమ్మియే కదా హిరణ్యకశిపు సంహారార్థ మవతార మెత్తినది.

3. బింకమున = ధైర్యముతో, భయపడక. పిఱితీయక = వెనుదీయక. అంకపు = తొడమీఁది. వేదాచలము = అహోబిల పర్వతమున కింకొక పేరు. కింకలేక = కోపములేక. ఉన్న కోప మంతా హిరణ్యకశిపునితోఁబోయినది. ఇప్పుడు పరమదయాళుమూర్తి.

[తా. పా. Vol. I పు. 10] [రా. అ. కృ. శర్మ]

వేదాంతదేశికులవారి 'కామాసికాష్టకం'లో వేగవతీ తీరమున వెలసిన నృకేసరిని స్తుతించుట కలదు. అందు నృసింహుని త్రినేత్రముల గురించి ప్రసక్తి యున్నది. ''తపనేన్ద్వగ్నినయనః తాపా నపచినోతు నః । తాపనీయరహస్యానాం సారః కామాసికా హరిః ॥'' [కామాసికాష్ట. శ్లో. 2] నరసింహుని ఆదిమపురుషు డనుటకు. ''అకంఠ మాదిపురుషం కంఠీరవ ముపరి కుంఠితారాతిమ్ । వేగోపకంఠసంగాత్ విముక్తవైకుంఠబహుమతి ముపాసే ॥ [కామాసికాష్ట శ్లో. 3]

[ప] అలవిమీఱిన = కొలఁదిమీరిన: శక్తికి మించిన దని తా.

1. కదిసి = చేరి; సమీపించి.

[తా. శ్రీ.]

[అహోబిలమఠమునకు చెందిన ఆదివణ్శఠకోపయతియొద్దనే అన్నమాచార్యులు వైష్ణవదీక్ష స్వీకరించుట. అన్నమయ్య తన గార్హస్థ్యజీవితమున చాలవరకు అహోబిలమునందే గడపినట్లున్నది. అహోబిలనృసింహుని కీర్తించు సంకీర్తనములు అన్నమయ్య రచనలలో అనేకములు గలవు. ఈ కీర్తనలు అధ్యాత్మశృంగార పద్ధతుల రెంటియందు సాగినవి. తిరుమలలో స్వామి సన్నిధానమున యోగనృసింహునిమూర్తియు వెలసియున్నది.]

లోకకంటకుడైన హిరణ్యకశిపుని సంహరించుటకై హరి నృసింహుడైనాడు. అసురశక్తిని ఖండించినాడు; భక్తప్రహ్లాదుని రక్షించినాడు. అలవిమీరిన మాయలసింహము అహోబిల క్షేత్రారణ్యంలో సంచరించుచున్నది. తాను చూచిన మగసింహమును అన్నమయ్య మనకు చూపుతున్నాడు. మనమంతా చూడవలసిన వెనుసింహమది. మెచ్చి మెచ్చి చూడవలసిన జిగిసింహము. బింకముతో చూడవలసిన దనుజసంహారసింహము.

పెద్ద అహోబిలక్షేత్రమున వెలసిన వెనుసింహము ఆదిమపురుషునిస్వరూపమే. బ్రహ్మాదిదేవతలకు - వేద వేదాంతములకు ఈ నృసింహునితత్వము అంతుపట్టినది కాదు. సురులకు, వేదాంతములకు అతీతుడైన అహోబిల నృసింహుని చేరి సేవించుటకన్న భాగ్య మేమున్నది!

అడుగో నృసింహుడు. నిప్పులు చెరిగే నొసటికంటితో నిగనిగ మెరయుచున్నాడు. పాలసముద్రమును మథించగా పుట్టిన లక్ష్మిని తన కౌగిలిలో చేర్చినాడు. లక్ష్మీనృసింహుడు తన గోళ్లనే సుదర్శనముగా నమ్మినవాడు.

కోపమంతయు హిరణ్యకశిపుని సంహారముతో తీరినది. వానిని తనతొడ చేర్చి, పొట్ట చీల్చి చంపినాడు. జ్వాలానృసింహుడు లక్ష్మీనృసింహుడైనాడు. ఇక భయము లేదు. ఆ రాక్షసాంతకుని నిర్భయముగా దర్శింపవచ్చును అహోబిలమున, వేంకటాచలమున పరమదయాళుమూర్తిగా నిలిచిన సింహ మిది.

[శా. శ్రీ.]

పల్లవి :—

1. , స్ని ధ పా , , మ । గా , మ ప ధ ప ప మ గ మా । , , గ మ పా మ । పా , , ప ధ
మ ల సీ (జా డ రో మ గ సిం హ ము

2. ని స ధ ని పా , మ । గ మ ప ధా ప ప ప మ గ ప మ । గ రి గ మ ప ధ ని ॥ పా , , స ని ధ ప
మ ల సీ జా డ రో మ గ సిం హ ము

3. ధని స ని గ రి స ని ధా ప మ । గ మ ప ధ ని స ని ధ ప ప మ గ । మ రి గ మ పాధని ధారిస సని । పా , రిసనిధపమగమప
మ ల సీ జా డ రో మ గ సిం హ ము

ధని (మలసీ)

అనుపల్లవి :—

1. గ మ పా ప స ధ ని । స సా సా ని । స రీ ని , , స ధ ని ధా పా । మా ప ని ధా పా ప ని ॥ ధ ని
అ ల వి మా తి న మా యా ల సిం హ ము (మలసీ)

2. , గ మా పా , ప స ధ ని । సా రి గ రి స స ని ధ ని సా । స గ రి సా , స ధ స ని పా । మ ప ధ ని సా , , , గ మ ప ॥ ధ ని
అ ల వి మా తి న మా య ల సిం హ ము (మలసీ)

3. , గ మ ప ధ ని ప మ ప ధ ని । సా గామగరిస సనిధనిసా । సని గరిమగ రిసనిధపా । మపమగరిస రిగమపధని ॥ గరి
అ ల వి మా తి న మా యా ల సిం హ ము (మలసీ)

చరణము :—

, గ మ పా , । పా , మ ధ ప ప ప మ గ । గ రి గా , మ ధ ప మ గ । గ రి గా మ ప గ మ రీ స ని
అ ది వో చూ డ రో ఆ ది మ పు రు ష ని

స స మ గ రి , , స స । స రి ని పా ధ ని స స । , స స మ గ రి గ । మ పా , , ,
పె ద యా బ ళ ము మీఁ ది పె ను సిం హా ము

, ప పధపమ గా మ । పా నిధనీ సా స । , స నిగరి సా స । సరిసనిధని సా ,
వా ద ి బ్ర హ్మా దు లు వే దాంత త తు లు

ని స రిగమ పగరి సా । సరి నిసధని నిపధా నీ । సని సా గరి సని ధా ప । మపమగరిస రిగమపధని ॥ గరి
క డి వి గా నం గ లే ని ఘ న సిం హ

(ఇట్లే మిగిలిన చరణములు)

——[०]——

10

కేదారగౌళరాగం - మిశ్రచాపుతాళం

సువ్వి సువ్వి సువ్వి సువ్వని। సుదతులు దంచెద రోలాల ॥ పల్లవి ॥

1. వనితలు మనసులు కుందెన చేసిటు। వలపులు తగనించోలాల
కనుచూపు లనెడు† రోకండ్లను। కన్నెలు దంచెద రోలాల. ॥ సువ్వి ॥

2. బంగరు చెఱఁగుల పట్టు పుట్టములు। కొంగులు దూఱఁగ నోలాల
అంగనలందరు నతివేడుకతో। సంగడి దంచెద రోలాల. ॥ సువ్వి ॥

3. కురులు దూఁగఁగ మంచి గుబ్బచనులపై। సరులు దూలాడఁగ నోలాల
అరవిరి బాగుల నతివలు ముద్దులు। గురియుచు దంచెద రోలాల. ॥ సువ్వి ॥

4. ఘల్లు ఘల్లుమను కంకణరవముల। పల్లవపాణుల నోలాల
అల్లన నడుములు అసియాడుచు సతు। లొల్లనె దంచెద రోలాల. ॥ సువ్వి ॥

5. కప్పురగంధులు కమ్మనిపువ్వుల। చప్పరములలో నోలాల
తెప్పలుగా రతిఁ దేలుచుఁ గోనే। టప్పనిఁ బాడెద రోలాల. ॥ సువ్వి ॥.

[XII — 352]

లఘుటీక :

[ప] సువ్వి = దంచుటయందలి యూర్పులచప్పుడు ననుకరించు శబ్దము. దంపుళ్ళపాటలు దీనితో మొదలుపెట్టుట పరిపాటి. [రేకులో పల్లవికి 'సువ్వి'లు మూఁడే యున్నను పాటనింపుకై ఇంకొకటి ఇందు చేర్పఁబడినది.] ఓలాల = జల క్రీడలో ఒకరిమీఁద నొకరు నీళ్లు చల్లు లాటకు ఓలలాడుట యను మాట కావ్యములలో పరిచితమే. 'ఓల - ఓలోల' అని కేకలు వేయుచు నాడుటచేత దాని కాపేరు. [చూ. వసుచ. ఆ. 3. పద్య. 187]. కాని ఇతరత్ర కూడా ఈ ఓల - ఓలాల శబ్దము వాడఁబడుచు న్నున్నది. కంకంటిపాపరాజు 'విష్ణుమాయావిలాసయక్షగానము' లోని దని శ్రీ నేలటూరు వెంకటరమణయ్యగారు ఆంధ్రపత్రిక ఖరసంవత్సరాది సంచికలో ఈ క్రింది పాట నుదహరించినారు. ["యక్షగానము - తంజావూరు" - అను వ్యాసము]:

" వింటిసీ [మా ?]యలొంటి నీ బాల గంటి నీ వేళ నోలాలా. వెన్నెలతోడ పొన్నలనీడ నన్నుఁగూడ నోలాలా " ఇత్యాది, కనుక ఇది మొత్తము మీఁది ఉత్సాహమును సూచించు మకుట శబ్దముగా గ్రహింపఁదగినది. సువ్వి - సువ్వాల - సువ్వలాల - అను రూపములును దీనికిఁగలవు. 'సువ్వాలకు' - 'సువ్వి + అలఁతి' అను శబ్దరత్నాకరపువ్యుత్పత్తి వినోదమైనది.

1. వవిశల మనసులు - అని రేకులోని పాఠము అనన్వితము. కుందెన = కుమరు.

2. సంగడి = గుంపుగా.

3. అరవిరిబాగులన్ = సగమువిచ్చిన పూలవంటి విందు సొబగులతో.

4. 'ఘల్లు ఘల్లుమని కంకణరవములు పల్లవపాణులంకోలాం' – ఇది రేకులోని అతుకని పాఠము. ఒల్లన = మెల్లగా.

5. కోనేటప్పని = స్వామిపుష్కరిణీతీరవాసి యగు శ్రీనివాసుని.

[తా. పా. Vol. I పు. 162] [రా. అ. కృ. శర్మ]

† 'కనుసన్న లనెడు' అనే ముద్రితప్రతిలోని పాఠం.

పల్లవపాణుల బంగరుగాజులు ఘల్లు రనడం ఈ 'అల్లో నేరేడు' పాటలో కూడ ఉంది:

"పల్లవపాణులు కొందఱు। వల్లెరముల దూని రవళి బంగరుగాజుల్।
ఘల్లు రన సుంతు జెరగిరి। యల్లో నేరే డటంచు నయ్యిందిరకున్."

[ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము – 571.]

ఆంధ్రయక్షగాన చరిత్రలో యస్వీ జోగారావుగారు ఉదహరించిన ఈ దంపుళ్లపాట గమనింపదగినది. [చూ. పు. 348]

"కుచ్చిన ముత్యము కుందెనలోపల వచ్చుగ కుంకుమ లమరించి, పచ్చలు తాపిన పసిడిరోకండ్లను మెచ్చుగ దంచెద రోలాల"

[శా. శ్రీ.]

కన్నెలు తమజవ్వనమునే వేంకటేశ్వరునకు కప్పముగా చెల్లించినారు. హరిస్మరణ ఆ హరిణేక్షణల దైనందిన జీవిత మైనది. పాలు పిదికినా, పెరుగు చిలికినా, బియ్యము దంచినా, చెరగినా – కోనేటప్పనిగురించి పాడుటే వారికి పరిపాటియైనది.

ఇది దంపుళ్లపాట. శ్రీనివాసకల్యాణమునకు తలంబ్రాలు తయారు చేయుచున్నారు కాబోలు. యౌవనవతులు సింగారములు ఒలకబోయుచు దంపుళ్లను ప్రారంభించినారు. ఈ పాటలో అన్నమయ్య మాటలమల్లె పందిళ్లు కప్పినాడు. శబ్దాలతో వర్ణచిత్రాలను గీచినాడు.

వనితలు 'సువ్వి, సువ్వి' అనే ఊర్పులతో పని ప్రారంభించినారు. పాట మొదలుపెట్టినారు. కన్నెలు తమ మనసులనే కుదురులుగ నిలిపినారు. వలపులను నింపినారు. కనుచూపు లనే రోకండ్లతో దంపుళ్లు సాగించినారు. అంతా పాకములో పడినప్పుడు కోనేటప్పను తమ కొంగులలో ముడివేసుకొనవచ్చు నని తలపు కాబోలు.

దంపుళ్లు సాగుతూనే ఉన్నవి. అంగనలు బంగరుచెరగుల పట్టుచీరలను కట్టినారు. పైటకొంగులు ఊగిస లాడినవి. గుంపులుగ దంపుళ్లలో తగిలిన మగువల విలాసములు గుంపులు కట్టి వేడుక లొలకబోసినవి.

వారికురులు వీడినవి. చనుగుబ్బలపై సరులు నాట్యము లాడినవి. అరవిరిసొబగులతో ముద్దుగుమ్మలు ముద్దులు కురిపించినారు.

ఆ పల్లవపాణుల పాణికంకణములు ఘల్లుఘల్లుమనినవి. బరువులు మోయలేక, శ్రమకు తాళలేక, ఆ హారిమధ్యల నడుములు అసియాడినవి. అబలలు మెలమెల్లగ దంపుళ్లను ముగించినారు.

కన్నెల శ్రమ ఫలించినది. ఆ కప్పురగంధుల ఒడలి బడలికలు పూలపందిళ్ళ క్రింద తీరినవి; చలువచప్పరముల క్రింద రతి పారవశ్యముతో కోనేటప్పని పాడుతూ తెప్పల తేలినారు.

[శా. శ్రీ.]

పల్లవి :—

1. పా , రి రీ । , రి రి రీ। రి , మ గ సా । , , , , , , ,
ను వ్విను వ్వి నువ్వి ను వ్వ ని

2. పా , రి రీ । మ పా మ గ గ స । సా రి మ గ సా । , , , ని ధ పా
ను వ్విను వ్వి ను వ్వి ను వ్వ ని

3. ని సా రి రి మ । ప ధ ప మ ప మ గ । గ స రి మ గ సా । , , , , , , ,
ను వ్విను వ్వి ను వ్వి ను వ్వ ని

1. ని సా రి సా । స రి ని ధా పా । పా స స ని స ని । సా , , , , ,
ను ద తులు దం చె ద రో లా ల

2. ని సా రి గ మా । ,, । ప ని స రి మా । ప ధ ప మ గ రి స
ను ద తు లు ,, రో లా ల

3. ,, । ప ని స రి మ ప ని । సా , ని ధ ప ధ । పా , మ గ రి స ॥
,, దం చె ద రో లా ల (నువ్వు)

చరణము :—

రి మా పా పా । ప పా పా పా । మ పా ని ధ ధ ప । మ గ రి రీ రీ
వ ని త లు మ న ము లా కుం ద న చే సి టు

రి రీ మ గ రి గ । స పా స ని సా । రీ మ మ గ రి మ । పా , , , , ,
వ ల పు లు త గ నిం చో లా ల

ని సా రీ రీ । రీ రీ రీ రి । మ గ రి సా , , । సా ని ని ధ పా
క ను చూపు ల నె డు రో కం డ్ల నూ

పా , రీ సా । స రి ని ధా పా । సా , ని స ని ధ । ప ప మ మ గ గ రి ॥
క న్నె లు దం చె ద రో లా ల (నువ్వు)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

11

వరాళిరాగం - ఆదితాళం

మోవుల చిగురుల చిమ్ముల వేదము । అవులమందలలోని ఆ వేదము ॥ పల్లవి ॥

1. మంచముపై చదివేది - మఱవకుమీ అ । కొంచెపు లేఁబల్కుల కొవవేదము
పించెపు శిరసుతోడ పిన్ననాడే చదివిన । తుంచి తుంచిన మాటల తొలు వేదము. ॥ మోవుల ॥

2. చల్లలమ్మే గొల్లెతల - చక్కని జంకెనలకు । గొల్లపల్లెలోన దొర - కొన్న వేదము
తల్లిబిడ్డలనక యం - దఱి నొక్క వావిగా । పిల్లఁగ్రోవి నేరి - పిన వేదము. ॥ మోవుల ॥

3. పంకజభవాదుల - బడిబడిఁ జదివించే । లంకెలు చెంగిన మే - లపు వేదము
వెంకట నగము మీఁద - వెలయ నిందిరఁ గూడి । కొంకక చదివిన చౌ - క్కుల వేదము. ॥ మోవుల ॥

[XII — 270]

లఘుటీక :

[ప] మోవుల చిగురుల చిమ్ముల = పెదవుల చిగురుకాంతుల చిమ్ముచున్నట్టి.

1. మంచముపై = మరణశయ్యపై ; తక్కినవన్నియుఁ దే వేదము చదివినను చదువకున్నను అవసానకాలములో మాత్రము దీనిని మఱువరాదు. కొనవేదము = వేదములన్నిటికిని పరాయణము. పిన్ననాఁడే చదివిన = ఈ వేదము చిన్న వయస్సునందే వేద్యమైనది. తుంచి తుంచిన మాటల = తొక్కుఁబల్కు లాడునట్టి.

2. అంకెనలకు = బెదరింపులకు. పిల్లఁగ్రోవి నేరిపిన = కృష్ణుడు గొల్లెతలకు కామపూర్తికాదు చేసినది. మఱి అనిర్వచనీయమైన వేణువాద్యమును ఆనందమయమైన బ్రహ్మానుభావమనుట

3. వంగజ .... చెలగిన = బ్రహ్మాదులకు ప్రతిసృష్టియందును జ్ఞానము ప్రసాదించు నియమముగల. ఇందిర .... చొక్కుల = లక్ష్మీదేవితోఁ నిస్సంకోచముగా సుఖము లనుభవించునట్టి.

[తా. పా. Vol. I పు. 121] [రా. అ. కృ. శర్మ]

"వేదము నూఁకే వల్లించువారిని గూర్చి 'చదువవలసిన వేద మదిగాదిది' అని ఉపదేశించుచున్న దీ పదము కృష్ణమూర్తినే వేదముగా అధ్యవసించుట స్పష్టము. 'సర్వవేదమయో హరిః' అన్నారు పెద్దలు."

ఆలమందలలో తిరుగుతూ పల్లవాధరకాంతులను ప్రసరింపచేసే వంశీమోహనుడే వేదము. ఈ వేదము అవసాన కాలమున తప్పక చదువవలసినది. లేతపలుకులతో కూడిన ఈ వేదము బహుస్వల్పమైనది. శిఖిపింఛముతో తొక్కు పల్కులాడునట్టి ఈ వేదము చిన్నవయసునందే వేద్యమైనది.

గొల్లపల్లెలో చల్లలమ్మే గొల్లెతల చక్కని బెదరింపులకు లొంగిన వేదము. ఈ వేదము తన వేణువునందు బ్రహ్మగాంధర్వగీతములను వినిపించినది. అనిర్వచనీయమైన ఆ వేణువాద్యము ఆనందమయమైన బ్రహ్మానుభవమును కలిగించినది. అక్కడ వావివరుసలకు తావులేదు. గోపికలు ఆ మధురభావముతో సమ్మోహితలై పరమాత్ముని చేరినారు.

ప్రతిసృష్టియందును బ్రహ్మాదిదేవతలకు జ్ఞానము ప్రసాదించు నియమము కలిగిన వేదము. లక్ష్మీదేవితో కొంకు కొసరు లేక సుఖము లనుభవించిన వేదము. ఇది వెంకటనగము మీద ఇందిరాసుందరాంగితో కలసి విహరించే వేదము.

[శా. శ్రీ.]

పల్లవి :—

1\. , , స రి గా మా ప ధ ప ధ ప మ గా గ రి సా | , , స గ రి స స రి స రి స్ని సా , , , , , ,
మోవు ల చి గు రు ల చి మ్మ ల వే ద ము

2\. , , స రి గా మా పా ధ ని ధ ధ ప మ గ రి రి స | , , స రి గ పా రి స రి స రి స్ని సా , , , , సా గ రి
మోవు ల చి గు రు ల చి మ్మ ల వే ద ము

3\. సరిస్ని స రి ప మ గా గ పా మ ప ధ ప ధ సా , ని ధ మ గ రి | పా స రి గ పా రి స ని ధ ని సా , , , , , ,
మోవు ల చి గు రు ల చి మ్మ ల వే ద ము

అనుపల్లవి :—

1\. , , పమ గామా పా , ధ నీ సరిసరి నిసా , | , , పసా , రీ సనిధా పమమపధమ గగరి ॥ సని
ఆ వు ల మం ద ల లో ని ఆ వే ద ము (మోవుల)

2\. , , పధపధపమ గా గ పామ పధా ప ధసా ని సా గరిరిగసా | , , నిని సరిసనిధా పా మమ పని ధమ గరి ॥ సని
ఆ వు ల మం ద ల లో ని ఆ వే ద ము

3\. , , పసనీ ధపనిధసమ గ గపమా పధపధ సారీస రిగ | , ః సనిసఃసః సనిధాపా పమగమపధనిసరిగరిస నిధపమ | గరిసని
ఆ వు ల మంద ల లో ని ఆ వే ద ము (మోవుల)

చరణము :—

1\. , , పధ పామా పధ పధ పధ ధపమా | , , పధనీ ధనిధని ధపపా , , , , ,
మంచ ము పై చ ది వే ది మ అ వ కు మీ

2\. , మపధ మగ మా పధపధ సా , ని ధపధని ధపమా | , , పధనీ రినీధ ధపా , , , పధని
మంచ ము పై చ ది వే ది మ అ వ కు మీ ఆ

పధమా గ గమా పధపధ పమగాగారీ సా, రిగా | , , గాధ పమగ మా ధపా , , , , , ,
కొంచెపు లేఁ బ ల్కుల కొ న వే దము

1. , , స నిధధమ పధప ధని సరిసరిసా | , , గగ గరి సా , ని సగరి సా , ని సరిసా
పించెపు శిర సు తో డ పిన్నవాఁ డే చ ది వి న

2. , , సరి సని ధపనిధపమగాగగపమపధనిని సరిగరి రిససా | , , గగ పపుగా రిస సారిగ సరిని ధనిధస సా
పించెపు శిరసు తోడ పిన్నవా డే చ ది వి న

1. , , పధ సా సా నీ సరిసరి సనిధాపా | , , మా , మా , పనిధా ప మమ పధమగ గ ॥ పని
తుంచి తుంచిన మా ట ల తొ లు వే ద ము (మోవుల)

2. , , పధ నిసరిగ రిససా సనిధా నిరినిధ ధపా | , , మగా గమా పనిధా ప పమగమపధనిస రిగరిసనిధపమ ॥ గరిసని
తుంచి తుం చి న మా టల తొ లు వే ద ము (మోవుల)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

15 మేళకర్త
మాయామాళవగౌళ జన్యం

ఆరో: స రి మ ప ద ప ని స
అవ: స ని ప ద ప మ రి స

12

పాడిరాగం — ఆదితాళం

చక్కని తల్లికి - చాంగు భళా తన । చక్కెర మోవికి - చాంగు భళా ॥ పల్లవి ॥

1. కులికెడి మురిపెపు - కుమ్మరింపు తన । సళుపు జూపులకు - చాంగు భళా
పలుకుల సొలపులఁ బతితోఁ గసరెడి । చలముల యలుకకు చాంగు భళా. ॥ చక్కని ॥

2. కిన్నెరతో పతి - కెలన నిలుచు తన । చన్ను మెఱుఁగులకు - చాంగు భళా
ఉన్నతిఁ బతిపై - నొరగి నిలుచు తన । సన్నపు నడిమికి - చాంగు భళా. ॥ చక్కని ॥

3 జందెపు ముత్యపు - సరుల హారముల । చందన గంధికి - చాంగు భళా
విందయి వెంకట - విభుఁ బెనఁచిన తన । సంది దండలకు - చాంగు భళా. ॥ చక్కని ॥

[XII — 107]

లఘుటీక :

[ప] చాంగు — భళా = రెండును ప్రశంసావాచకములు. అమ్మవారి అందమును జూచినప్పటి యబ్బురమును దెల్పును. ఆయంద మిందు అసాధారణముగా చిత్రింపబడినది.

1. మురిపెపు కుమ్మరింపు = ఏలావములను కుమ్మరించునట్టి. నటుపు = పోట్లు పొడుచునట్ట. పలుకులన్ సొంపులన్ = మాటలచేతను పారవశ్యములచేతను

2. కెలవన్ = ప్రక్కన.

3. జందెపు = జందెమువలె వేసికొన్న. పెనఁబు = పెనవేసికొన్న.

[తా. పా. Vol. I పు. 128] [రా. అ. కృ. శర్మ]

1. చలముల పలుక = మత్సరముతో కూడిన కోపము - పొలయలుక.

[శా. శ్రీ.]

అలమేలుమంగ అసాధారణసౌందర్యమునకు సంకీర్తనాచార్యుడు మురిసినాడు. అతనిమది మెచ్చులు అతని మాటలలో ప్రతిధ్వనించినవి. అమ్మవారి అందమును - 'చాంగు, భళా' - అని ప్రశంసించినాడు.

అలమేలుమంగ చక్కని తల్లి. ఆమె అధరములలో అమృతము లూరును. ఆమె చూపులు కులుకులను చిలుకును; మురిపెములను కుమ్మరించును. ఆ కలికివిలాసపుచూపులు తూపులై గుండెలలో గ్రుచ్చుకొనును; అవి పోట్లుపొడుచును.

ఆమె పలుకు తేనెల తల్లి. ఆమె మాటలతో, పారవశ్యములతోడనే పతిని కసరినది. పతి యేమి చేసెనో తెలియదు. సతి పొలయలుక సాధించినది. అవి ప్రణయకోపములు; అవి ప్రబంధసుందరములు.

శ్రీసతి శ్రీనివాసునిపై ఒరగి నిలిచినది. మగువ వ్రాలకుండ ఉండుటకు వీలులేదు. కిన్నెరను తన గురు కుచముల చేర్చినది. చనుగవమెరుగులు మిరుమిట్లుగొలిపినవి. ఆ బరువులను మోయలేక సన్నని నడుము అల్లల నాడినది. సతి పతిని ఆనుకొని నిలిచినది.

సుదతిసింగారము వింతగొలిపినది. ముత్యాలహారములను జందెమువలె వేసికొన్నది. వెంకటవిభుని అందముగ తనసందిట బిగించినది. మాధవుడు మహాలక్ష్మిబాహుపంజరములో నిబద్ధుడైనాడు.

పల్లవి :—

1. పా స రి మా మ మ | ప ధ ప ని సా స ని
చ క్రా ని త ల్లి కి చాం గు భ ళా త న

ప ని స రి స రి నీ ప మ | ప ధ ప మ ప ధ ప మ రి స ని
చ క్కా ర మో వి కి చాం గు భ ళా

2. సా స రి సరిమా గా మ | రి మ ప ని సా స ని
చ క్క ని త ల్లి కి చాం గు భ ళా త న

ప ని స రి స రి స ని ప ఽ | ప సా ని ప మ ప ధ ప మ రి రి స ని
చ క్కె ర మో వి కి చాం గు భ ళా

3. సా స రి స రి మ ప ధ | పధ ధ ప మ ప రి స రి స రి
చ క్క ని త ల్లి కి చాం గు భ ళా త న

స రి మ రి స రి స రి స ప రి | సా , ని ప మ ప స ప ని ప మ రి రి స ని
చ క్కె ర మో వి కి చాం గు భ ళా (చక్కని)

చరణము :—

ప ప ప ప ప ప ప ప | పా ధ పా ధ ప మ
కు లి కె డి ము రి పె పు కు మ్మ రిం పు త న

ప ప ధ ప ని ని ని ని | ని మ ప ని సా , ,
స ళు పు జూ పు ల కు చాం గు భ ళా

సరి సరి సరి సరి | సరి సరిమా రిరి సస
వలు కుల సాల ఫులఁ బతి తోఁ గస రిడి

పని సరిరిమ పధ | పధ పమ పధపమ రిరిసని
చల ములచాలు కకు దాం గుఫ రా (చక్కని)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[०]——

13

రామక్రియరాగం — రూపకతాళం

భక్తి కొలఁదివాఁడే - పరమాత్ముఁడు. ॥ పల్లవి

భుక్తి ముక్తిఁ దానె యిచ్చు - భువి పరమాత్ముఁడు. ॥ అనుపల్లవి

1. పట్టినవారి చే బిడ్డ - పరమాత్ముఁడు । బట్టబయటి ధనము - పరమాత్ముఁడు
పట్టపగటి వెలుఁగు - పరమాత్ముఁడు । ఎట్టయెదుటనే వున్నాఁ - డిదే పరమాత్ముఁడు. ॥ భక్తి

2. పచ్చిపాలలోని వెన్న - పరమాత్ముఁడు । బచ్చెనవాసిన రూపు - పరమాత్ముఁడు
బచ్చుచేతి వొరగల్లు - పరమాత్ముఁడు । ఇచ్చకొలఁదివాఁడుపో - యీ పరమాత్ముఁడు. ॥ భక్తి

3. పలుకులలోని తేఁట - పరమాత్ముఁడు । ఫలియించు నిందరికి - పరమాత్ముఁడు
బలిమి శ్రీవేంకటాద్రి - పరమాత్ముఁడు । ఎలమి జీవుల ప్రాణ - మీ పరమాత్ముఁడు. ॥ భక్తి

[V — 235]

లఘుటీక :

[ప] భక్తికొలఁదివాఁడు = ఎంత తీవ్రముగా భక్తి చూపుదుమో అంత ప్రసన్నుఁ డగువా డనుట.

1. పట్టినవారిచేబిడ్డ = ఎత్తువారి చేతిబిడ్డ వంటివాడు. క్రొత్త పాత లేని కొందరు చిన్నబిడ్డలవలె, పిలిచినవారిదగ్గరఁ జేరువా డని తా॥ బట్టబయటిధనము = పూడ్చిన నిధి వంటివాఁడు కాఁడు. దాని నెత్తుటకు త్రవ్వుట, బలి, పూజ, అదృష్టము మొదలగు సాధనము లెన్నో కావలయును. ఈ ధనము ఏ ప్రయత్నము అక్కఱలేక చెయి పెట్టినచోట లభించునని తా. పట్టపగటివెలుఁగు = రాత్రి వెలుగు ఎంత గొప్ప దైనను మసకు మసకు గానే చీఁకటి గలసి యుండును. ఇ దట్లు గాక సందేహముల కవకాశము లేక వెలుగునది.

2. పచ్చిపాలలోని వెన్న = కాఁచుట, తోడంటుపెట్టుట మొదలగు కష్టము లేవియు ఇందు లేవు. పచ్చిపాలలోనే దేవినఁ జాలును. చేతి కబ్బును. బచ్చెన వాసిన రూపు = ఇతరులు వన్నెవేసిన 'భూపాకారం' వస్తువు కాదు. స్వత స్సుందరమైనది. బచ్చు చేతి వొరగల్లు = వెండి బంగారుల నాణెము చూచి కుదువ యుంచుకొను వైశ్యుఁడు బచ్చు. నాణ్యము చూచు రాయి వొరగల్లు. వెండి బంగారుల విలువ బచ్చు వొరగంటి మీఁద గీచి చూచునట్లు భక్తుడు పరమాత్ముని నాధారముగాఁ గొని ప్రపంచపు విలువ లెఱుగు నని తా.

3. పలుకులలోని తేఁట = వేరు వేరు అర్థములను పదములు తెలిపినను ఆ యర్థము లన్నిటిలోను సారభూతమై నిర్మలమైన యర్థ మా పరమాత్ముఁడే యనుట. బలిమి = శక్తి: ఎలమి = ప్రేమ - ఈ రెంటిచేతను జీవుల జీవమును నిల్పువాఁడు.

[తా. పా. Vol. II పు. 201.] [రా. అ. కృ. శర్మ]

[భగవంతుడు భక్తసులభుడు. పరమాత్ముని ప్రసాదము భక్తికొలదియే. మనకు ఇహ పర సుఖముల నిచ్చేవాడు పరమాత్ముడే. మనము భుక్తికిగాని ముక్తికిగాని మరెవ్వరినీ ఆశ్రయించ నవసరము లేదు. పరమాత్ముడు అందరానివా డని, అందుబాటులో లేనివా డని, ఆరాటపడ నక్కరలేదు. భగవంతుడు మనలోనే, మనమాటలలోనే, మనచేష్టలలోనే, మనకు నిత్యమూ అనుభవములో నున్న పరిసరములలోనే వ్యాపించియున్నాడు. ఈ సత్యాన్నే మనకు మహాభక్తుడైన అన్నమయ్య బోధించినాడు.]

పరమాత్ముడు ఎత్తువారి చేతిబిడ్డ వంటివాడు; క్రొత్త పాతలు లేక పిలిచినవారి దగ్గరకు చేరువాడు. పరమాత్ముడు నిధివంటివాడు; దీని నందు కొనుటకు ప్రయాసపడ నక్కరలేదు; చేతితో అందుకొనగలిగిన పెన్నిధి ఇతడు. పరమాత్ముడు పట్టపగటి వెలుగు; స్పష్టమైనవాడు. ఇందు సందేహములకు ఆస్పదము లేదు; ఎట్టఎదుటనే ఉన్నాడు.

పరమాత్ముడు పచ్చిపాలలోని వెన్న; పాలను కాచి, పెరుగుచేసి వెన్నకోసము శ్రమపడ నక్కరలేదు; ఏ ప్రయత్నము లేకయే చేయిపెట్టినంతనే అందే వెన్న. పరమాత్ముడు చిత్రవిచిత్రములైన నగిషీలతో తయారుచేసిన నకిలీ వస్తువు కాదు. అతడు స్వతస్సుందరమైన తత్త్వస్వరూపము. పరమాత్ముడు వైశ్యునిచేతి ఒరగల్లు; బంగారము విలువను, నాణ్యమును వాడు దీనిపై పరీక్షించినట్లే - భక్తుడు పరమాత్ముని ఆధారముగా చేసుకొని ప్రపంచపు విలువలు తెలుసుకొంటాడు. పరమాత్ముడు మన ఇచ్చకొలదివాఁడు. అది అల్పమో అనల్పమో అతనికి లెక్కలోనిది కాదు.

పరమాత్ముడు పలుకులలోని తేట పదాలలో సారభూతమైనవాడు. అర్థాలలో పరమార్థమైనవాడు. పరమాత్ముడు శక్తియుక్తులతో ప్రేమాభిమానములతో జీవుల జీవమును నిల్పినవాడు. శ్రీవేంకటాద్రి పరమాత్ముడు సకలప్రాణికోటికి ఫలప్రదాత.

విశ్వవ్యాపకుడైన విష్ణుపరమాత్మ - అనంత తత్త్వమును అన్నముడు ఆత్మవిశ్వాసముతో అందరికీ వినిపించినాడు.

[కా. శ్రీ.]

పల్లవి :—

1. , రి సా , స | సా , రి స ని సా గ రి గా | , గ రి గ మ మ | ,పా , ప మ గ రి
భ క్తి కొ ల ది వా డే ప ర మా త్ము డు

2. స ని గ రి సా , ని స | రి గా రి స ని సా గ రి మ మ | గా గ ప మ రి గా ప మ ని ధ | పా , మ ధ మ మ గ రి
భ క్తి కొ ల ది వా డే ప ర మా త్ము డు

3. స ని గ రి సా , మ మ | గ రి గ రి స ని స స గ గ ప మ | గా గ మ ప ధ నీ ధ ని | ధ పా , , , „
భ క్తి కొ ల ది వా డే ప ర మాత్ము డు

4\. , గ రి సా పా , మ | గ మ గ రి స ని̣ స గ గ రి గ ప | ప మ గా ప మ ధ ప ధా ని | సా ని ధ ప మ గ మ గ రి
భ క్తి కొ ల ది వా డే ప ర మా త్ము డు

5\. స ని̣ గ రి సా స రి గ మ | ప ధ ని ధ ప మ పా ధ ప ధా | ని ధ స ధ ని సా , , స ని | స రి స ని ధ ప మ ధ ప మ గ రి ‖ స ని̣
భ క్తి కొ ల ది వా డే ప ర మా త్ము డు (భక్తి)

అనుపల్లవి :—

1\. , స ని ధ ప మ | ధా ని స రి స | స సా స ని ధా ప మ | గ ప మ గ మ గా రి స ‖ రి ని̣
భు క్తి ము క్తి దా నె యి చ్చు భు వి ప ర మా త్ము డు

2\. , స స ని ధ ప మా గా | ని ధా , ని సా గ రి స | సా రి సా రి స ని ధా ప మ | గ మ గ ధ ధా ప ధ ప మ గ రి ‖ స ని̣
భు క్తి ము క్తి దా నె యి చ్చు భు వి ప ర మా త్ము డు

3\. , స రి ని ధ ప మా గ | ని ధా , ని స రి గా గ | గ రి గ రి స రి స ని ధ ప ధ స | ధా , ప మ గ మ గ రి ‖ స ని̣
భు క్తి ము క్తి తా నె యి చ్చు భు వి ప ర మా త్ము డు (భక్తి)

చరణము :—

1. , ప ధ ప పా | మ పా ప ధ మ | , గ ప రీ గ ప మ । పా , , , ,
ప ట్టి న వా రి చే బి డ్డ ప ర మా త్ము డు

2. , ప ధ ప పా | ప ధ ని ధ ప మ పా ద మ గా | , ప మ గ రి గ గ మ ని ధ । పా , , గా
ప ట్టి న వా రి చే బి డ్డ ప ర మా త్ము డు

, గ గా గా | గ మ గ రీ , స రి స | ని స రి ప మ గా రి । సా , , , ,
బ ట్ట బ య టి ఘ న ము ప ర మా త్ము డు

, స స ని ధా ప ద మా | ప ధ నీ ధ ని ధ స నీ | ప ధ నీ గ రి । సా , , , ,
ప ట్ట ప గ టి రా లు గు ప ర మా త్ము డు

, రి ని గ రి స । స రి స ని ప ధ సా । రి సా , రి స ని ధా ప మ । గా ప మ ని ధ ప ధ ప మ గ రి ॥ స ని
ఎ ట్ట యెదుట శ్రీ వృ క్షా డి గే ప ర మా త్ము డు (ధక్తి)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[०]——

14

ముఖారిరాగం — రూపకతాళం

అఁకటివేళల - అలపైన వేళలను । తేఁకువ హరినామమె - దిక్కు మరి లేదు. ॥ పల్లవి ॥

1. కొఱమాలి యున్న వేళ - కులముచెడిన వేళ । చెఱవడి యొరులచే - చిక్కినవేళ
ఒఱపైన హరినామ - మొక్కటే గతిగాక । మఱచి తప్పిననైన - మరిలేదు తెరఁగు. ॥ అకటి ॥

2. ఆపదవచ్చినవేళ - ఆరడిఁబడినవేళ । పాపపువేళల భయ - పడినవేళ
ఓపినంత హరినామ - మొక్కటే గతిగాక । మాపుదాఁకా పొరలిన - మరిలేదు తెరఁగు. ॥ అకటి ॥

3. సంకెళఁ బెట్టినవేళ - చంపబిలిచినవేళ । అంకిలిగా నప్పులవా - రాఁగినవేళ
వెంకటేశు నామమే - విడిపించ గతిగాక । మంకుబుద్ధిఁ బొరలిన - మరి లేదు తెరఁగు. ॥ అకటి ॥

[V — 100]

లఘుటీక :

[ప] తేఁకువ = లాఘవము, చులకఁదనము.

1. ఒఱపైన = అందమైన, ప్రకాశించెడి.

3. 'సంకెళ్ల' అని పెదరేకులోని పాఠము మాత్రాధికము. 'సంకెళ్ల' అనియే రచించి తాళమాత్రకై లఘూచ్చారణము చేసిన పాఠము 'సంకెళ' గాబోలు. అంకిలి = అడ్డము. ఆఁగిన = నిలఁబెట్టిన - ఈ ధాతు విప్పటి వ్యవహారమున నిలుచు అను నర్థములో అకర్మకమై 'ఆఁపు' అను సకర్మకరూపమునకు చోటు చేసినది.

[సాళువ నరసింగరాయఁడు అన్నమాచార్యులను పలువిధములుగా సన్మానించి, 'వేంకటపతి మీఁద నుడువు పదములరీతి నాపై నొక్క పదము చెప్పుమా' అని వేడుకొనఁగా, అన్నమయ్య తీవ్రముగా తిరస్కరించెను. దానికి కోపించి, రాయ లితనిని మూరురాయరగండ సంకెల వేయించి, చెఱసాలలో త్రోయించెను. అప్పు డితఁడు 'సంకెల లిడు వేళ, జంపెడు వేళ, నంకిలి ఋణ దాత లాఁగెడువేళ, వదలక వేంకటేశ్వరుని నామంబె, విదలింప గతిగాని వేఱొండు లేదు. వనమాలియతఁడె, నా వగపెల్ల నుడుపు, అనునర్థములతోఁడ నలవడియుండి, సంకిలితాత్ముఁడై సరగున నొక్క సంకీర్తనముఁ జెప్పి శరణుసొచ్చుటయు, ఘల్లన వీడి శృంఖల లూడి' పడె నని మనుమఁడు చిన్నన్న వ్రాసిన చరిత్రలోఁ గలదు. (అన్నమాచార్య చరిత్రము. పు. 36-38) పదార్థములసంగతిని బట్టి అన్నమాచార్యులు నాఁడు చెఱలో పాడిన సంకీర్తనయిదే యనుకొనుట సరియగును.]

[తా. పా. Vol. II పు 161] [రా. అ. కృ. శర్మ]

పూలమాలలతో సత్కరింప వలసిన సంకీర్తనాచార్యుని సాళ్వనరసింగడు సంకెళ్ళతో బిగించినాడు. 'సంకెలఁ బెట్టినవేళ వెంకటేశునామమె విడిపించ గతి' యని అన్నమయ్య ఆర్తత్రాణ పరాయణుని గొంతెత్తి పిలిచినాడు. హరి నామమహిమను కొనియాడినాడు - ఆకలి కలిగినప్పుడు, అలసట చెందినప్పుడు, సుకరముగ స్మరింపదగినది హరినామమే. హరినామ స్మరణకు మించిన దిక్కు లేదు. పనికిమాలినప్పుడు, కులము చెడినప్పుడు, పరుల చేతులలో పడి చెరసాలలో

22 జనవరి స రి₂ మ₁ ప ని, ధ₂ స – స ని₂ ధ₂ ప మ₁ గ₁, రి స

మ్రగ్గినప్పుడు హరినామమే గతి. మతిమరపువలన తప్పితే మరి గత్యంతరము లేదు. ఆపదకలిగినా, అరడిపడినా, తెలిసో తెలియకో పాపము చేసినప్పుడు, భయపడినప్పుడు, ఓపినంతవఱకు హరినామమును స్మరించుటే గతి. అట్లు కాక ఎంత కాలమైనా ఆ బాధలలో, పాపాలలో పడి నలిగితే, బయటపడే మార్గ ముండదు. కాళ్ళకు చేతులకు సంకెళ్లు వేసినప్పుడు, మరణదండన విధించినప్పుడు, దారి గాచి అప్పులవాళ్లు అడ్డగించినప్పుడు వేంకటేశ్వరుని నామమే మనలను విడిపించునది. మనకు రక్షకు డతడే. ఇది తెలుసుకొనలేక మూర్ఖత్వంతో ప్రవర్తించిన తరుణోపాయము లేదు. అగచాట్లు తప్పవు. [శా. శ్రీ.]

పల్లవి :—

1. పా , ధ సా స స । సా స రి నీ ధ ప । , మ ప స ని ధా ప । ప మ గా రీ మ ప మ
ఆ క టి వే ళ ల అ ల పై న వే ళ ల ను

2. పా , ధ సా స రి ॥ సా రి గ రి సా ని ని ధ పా । , ధ స ధ రి స ని దా ప । ప మ గా రి స రి మ ప మ
ఆ క టి వే ళ ల అ ల పై న వే ళ ల ను

3. పా , ధ స గ మా గ రి సా । రి స ధ స రి , ని ధ ప । , మ గ రి మ ప ద సా స । గ రి స ని ధ ప మ గ రి స రి మ
ఆ క టి వే ళ ల న ల పై న వే ళ ల ను

1. పా , సని ధ ప । మ ప మ ధ ప మ గా రి స । రి స రి మా , । రి మ పా , మ
తే కువ హా రి నా మమె ది క్కు మ రి లే దు

2. పా , ధ రీ స నీ ధ ప ప రి ॥ రి మ ప ని ధ ప మ గ రి స । స రి ధా స రి మా , । రి మ రి మ పా ని ధ ధ మ
తే కు వ హా రి నా మమె ది క్కు మ రి లే (అరలి)

చరణము :—

ప ధ పా , ప । పా ప ప ధ మా మ । ని ధ సా , ని । ని దా ధ పా మ గ రీ మ
కాం బా లి త్రున్న వే ళ కు ల ము చూ డి న వే ళ

ప ధ ప మా ప మ గ రి రీ । స రీ ప మ గ రి సా । , ధ సా రి మ రి । మ పా , , ,
చా అ బ డి వా రు ల చే జి క్కి న వే ళ

ప ప పా ని ధ ధా ధ మ । ప ప ధ సా సి । , ధ సి రీ , । రి సా రి గ రీ
ఒం పై న హా రి నా మ మొక్క టే గ తి గా క

ధ సి రి గ రీ రి గ సా । సి ని ధా , రి సి ని ధా ప । రి మ ప నీ , ధ ప । మ ప మ గ రీ స రి మ ॥
మం చి త ప్పి న నై న మ రి లే దు తె ర గు (అరలి)

(ఇట్లే మిగిలిన చరణములు)

15

కాంభోజిరాగం — ఆదితాళం

దిబ్బలు వెట్టుచుఁ దేలిన దిదివో । ఉబ్బు నీటిపై నొక హంస ॥ పల్లవి ॥

1. అనువునఁ గమలవిహారమె నెలవై । ఒనరియున్న దిదె ఒక హంస
మనియెడి జీవుల మానస సరసుల । వునికి మున్న దిదె ఒక హంస. ॥ దిబ్బలు ॥

2. పాలు నీరు నేర్పఱచి పాలలో । నోలలాడె నిదె - యొక హంస
పాలుపడిన యీ - పరమహంసముల । ఓలి నున్న దిదె - యొక హంస. ॥ దిబ్బలు ॥

3. తడవి రోమరంధ్రంబుల గ్రుడ్ల । నుడుగక పొదిగీ - నొక హంస
కడు వేడుక వెంకటగిరి మీఁదట । నొడలు పెంచె నిదె - యొక హంస. ॥ దిబ్బలు ॥

[V — 61]

లఘుటీక :

[ప] దిబ్బలువెట్టుచు = సమముగా నున్న నీటిమీఁద ఎత్తులు గల్పించుచు. ఉబ్బునీరు = పొంగుచున్న నీరు. హంస = పరిశుద్ధతకును, నిర్లిప్తతకును హంస ప్రసిద్ధమైనది. పరమాత్ముఁడు దానివంటివాఁడనుటకు రూపకము.

1. కమలవిహారము = హంసపక్షికి కమలమందు విహారము - పరబ్రహ్మకు కమల - లక్ష్మితోడి విహారము; నెలవై = స్థిరమై - లక్ష్మినిత్యానపాయిని గదా! మానససరసులన్ = మనస్సు లనునట్టి మానససరోవరములందు; హంసలకు మానస సరస్సు ముఖ్యాశ్రయము.

2. పాలనీ....ఓలలాడె = హంస పాలు నీరు వేఱుచేసి పాలు మాత్రము త్రాగును. పరవాసుదేవుడు పాలు నీరుఁ బోలిన పుణ్య పాపముల నేర్పఱిచి పుణ్యమువందుమాత్రమే తాను నిలిచినవాఁడు. పాపముగూడ అతనిసృష్టిలోనిదే యైనను అతని కది ప్రియము కాదు; అతవిని పోయిచేరుటకు మార్గము గాదు. పాలుపడిన = తన్నాశ్రయించిన. ఓలిన్ = పంక్తిలో.

3. రోమరంధ్రంబుగ్రుడ్లను = ఒక్కొక్క రోమకూపమునుండియు వెడలు బ్రహ్మాండములను. పొదిగిని = పొదుగును; హంస రెక్కలతో కప్పి పిల్లలను వెడలించును. ఇతఁడు అంతర్బహిర్వ్యాపిగా ఆక్రమించి సృష్టిని వడపును.

[తా. పా. Vol. I పు. 64] [రా. అ. కృ. శర్మ]

సృష్టికి పూర్వము విశ్వము ఏకోదకముగా నుండఁగా దానిపై పరమాత్ముఁడు శుద్ధ సత్వమూర్తియై తేలాడు చుండెననియు, తరువాత ఆయన తననుండియే బ్రహ్మాండముల సృష్టిచేసె ననియు పౌరాణిక దర్శనము. ఇందలి వస్తు వదే.

[రా. అ. కృ. శర్మ.]

మహాప్రళయము సంభవించినది. అంతా జలమయమైనది. ఇంతలో వటపత్రశాయి గోచరించినాడు. 'తెప్పగా మఱ్ఱాకుపై తేలాడినాడు.' పునః సృష్టిని ప్రారంభించినాడు. నీటిమీద ఎత్తులు కల్పించినాడు. అవి ఏడు కొండలై నిలిచినవి. కొండలరాయడు వెలసినాడు.

ఈ పాటలో హంస శ్రీనివాసుడు. హంస పరిశుద్ధతకు, నిర్లిప్తతకు ప్రసిద్ధము. పరమాత్ముడు ఇట్టివాడే.

హంస కమలమున విహరించును. పరబ్రహ్మ కమలతో (లక్ష్మితో) విహరించును. హంసలకు మానససరోవరమే ముఖ్యాశ్రయము. జీవుల మానస సరోవరాలలో పరమాత్మ విహరించును. హంస, పాలు నీరు వేరుచేసి పాలుమాత్రము త్రాగును. పాలు పుణ్యము - నీరు పాపము. పుణ్యాపాపాలను వేరుచేసి పరమాత్మ పుణ్యమునందే నివసించును. పాపముకూడ భగవంతుని సృష్టియే. అయినా అతని కది ప్రియముకాదు. పరమాత్ముని చేరుట కది మార్గమూ కాదు. అతనిని ఆశ్రయించిన భక్తులు పరమహంసలు; ఈ పంక్తిలోనే భక్తసులభుడూ సంచరించును.

హంస తన గ్రుడ్లను రెక్కలతో కప్పి పొదిగి పిల్లలను వెడలించును. పరమాత్ముడు తనరోమకూపములనుండి బ్రహ్మాండములను వెడలించును; అంతర్బహిర్యామిగా ఆక్రమించి సృష్టిని నడపును. [శా. శ్రీ.]

పల్లవి:—

1. , ప ధ స̇ స̇ ని ధా ధ ని పా పా ప ధ ధ ప మ గ మ గ రీ | స రి గ గా గ గ మా గ | రి స రి గ మ గ సా , ,
దిబ్బలు వె ట్టు చుఁ దే లి న ది దివో ఉబ్బునీ టిపై నొ క హం స

2. , ప ధ స̇ రి̇ గ̇ సా̇ , ని ధ పా మ ప ధ స స ధ ధ ప మ మ గా ప మ గ రి | సా ,, ,,
దిబ్బలు వె ట్టు చుఁ దే లి న ది దివో ,, ,, ,,

3. , ప ధ రి సా రి గ రి స ని ధ ప ధ రి స ని ధ ప ధ ప మ గా ప మ గ రి | పా „ „

డిబ్బలు వె ట్టు చుఁ దే లి న ది దివో „ „ „

చరణము :—

, ప సా ని ధా ధ ధ ధ ప ధా ని ధ ప ధ ధ ప మా | ప ని ధ ప ధ మ మ గ గా | ప ధ స ని ధా ధ ని పా

అ ను వు నఁ గ మ ల వి హా ర ము నె ల వై ఒ న రి యు న్న ది దె ఒ క హం స

, మ గా ప ధా సా, రి గ గ గరిపమ గరిసా సా రిస నిధపా | ప ధ రి సా నిధ పమపా | పధస పా పమగరి సరిగమ || పమ

మ ని యె డి జీ వు ల మా న స స ర సు ల వు ని కి ను న్న ది దె ఒ క హం స (దిబ్బలు)

(ఇట్లే మిగిలిన చరణములు)

—[o]—

నేదునూరి కృష్ణమూర్తిగారు స్వరపరచినవి

16

భైరవి రాగం — ఖండచాపు తాళం

అలమేలుమంగ నీవభినవ రూపము । జలజాక్షి కన్నులకు - చవులిచ్చే వమ్మా. ॥ పల్లవి ॥

1. గరుడాచలాధీశు - ఘన వక్షమున నుండి । పరమానంద - సంభరితవై
నెరతనములు చూపి నిరంతరము నాథుని । హరుషించఁగఁ జేసితి గదమ్మా.† ॥ అల ॥

2. శశికిరణములకు - చలువల చూపులు । విశదముగా మీఁద - వెదచల్లుచు
రసికతపెంపునఁ గరఁగించి యెప్పుడు నీ । వశము చేసుకొంటి వల్లభు నో యమ్మా. ॥ అల ॥

3. రట్టడి శ్రీ వేంకటరాయనికి నీవు । పట్టపు రాణివై పరఁగుచు
వట్టి మాఁకు లిగిరించు వలపు మాటల విభు । జట్టిగొని పురమున నతమైతివమ్మా. ॥ అల ॥

[XII — 159]

లఘుటీక :

† రేకులో పేర్కొన్న రాగం 'పాడి'

ఈ పాదమున యతిభంగము - 'జేసితౌఁగదమ్మా' అని యుండఁబోలును అని రా. అ. కృ. శర్మగారు సూచించినారు.

[ప] అభినవరూపము = వినూత్నమైన సౌందర్యస్వరూపము - కలదానివని. కన్నులకు చవులిచ్చు = కన్నులలో కోరిక లూరించు లేదా కన్నులకు ప్రియమును పుట్టించు.

1. గరుడాచలాధీశు = గరుడాచలమని వేంకటశైలానికి పేరు. అందలి ప్రభువు వేంకటేశ్వరుడు. "శ్రీశేషశైల గరుడాచల వేంకటాద్రి నారాయణాద్రి వృషభాద్రి వృషాద్రి ముఖ్యామ్, ఆఖ్యాం త్వదీయవసతేరనిశం వదంతి" అని శ్రీవేంకటేశ్వర సుప్రభాత స్తవంలో ఉన్నది. నెరతనములు చూపి = నేలతనములు. జాణతనములు ప్రదర్శించి. హరుషించగ జేసితి = ఆనందించునట్లుగా చేసితివి.

2. ఎప్పుడు నీవశము చేసుకొంటి = ఎల్లవేళలా నీ కనునవ్వులలో మెలగునట్లు నిలుపుకొంటివి. అలమేలుమంగ శ్రీనివాసుని తన కొంగున కట్టుకొన్న దని తా

3. రట్టడి = గ్రామాధికారి అని సామాన్యార్థం. (తిరుమల వేంకటేశ్వరుని గొల్లపల్లెదేవు డని వ్యవహరించినట్లు శాసనాలలో కలదు). కొండపల్లెప్రభువైనవాడు. వట్టి మాకు లిగిరించు = మోడువారిన చెట్లను సైతం చిగిరింపచేయు. వలపుమాటలు = వలపును చిలికించే మాటలతో; మోహపు మాటలతో. జట్టిగొని = వశపరచుకొని, స్వాధీనంచేసుకొని ఉరమున సతమైతివమ్మా = శాశ్వతంగా వేంకటేశ్వరుని ఉరమున నిలిచితివమ్మా.

అలమేలు మంగమ్మ తన అందం, ఒయ్యారం, వలపు అన్నీ కుమ్మరించి, వేంకటగిరిరాయని వశపరచుకొని, పట్టపురాణి అయినది.

అలమేలుమంగ। నీవు సౌందర్యరసాధిదేవతవు. శ్రీనివాసుని నయనకమలములకు ప్రియము లొసగిన లావణ్యావతివి నీవు.

గరుడాచల ప్రభువైన వేంకటరాయని వక్షస్థలంలో పరమానందంతో తులతూగుతున్నావు. నీ జాణతనాలతో పతిని లోగొని హర్షింపచేసినావు.

నీ చూపులు శశికిరణాలకే చలువలు కలిగించేవి. నీ చల్లని చూపులు విభునిపై విశదంగా చల్లినావు. నీ రాసిక్యానికి కరిగిన వల్లభుని వశం చేసుకొన్నావు.

కొండలరాయనికే నీవు పట్టపురాణివి. నీ వలపుమాటలు మోడువారిన చెట్లను సైతం చిగిరింప చేయగలవు. రసికుడైన శ్రీనివాసుని స్వాధీనం చేసుకొని ఉరమెక్కి కులికినావు. విష్ణు వక్షస్థలం నీకు శాశ్వత నిలయమే అయినది.

[శా. శ్రీ]

భైరవి - 20 వ మేళజన్యం - ఖండచాపు

ఆ:— స రి గ మ ప ద ని స | స ని ద ప మ గ రి స ||

పల్లవి:—

1. ; గ రీ సా , స ని ॥ రి స నీ దా పా ; ॥ ద మ ప పా ప ద నీ ద ॥ ద ని సా స ని సా ; ॥

అ ల మే లు మం గ నీ వ భి న వ రూ ప ము

2. ; గ రీ సా , స ని ॥ రి స నీ దా ప ద ని ప ॥ ద మ ప పా ప ద నీ ద ॥ ని స రి గ రీ సా ; ॥
అ ల మే లు మం గ నీ వ భి న వ రూ ప ము

3. ; రి మ గ రి సా , స ని ॥ గ రి స ని ద ప ప స ని ధ ॥ ప మ ప పా ప ద నీ ద ॥ ని స రి గ రీ సా ; ॥
అ ల మే లు మం గ నీ వ భి న వ రూ ప ము

; ద నీ సా , రి స ॥ రి మ గ రి సా సా సా । ; ని రీ ని దా పా ॥ మ గ రి స రి గ మ ప ద ని ॥ స రీ
జ ల జా క్షు హ రి కె న్నుల కు చ వు లి చ్చే వ మ్మా (అలమేలు)

చరణము:—

1. ; ని దా నీ , నీ ॥ నీ ; ద పా ద నీ ॥ , ద ప దా ని దా పా ॥ పా దా ప ద ప మ ప మ మా ॥
గ రు డా చ లా ధీ శు ఘ న వ క్ష ము న నుం డి

; ని దా పా , ద ప ॥ ప మ గ రి రీ గ మ గ రి ॥ సా ని సా గ రీ గా ॥ మ ప ద నీ ద దా పా ॥
ప ర మా నం ద సం భ రి త వై

; ప ద మ ప పా ప ద ॥ ద నీ ద ని స రీ సా ॥ ; ద నీ స రి మ గ రి ॥ సా ; స ని ని ద పా ॥
సా ర త న ము లు జూ పి ని రంత ర ము నా థు ని

; ప రీ సా , స ని ‖ రి స నీ ని ద దా పా । మా ; ద ప మ గ రి స ‖ గ గ రి గ మ ప మ ప ద ని ‖
హా రు షిం చ గ జే సి తి గ ద మ్మా

2. ; ప రీ సా , స ని ‖ రి స నీ ని ద పా సా , రి ‖ ని సా ప ద ప మ గ రి స ‖ గ గ రి గ మ ప మ ప ద ని ‖
హా రు షిం చ గ జే సి తి గ ద మ్మా

3. ; ప రీ సా , స ని ‖ రి స గ రి స ని ద ప మ ప ‖ ద ని సా , ప ద ప మ గ రి స ‖ గ గ రి గ మ ప మ ప ద ని ‖
హా రు షిం చ గ జే సి తి గ ద మ్మా

4. ; ప రీ సా , స ని ‖ రి స గ రి స ని ద ప మ ప ‖ మ గ రి స ని ని ద ప మ మ ‖ గ రి స ని ద ప మ ప ద ని ‖ స రి
హా రు షిం చ గ జే సి తి గ ద మ్మా (అలమేలు)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

17

శ్రీ రాగం — మిశ్రచాపుతాళం

చేరి కొల్వరో యీతఁడు †శ్రీ దేవుఁడు । యీ రీతి శ్రీ వెంకటాద్రి నిరవైన దేవుఁడు. ॥ పల్లవి ॥

1. అలమేలుమంగ నురమం దిడుకొన్న దేవుఁడు । చెలఁగి శంఖ చక్రాల - చేతి దేవుఁడు
కలవరదహస్తముఁ గటిహస్తపు దేవుఁడు । మలసీ శ్రీవత్స వనమాలికల దేవుఁడు. ॥ చేరి ॥

2. ఘనమకరకుండల - కర్ణముల దేవుఁడు । కనకపీతాంబర శృంగార దేవుఁడు
ననిచి బ్రహ్మాదుల - నాభి గన్న దేవుఁడు । జనించెఁ బాదాల గంగ - సంగతైన దేవుఁడు. ॥ చేరి ॥

3. కోటి మన్మథాకార సం - కులమైన దేవుఁడు । జూటపుఁ గిరీటపు మిం - చుల దేవుఁడు
వాటపు సొమ్ములతోడి - వసుధాపతి దేవుఁడు । యీటులేని శ్రీ వేంకటేశుఁడైన దేవుఁడు. ॥ చేరి ॥

[XI—1]

లఘుటీక :

† రేకులో పేర్కొన్నది 'శ్రీరాగమే'.

[ప] ఇరవైన = (వెంకటాద్రిని) నివాసస్థావముగ చేసికొన్న.

1. అలమేలుమంగ .... దేవుఁడు = అలమేలుమంగ లక్ష్మియే. లక్ష్మి విష్ణువక్షస్థలనివాసిని. చెంఁగి .... దేవుఁడు = పాంచజన్యమును సుదర్శనమును రెండు చేతులలో ధరించిన దేవుడు. కలవరద .... దేవుఁడు = వేంకటేశ్వరుని దక్షిణ హస్తము 'వరదహస్తము'; వామహస్తము - 'కటిహస్తము' - వీనినిగురించి అన్నమాచార్యుడు తన 'శృంగార మంజరి'లో ఇట్లా వివరించినాడు:

"గంగానదీజన్మకారణం బనఁగఁ - బొగడొందు తన పదాంభోజముల్ సూపి
యింపొంద వైకుంఠ మిదియె సుమ్మనుచు - సొంపొంద వలకేలఁ జూపెడువాని".

[అన్న. శృం, మం.]

"ప్రాయః స్వచరణౌ పుంసాం శరణ్యత్వేన పాణినా। కృపయా దిశతే శ్రీమద్వేంకటేశాయమంగళమ్॥" అని వేంకటేశ్వర మంగళాశాసనమున కలదు.

వరదహస్తము = భక్తవరదుని అనుగ్రహమునకు, అభయమునకు ముద్ర. జననమరణ పంకిలములో పడి నలుగుతున్న ప్రాణికోటిని తన పావనసన్నిధిని చేరుడని చూపుచున్నది. కటిహస్తము = వేంకటేశ్వరుని అర్చామూర్తిలో ఇది విశేషము - నన్ను చేరినవారికి సంసారసాగరము మొలలోతే అని నిరూపించుచున్నది. మలసీ.... దేవుఁడు = శ్రీవత్సలాంఛనముతో, వనమాలికతో సంచరించే దేవుఁడు. శ్రీవత్స వనమాలికలు స్వామికి సహజాలంకారములు.

2. ఘనమకర .... దేవుఁడు = మొసలిమూతి కుండలములను చెవులలో ధరించినవాడు. కనకపీతాంబర .... దేవుఁడు = బంగరు పీతాంబరముతో అందములను గుమ్మరించే దేవుఁడు. శ్రీనివాసుని శృంగారమును అతని వస్త్రధారణయే తెలుపును

ఆ శృంగారదేవుని ఒయ్యారము అన్నమయ్య 'శృంగారమంజరి'లో ఇట్లా కనిపిస్తున్నది. "ద్రవిళాంగనా ఘన స్తన మండలాగ్ర, పరిరంభజృంభితసంభ్రమ విలాసముల బెరసిన కుంకుమపిశాంబరంబు, కదఁగి రింగులువాఱఁ గాసించువాని."

[అన్న. శృం. మం.]

నవిచి....దేవుఁడు = విష్ణువునాభికమలమునుండి బ్రహ్మనిర్గమించె నని పౌరాణికనిదర్శనం. బ్రహ్మ మొదలైన సకల భూతజాలమ్ము విష్ణువుయొక్క విరాట్ స్వరూపంలో ఇమిడి ఉన్న దని భగవద్గీత —

"పశ్యామి దేవాం స్తవ దేవ దేహే । సర్వాం స్తథా భూతవిశేషసంఘాన్ ।
బ్రహ్మాణ మీశం కమలాసనస్థ మృషీం శ్చ సర్వా నురగాం శ్చ దివ్యాన్."

[భగవద్గీత. అధ్యా. 11. శ్లో. 25.]

కమలమునుండి బ్రహ్మ పుట్టుటను - పుష్పించు. పూచు అను అర్థము గల 'ననుచు' ధాతువుచేత సూచించెనేమో. జనించె....దేవుఁడు = గంగ విష్ణుపాదోద్భవ. [తిరుమల వేంకటేశ్వరుని (అర్చావతారము) పాదాంక్రింద విరజానది ప్రవహించుచున్నదందురు] తన పాదాలలో పుట్టిన గంగతోకూడి యున్నవా డని తాత్పర్యము.

3. కోటిమన్మథాకార....దేవుఁడు = భగవంతుడు అసమాన సౌందర్య స్వరూపు డనుట. వేంకటేశ్వరుని అందము ఊహింపనలవికానిది. పెదతిరుమలయ్య వైరాగ్యవచనమాలికాగీతములలో - 'మీశతకోటిమన్మథాకారమైన చక్కదనము దాఁచరాదు' - అంటాడు. [చూ. నం. 31 - వై. వ. మా. గీ.]

జూటపు.... దేవుఁడు = జడముడిని కప్పిన ప్రకాశవంతమైన కిరీటముతో ఒప్పిన దేవుడు. వాటపు .... దేవుడు = వాటపు సొమ్ములు = పొందికైన ఆభరణాలు. అందమైన అని తాత్పర్యం. వసుధాపతి = వసుధకు పతియైనవాడు. అనగా భూభర్త వేంకటేశ్వరుడు. అందమైన సొమ్ములు ధరించినవాడు, వసుంధరకు భర్తయైనవాడు అని తా. విష్ణువు వరాహావతార సందర్భమున భూదేవినిఉద్ధరించి భార్యగా పొందెనని పురాణము. ఈటులేని.... దేవుఁడు = సాటిలేని దేవుడు శ్రీ వేంకటేశ్వరుడు.

ఈటు = ఈడు : సాటిలేని. ఇంత అని ప్రమాణము చెప్పలేని. "ఇంత అని కన్నడమందర్థము. 1. వ్యర్థము. 2. శూన్యము అని శ. ర. ఇచ్చిన అర్థము ఇక్కడ అతుకదు. 'ఈడు' అను తమిళ శబ్దమునకుగౌరవము, తృప్తి, బహుమానము - మొదలగు అనేకార్థములు గలవు." [చూ. నందిగ్గవదనమీక్ష. శృం. సం. Vol. XIX రా. అ. కృ. శర్మ.]

'శ్రీదేవుడు' 'వసుధాపతిదేవుడు' అనుటచె శ్రీ వేంకటేశ్వరుని ఉభయనాంచారులను స్మరించినట్లైనది.

[ఈ పాటలో అన్నమాచార్యుడు ఏడుకొండలవాని తిరుమూర్తిని యథాతథంగా వర్ణించినాడు. శేషశైలాగ్రంలో విశిష్టమైన ధనమును అన్నమయ్య పురాకృత పుణ్యవిశేషమున దర్శించకలిగినాడు. తాను చూచిన స్వామిని మనమందరము చూచి తరించవలె ననే ఆ భాగవతోత్తముని తాపత్రయం.]

వేంకటగిరి నిలయుడైన ఈ దేవుడు లక్ష్మీవల్లభుడు. ఇతని చేరి సేవించండి.

అలమేలుమంగను వక్షఃస్థలమున నిలుపుకొన్నవాడు. శంఖ చక్రాలను ఇరు కేల ధరించినవాడు. వరద కటి హస్తములతో ఒప్పువాడు. శ్రీవత్స వనమాలికలతో విలసిల్లువాడు - శ్రీనివాసుడు.

కాంతు లీనే మకర కుండలాలను కర్ణములందు ధరించినవాడు; బంగారు పీతాంబరముతో శృంగారాలను కురిపించేవాడు. బ్రహ్మాది దేవతల సృష్టికి కారణమైన నాభికమలముతో కూడినవాడు. గంగ పుట్టిన పాదాలతో ఒప్పినవాడు — శ్రీనివాసుడు.

కోటిమన్మథాకారములకు తావలమైనవాడు; జడముడిపై ధగ ధగ మెరయు కిరీటము దాల్చినవాడు. అందమైన సొమ్ములు ధరించినవాడు. భూదేవికి భర్త అయినవాడు; సాటిలేని దేవుడు — శ్రీనివాసుడు.

[కా. శ్రీ.]

శ్రీరాగం — 22 వ మేళజన్యం — మి॥ చాపు

మూ:— స రి మ ప ని స । స ని ధ మ రి రి స ।

పల్లవి:—

1. , రి మ పా ధ మ రీ ॥ గ రీ సా స స ॥ , రీ , గ రి స ని ధ నీ ॥ సా , ; ; ॥
చే రి కొ ల్వరో యీతడు శ్రీ దే వు డు

రి గ రి , మ పా ప మ ॥ , ప ని సా సా ॥ , ని రి స ని పా పా ॥ మ ధ ని ధ మ రి రీ గా గ రి సా ॥
యీ కీ తి శ్రీ వెంకటాద్రి ని గ నై న దే వు డు

2. , రిమ పనిసని పమరీ ॥ గరీపాసస ॥ , ని̣సరిగ రిసని̣ప̣సి̣ ॥ పా , ; ; ॥
చే రి కొ ల్వరోయీతఁడు శ్రీ దే వు డు

, రిగరీ , మ పాపమ ॥ , పనిసాసా ॥ , సనినిరి సనిపాపా ॥ మపనిని పమరీగా గరిసా ॥
ఈ గి రి శ్రీ వెంక టా ద్రి ని ర వై న దే వు డు

చరణము :—

, రిమపాపా ॥ పా , పా , పాపని మా ॥ , పా , ని సనిపా ॥ పపమరీ , రీగా గరి ॥
అ ల మే లు మం గ ను ర మం దిడుకొ న్న దే వు డు

రీ సరిగరిరిస ॥ సపా , ని̣ రిసని̣ప̣ప̣ా ॥ , ని̣సరిరీ , ప ॥ మనిపమరీ రీగా గరిరీ ॥
చె ల గి శం ఖ చ క్రా ల చే రి దే వు డు

, పని మమపా ॥ నిసా సినిసా ॥ , నిసరిరిస ॥ రీ , గాగరిరీ ॥
క ల వ ర ద హ స్త ము క టి హ స్త పు దే వు డు

, ని̃ని̃ రిససా ॥ రిసనిపా , నీసస ॥ ధనినిసాని ధధమా ॥ పపమరీ , గా గరిసా ॥
మలసీ శ్రీ వ త్సవన ॥ మా లికల దే వుడు

, మపరిస. నిసరిగ ॥ రిసనిపా , నీసస ॥ ధనినిసాని ధధమా ॥ ధనిసనిధమ రీగా గరిసా ॥
మలసీ శ్రీ వ త్సవన మా లికల దే వుడు

(చేరికొల్వరో)

(ఇట్లే మిగిలిన చరణములు)

—[०]—

18

హిందోళరాగం — ఆదితాళం

అదివో అల్లదిహో - హరివాసము । పదివేల శేషుల-పడగల మయము. ॥ పల్లవి ॥

1. అదె వెంకటాచల - మఖిలోన్నతము । అదివో బ్రహ్మాదుల - కపురూపము
అదివో నిత్యనివాస - మఖిల మునులకు । అదె చూడు డదె మ్రొక్కు దానందమయము. ॥ అదివో ॥

2. చెంగట నల్లదివో - శేషాచలము । నింగి నున్న దేవతల - నిజవాసము
ముంగిట నల్లదివో - మూల నున్న ధనము । బంగారు శిఖరాల - బహుబ్రహ్మమయము. ॥ అదివో ॥

3. కైవల్యపదము వెం - కటనగ మదివో । శ్రీ వేంకటపతికి - సిరులైనది
భావింప సకలసం - పదరూప మదివో । పావనములకెల్ల - పావనమయము. ॥ అదివో ॥

[V — 23]

లఘుటీక :

రాగిరేకులో 'శ్రీరాగం' అని ఉన్నది.

[ప] అల్లదిహో = అల్లదివో అను పదమే ప్రథమదర్శనోత్సాహమును సూచించుచు 'వో' ను 'హో' చేసికొన్నది.

2. వింగి మన్న = స్వర్గమువం దుండు.

3. సిరులైనది = ఐశ్వర్యమైనది. వేంకటేశ్వరుని విభూతియంతయు ఇదే అనుట కనుకనే 'సకలసంపదరూపము' అతనికిని మనకును.

[తా. పా. Vol. II పు. 77] [రా. అ. కృ. శర్మ]

2. ముంగిట....ధనము = ఎదుటనే మూలతత్త్వమైన వేంకటేశ్వరుని దివ్యస్వరూపము నిలిచి ఉన్న దనుట. అది మనపాలిటి మూలధనమే. 'నాస్తి పిత్రార్జితం కించిన్న మయా కించి దార్జితమ్ । అస్తి మే హస్తిశైలాగ్రే వస్తు పైతామహం ధనమ్' అను వేదాంతదేశికులవారి 'వైరాగ్యపంచకములోని' శ్లోకం గుర్తుకు వస్తుంది.

ఎన్ని జన్మల తపఃఫలమో। ఎన్ని నోముల పుణ్యఫలమో। అన్నమయ్య శేషాద్రిని దర్శించినాడు. అతనిలో అనంత వాసనారూపమై నిలిచిన భక్తి పరిమళించినది. అనంత శేషగిరి శిఖరములు అనంత ఫణి ఫణాగ్రములై తోచినవి. పాలనురుగులను బోలు పడగలతో ఆదిశేషుడు క్షీరసాగరమే అయినాడు. బ్రహ్మాదిదేవతల కొలువూ సాగినది. మునిజనులకు నిజనివాసమైనది. గిరి సిరులతో మురిసినది. శ్రీనివాసునకు శేషశైలము వైకుంఠమే అయినది. ఈ పెన్నిధిని కన్న అన్నమయ్య ఆనందంతో చిందులు త్రొక్కినాడు. తన్మయత్వముతో పాట పాడినాడు. ఆ పాట గిరిదరులలో ప్రతిధ్వనించినది; గిరిఝురులలో నినదించినది. నేటికీ ఆ పాట శేషభూధర శృంగశ్యామలకోమలకానన సీమలలో వినిపిస్తూనే ఉన్నది. ఆ మూల నున్న ధనము భక్తుల పాలిటి కొంగు బంగారమై కనిపిస్తూనే ఉన్నది. ఆ హరివాసము ఆనందమయమై, బ్రహ్మమయమై, పావనమయమై బంగారు శిఖరాలతో తులతూగుతూనే ఉన్నది.

[కా. శ్రీ.]

హిందోళం — 20 వ మేళజన్యం — ఆది

మూ:— స గ మ ద ని స — స ని ద మ గ స ॥

పల్లవి :—

1. స గ స దా దా ని స ని ద మా , ద | గ ద మ గ సా గా | మా ; ; ; ||
అ ది వో అ ల్ల ది వో | హ రి వా స ము

గ మా దా . నీ సా గ గ స ని సా | ; స గా ని సా | ని ద ని స ని ద మ ద ని ||
ప ది వే ల శే షు ల ప డ గ ల మ య ము

2. స గ స దా దా ని స ని ద మా , ద ! గ ద మ గ సా గ ద | ద మ మ గ గ మా , ||
అ ది వో అ ల్ల ది వో హ రి వా స ము

గ మా దా , నీ సా , గ మ గ స ని సా । ; స గా ని సా | ని ద నీ స ని ద మ ద ని ॥
ప ది వే ల శే షు ల ప డ గ ల మ య ము (అదివో)

చరణము :—

గ మా గ సా గా మా దా మ గ మా । గ మా ని దా దా । ద ని స ని ని ద ద మా ॥
అ దె వెం క టా చ ల మ ఖి లో న్న త ము

గ ద మ గ సా స గ ని గ గ స ని ధ సీ । స మా మ గ గా దా । ద మ మా , ; ; ॥
అ ది వో బ్ర హ్మా దు ల క పు రూ ప ము

గ మా ని దా నీ సా సా గ ని సా । ని సా మ గా గా । గ మ ద మ గ సా , ॥
అ ది వో ని త్య ని వా స మ ఖి ల ము ను ల కు

స గ స స ని నీ , నీ ని స ని ని ద దా , దా । ద ని స ని ద మ మా । గ మ ని ద స ని గ స ॥
అ దె చూ డు డ దె మ్రొ క్కు డా నం ద మ య ము

2\. స గ స స ని నీ , నీ ని స ని ని ద దా , దా । ద ని స ని ద మ మా । గ మ ద ని స గ మ గ ॥
అ దె చూ డు డ దె మ్రొ క్కు డా నం ద మ య ము (అదివో)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[౦]——

19

ఆనంద భైరవి — ఆదితాళం

కంటి శుక్రవారము గడియ లేడింట । అంటి అలమేల్మంగ అండ నుండే స్వామిని. ॥ పల్లవి ॥

1. సొమ్ములన్నీ కడఁబెట్టి సొంపుతో గోణము గట్టి । కమ్మని కదంబము కప్పు పన్నీరు
చెమ్మతోన వేష్టువలు రొమ్ము తల మొల చుట్టి । తుమ్మెదమై చాయతోన నెమ్మదినుండే స్వామిని. ॥ కంటి ॥

2. పచ్చకప్పురమె నూఱి పసిఁడి గిన్నెల నించి । తెచ్చి శిరసాదిగ దిగనలఁది
అచ్చెరపడి చూడ అందరికన్నుల కింపై । నిచ్చమల్లె పూవువలె నిటు తా నుండే స్వామిని ॥ కంటి ॥

3. తట్టుపుసుఁగె కూరిచి† చట్టలు చేరిచి నిప్పు । పట్టి కరఁగించి వెండి పళ్యాల నించి
దట్టముగ మేనునిండ పట్టించి దిద్ది । ఏట్లు ఏటుక మెరియుచుండే విత్తరి స్వామిని. ॥ కంటి ॥

(శేషాచార్యులవారి వ్రాతప్రతి. చూ. అన్న. చరి. పీఠి. పు. 31)

లఘుటీక :

† కూర్చి - కూరిచి అని పాటసౌకర్యార్థం మార్చబడింది.

[ప] గడియ లేడింట = దాదాపు ఉదయం 8 ... కాలమ

1. కరఁబెట్టి = కరగ పెట్టి. సొంపుతో గోణము గట్టి = అందముగా గోచి బిగించి. గోణము = గోచి, a clout (బ్రౌణ్యం). కదంబము = మిశ్రము; సుగంధద్రవ్యాదులతో చేసిన మిశ్రము. "పన్నీటితోఁ గదంబము చేసి పూసిన మృగనాభిపస రాచవగరు దెలుప" [చూ. ఆము. ద్వి. ఆ.) కదంబపొడి = A fragrant powder compounded of various essences. (బ్రౌణ్యం). పెష్టువలు = వలువలు. 'వేష్టి' తమిళంలో ధోవతికి పేరు. రొమ్ము తల మొల చుట్టి = వక్షస్థలమున, శిరస్సున, కటిభాగమున చుట్టి. సువాసనలు చల్లే పన్నీట తడిపిన వలువను స్వామిరొమ్ము, తల, మొలభాగాలలో చుట్టి.

2. శిరసాదిగ దిగనలఁది = తలమొదలుకొని నఖము పర్యంతము. అనగా దట్టముగా శరీరమంతా పూసి యని తా. అచ్చెరపడి = ఆశ్చర్యపడి. నిచ్చమల్లెపూవు = నిత్యమల్లెపూవు. అన్ని కాలాలలో పూసేది. నిత్యమల్లె చెట్టు - flowering all through the year. (బ్రౌణ్యం) నిత్యం వికాసంతో భక్తులకు దర్శనమిచ్చే దేవుడని తా.

3. తట్టుపునుగు = తట్టి యెత్తిన మేలైన పునుగు. యయాతి చరిత్రలోని ఈ ప్రయోగం శ. ర. కారుడు ప్రదర్శించినది. "అలరు కస్తురి వెన్నెలలోకి వెకిండ్లచెంతల వైచిపోయిన తట్టుపునుఁగు." పునుగు = సుగంధద్రవ్యం - పునుగు పిల్లి నుండితీసేది. the gland or bag of musk found in the Civet Cat (బ్రౌణ్యం). చట్టలు = పునుగు చట్టాలు. పళ్యాలు = పళ్లెరములు. బిత్తరిస్వామి = విగవిగ ప్రకాశించే స్వామి.

[తిరుమల వేంకటేశ్వరునకు ప్రతిశుక్రవారం అభిషేకం జరుగుతుంది. ఈ సేవాక్రమం అన్నమయ్యనాటికే ఉన్నట్లు ఈ పాటద్వారా తెలుస్తున్నది. అభిషేకసమయంలో తాళ్లపాకవారు దగ్గరుండి అభిషేకపు పాటలు పాడటం, అభిషేకానంతరం వారికి

ఒక అభిషేకపు పన్నీటి చెంబును తాంబూలచందనాదులను ఇచ్చి సత్కరించడం జరిగే దని, తిరుమజ్జనోత్సవం శాశ్వతంగా జరపడానికి తాళ్లపాకవారే స్వామికి అగ్రహారాలను అర్పించినా రని కీ. శే. ప్రభాకర శాస్త్రిగారు అన్నమాచార్య చరిత్ర పీఠికలో తెలిపినారు.

అది శుక్రవారము. ఏడు గడియల కాలము. సంకీర్తనాచార్యుడు స్వామి సన్నిధిని చేరినాడు. కళలను చిందే అలమేలుమంగావల్లభుని వేంకటేశ్వరుని దర్శించినాడు.

స్వామి తిరువాభరణాలు ప్రక్కకు తీసిపెట్టినారు. తిరుమూర్తికి అందంగా గోచీ బిగించినారు. సుగంధ సౌరభాలను చల్లే పన్నీట తడసిన వలువలను రొమ్ము, తల, మొల-చుట్టినారు. వేంకటరమణుడు తుమ్మెద రెక్కల వంటి వన్నెతో ప్రకాశించినాడు.

నూరిపెట్టిన పచ్చకప్పురం బంగారుగిన్నెల కెత్తి తలమొదలు పాదాలవరకు పొందికగా పూసినారు. నిత్య మల్లెపూవువలె నిలిచిన స్వామి సౌందర్యం ఆశ్చర్యాన్ని కలిగించింది - అందరికన్నులలో వెన్నెలలు నింపినది.

తట్టుపునుగును చట్టాలలో పేర్చి నిప్పుపట్టి కరగించి వెండిపళ్లాలలో నింపినారు. వేంకటపతి తిరుమేన దట్టంగా పట్టించి సొంపుగా దిద్దినారు.

భక్తుల వేడుకకు భగవంతుడు మురిసినాడు. ఆ అలమేలుమంగావల్లభుడు నిగనిగ మెరసినాడు.

[శా. శ్రీ.]

ఆనందభైరవి - 20వ మేళజన్యం - ఆది

మూ:— స గ రి గ మ ప ద ప స - స ని ద ప మ గ రి స ||

పల్లవి :—

గ మా పా , పా పా పా , ని ని ప ప మ | మ గ మా ప ద ద ప | ప మ గ రి పా స ని ||
కం టి శు క్ర వా ర ము గ డి య లే డిం ట

ని సా గా , రి రి గా మా ప ని ని ప | , మ గ మ ప ద ప మ ప మ | మ గ గా రీ స గ రి ని ||
అం టి అ ల మే ల్ మం గ అం డ నుం డే స్వా మి ని (కంటి)

చరణము :—

, మ గ మ పా పా ; ప ని పా ప మ | , మ గ మ ప ద ప మ ప మ | మ గ గా రీ పా స ||
సొ మ్ము ల న్నీ క డ బె ట్టి సొం పు తో గో ణ ముగ ట్టి

, స స గా , రి గా మా ప ద ద ప | , మ గ మ ప ద ప మ ప మ | మ గ గా రీ పా ; ||
క మ్మ ని క దం బ ము క ప్పు ప న్నీ రు

, పా ని పా మా , ప స స సా నీ । , స మ గ రి సా సా । స ని* నీ* సా సా ॥
చె మ్మ తో న వే ష్టు వ లు రొ మ్ము త ల మొ ల జా ట్టి

, ప ను ప సా స ని రి స ని ద పా పా । మ మ గ మ ధ ద ధ మ ప మ । మ గ గా రి స గ రి ని ॥
రు మ్మె ద పై చా య తో వ చె మ్మ ది నుం డే స్వా మిని (కంటి)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

గమనిక :— * గుర్తు కాకలి నిషాదముగా గుర్తించవలెను.

20

మణిరంగురాగం — ఆదితాళం

జయ జయ రామా - సమరవిజయ రామా । భయహర నిజభక్త - పారీణ రామా ॥ పల్లవి ॥

1. జలధి బంధించిన - సౌమిత్రిరామా । సెలవిల్లు విరచిన - సీతారామా
అల సుగ్రీవు నేలిన - అయోధ్యరామా । కలిగి యజ్ఞము గాచే - కౌసల్యరామా. ॥ జయ ॥

2. అరిరావణాంతక - ఆదిత్యకులరామా । గురుమౌనులను గాచే - కోదండరామా
ధర నహల్య పాలిటి - దశరథరామా । హరురాణినుతుల లో-కాభిరామా. ॥ జయ ॥

3. అతిప్రతాపముల మాయామృగాంతక రామా । సుతకుశలవప్రియ - సుగుణరామా
వితతమహిమల శ్రీ - వెంకటాద్రిరామా । మతిలోనఁ బాయని - మనువంశరామా. ॥ జయ ॥

[IX — 11]

లఘుటీక :

రేకులో పేర్కొన్న రాగం 'గుండక్రియ'

1. సెలవిల్లు = సెలసువిల్లు - సెలసుబద్దంతో చేసిన విల్లు. సెలసు - ఒకరకమైనచెట్టు. "పీకకలిగిన తడవిల్లు వెదురు విల్లు సెలసవిల్లును మొదలైన చేఁగవిండ్లు చులకగాఁదీసి". [కాశ. 3 – 43]

2. అరిరావ .... రామా = శత్రువైన రావణాసురుని అంతముచేసిన రాముడు సూర్యవంశమునకు చెందినరాజు. అగస్త్యుడు బోధించిన ఆదిత్య హృదయాన్ని స్మరించిన తర్వాతనే రాముడు రావణుని వధించడం. గురు....రామా = పూజ్యులైన పెద్దలను, మహర్షులను కాపాడే కోదండరాముడు. గురుమౌనుల రక్షణకే రాముడు కోదండపాణి అయి రాక్షససంహారం చేసినది. ధర....రామా = అహల్యకు శాపవిమోచనం కలిగించినది దశరథరాముడే. హరురాణి....రామా = పార్వతీదేవి స్తుతులను పొందిన లోకాభిరాముడు. విష్ణుసహస్రనామ ఫలశ్రుతిలో ఇట్లా చెప్పబడినది :– పార్వత్యువాచ - కేనోపాయేన లఘునా విష్ణోర్నామసహస్రకమ్, పఠ్యతే పండితైర్నిత్యం శ్రోతు మిచ్ఛా మ్యహం ప్రభో।. ఈశ్వర ఉవాచ - శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే, సహస్రనామతత్తుల్యం రామనామ వరాననే।'' రామస్తుతివలననే పార్వతికి సర్వమంగళ అను పేరు ఏర్పడిన దని పెద్దలందురు.

3. అతి....రామా = మాయామృగాకృతితో మారీచుడు సీతారాములను వంచించినాడు. రామబాణం వాని ప్రాణాలను తీసినది. సుత....రామా = సుగుణముల కాలవాలమైన రామచరితనే వాల్మీకి కావ్యంగా వ్రాసినది. రామచంద్రుని సుతులైన కుశలవులు ఈ సుగుణాఢి రామునే గానంచేసినది. మతిలోన....రామా = బుద్ధిలో తొలగక నిలిచినవాడు మన వంశమున జన్మించిన శ్రీరాముడే. శ్రీ వేంకటాద్రిరామా = తిరుమల వేంకటేశ్వరుని సన్నిధిలో శ్రీరాముని ఉత్సవమూర్తి ఉన్నది. అక్కడ యోగనృసింహునికి వలె రాములవారికి ప్రత్యేకంగా ఆలయ మున్నట్లు లేదు. ఈ 'రఘునాథుని' నిత్య దీపారాధనకుగాను విద్యానగర సైన్యాధిపతి అయిన పెరియ ఓబళనాయకర్ రామానాయకర్ అనువారలు కడలూరు గ్రామాన్ని సమర్పించినట్లు శా. శ. 1426 నాటి శాసనం వలన తెలుస్తున్నది. [చూ. Tirupati Devasthanam Epigraphical Report. పు. 57]

[ఏనాడు వాల్మీకికరుణారసహృదయం కరగి రామాయణ కావ్యలహరిగా ప్రవహించిందో ఆనాటినుండి మానవ జాతి రామకథాశ్రవణానంద కందళిత హృదయారవిందాలతో పునీత మైంది. రామకథ తెలియని భారతీయు డుండడు. అన్నమయ్య ద్విపదగా రామయణాన్ని రచించినట్లు చిన్నన్న పేర్కొన్నాడు. ఆలోచనామృతమైన ఈ రామాయణాన్ని పోగొట్టుకున్న దురదృష్టం తెలుగుజాతిది. సంకీర్తనాచార్యుడు రాగంతో అనురాగంతో రామాయణాన్ని గానంచేసినాడట. ఆ గాన మాధుర్యం గంధంగా అయినా మనకు మిగల్లేదు. నేటికి అవి వట్టి శబ్దపంజరాలే. సమరవిజయుడు, భక్తపారీణుడు - అయిన రాముని స్తోత్రం చేసే కీర్తన యిది. వేంకటాద్రిరాముని వితతమహిమలను తెలిపే పాట యిది. మనువంశసుధాంబుధిసోముని ఎన్ని మార్లు పిలిచినా తనివితీరదు. అది కన్నతల్లి కౌసల్యపిలుపు. తండ్రి దశరథుని పిలుపు. అది వసిష్ఠునిపిలుపు. అది కౌశికునిపిలుపు. అది సౌమిత్రిపిలుపు. సీతమ్మ పిలుపు. అది గుహునిపిలుపు. శబరిపిలుపు. జటాయువుపిలుపు. అది పవనపుత్రునిపిలుపు. సుగ్రీవునిపిలుపు. అది విభీషణుని పిలుపు. దశకంఠునిపిలుపు. అది కొన్ని కోట్ల భారతీయులపిలుపు. అది అన్నమయ్య గుండెలోతులలోని పిలుపు.]

సమరవిజయుడైన రాముడు భక్తుల భయమును హరించుటే పరాయణముగా కలిగినవాడు. ఆశ్రితులకు అభయమిచ్చుటలో పారమును ముట్టినవాడు.

అనుజ సౌమిత్రితో కలసి సేతుబంధనం చేసి, లంక ప్రవేశించిన రాముడు సౌమిత్రిరాముడు. శివధనుర్భంగం చేసి సీతను పెండ్లాడి, సీతారాముడైనాడు. వాలిని శిక్షించి, సుగ్రీవుని రక్షించిన వాడు అయోధ్యరాముడు. పదు నారేండ్లు కూడ నిండనినాడే కౌశికునియాగాన్ని కాపాడినవాడు కౌసల్యారాముడు. లోకవిద్రావణుడైన రావణుని పరిమార్చినది రవికులరాముడే. అసురులను హతమార్చి, గురుమౌనులను కాపాడిన వీరరసావతారుడు కోదండరాముడే.

శాపహతయైన అహల్యపాలిటి వరం దశరథరాముడు. లోకమాత పార్వతి స్తోత్రాలచేత రాముడు లోకాభిరాముడై నాడు. మాయాపియైన మారీచుని హతమార్చిన వాడు ('మాయ' అనే మృగాన్ని అంతంచేయగల పరమాత్ముడు) శ్రీరామచంద్రుడే. కుశలవులను కన్నతండ్రి సుగుణాభిరాముడు కాక మరేమి? ఆ కవలలు కన్నతండ్రి అయిన రాముని గుణములనే గానంచేసినారు. మన హృదయమందిరాలలో నిలిచింది మనువంశసుధాంబుధి సోముడైన రాముడే. ఆ రాముడు ఎవ్వడైనా, ఎక్కడివాడైనా, శ్రీ వేంకటాద్రిరాముడు కావలసిందే. వితతమహిమలను వెదజల్లే శ్రీ వేంకటేశ్వరునకు అభిన్న స్వరూపుడే. [కా. శ్రీ.]

మణిరంగు — 22 వ మేళజన్యం — ఆది

మూ:— స రి మ ప ని స — స ని ప మ గ రి స ॥

పల్లవి :—

; ప పా మ గ రి స రి ప మ గ రి సా । ; ని సా రీ పా । ని రీ స ని పా పా ॥
జ య జ య రా మా స మ ర వి జ య రా మా

; ని సా రి రీ రి గా గ రి రీ ౯ । రి మ పా నీ పా । మా ప ని ప మ గ రి స ॥
భ య హ ర ని జ భ క్త పా రీ ణ రా మా

2. రిమ ,, । రి మ పా , ని స ని పా । మా ప ని ప మ గ రి స ॥
,, పా రీ ణ రా మా

3. రిమ ,, | రి మ ధ ని సా , రి ని స | పా , ని మ ధ మ గ రి స ||
,, పా రి ణ రా మా

4. రిమ ,, | రి మ ధ ని స రి స ని స ని | ధ ని ప మ ః మ గ రి గ స ||
,, పా రి ణ రా మా

రిమ

చరణము :—

; రి మ రి మ పా పా ; నీ మా | ; ప నీ పా ధ | మా ; మ ని ప గా ||
జ ల ధి బం ధిం చి న సౌ మి త్రి రా మా

రి రి మా ప ని మా , ధ గా రి స గ రి స | ని ధ ని సా రి స | రి , గ రి , గ రి ; ||
సె ల వి ల్లు వి ర చి న సీ తా రా మా

; రి మ రి మ పా పా నీ ని మ పా | ; ధ ని స ని ధ మ | పా నీ సా ; ||
అ ల సు గ్రీ వు నే లి న అ యో ధ్య రా మా

; ధ రి స సా ని రి స ని పా పా | ని స రి స ని ధ ధ మ | స ని ని ధ మ గ రి స || రి మ
క లి గి యు జ్ఞ ము గా చే కొ స ల్యా రా మా

(ఇట్లే మిగిలిన చరణములు)

21

నీలాంబరిరాగం — ఆదితాళం

దీనుఁడ నేను - దేవుఁడవు నీవు । నీ నిజమహిమే - నెరపుటగాక. ॥ పల్లవి ॥

1. మతి జనన మెరుఁగ - మరణం బెరుఁగను । ఇతవుగ నిను నిఁక - నెరిగేనా
క్షితిఁ బుట్టించిన - శ్రీపతివి నీవే । తతి నాపై దయ - దలఁతువు గాక. ॥ దీనుఁడ ॥

2. తలఁచఁ బాప మని - తలఁచఁ బుణ్య మని । తలఁపున ఇఁక నినుఁ దలఁచేనా
అలరిన నాలో - అంతర్యామివి । కలుష మెడయ ననుఁ గాతువుగాక. ॥ దీనుఁడ ॥

3. తడవ నా హేయము - తడవ నా మలినము । తడయక నీమేలుఁ - దడవేనా
విడువలేని శ్రీ - వేంకటవిభుఁడవు । కడదాఁక నిఁకఁ - గాతువు గాక. ॥ దీనుఁడ ॥

[IX — 185]

లఘుటీక :

రేకులో పేర్కొన్న రాగం 'శుద్ధవసంతం'

[ప] దేవుఁడవు = ఈ విశ్వసంసారముతో ఆటలాడువాఁడవు. నెరపుట = వ్యాపింపఁజేయుట. 'నెరపుదు గాక' అనియే ఇతరచరణములతో సరిపోలు పాఠము గావచ్చును.

1. మతిన్ = బుద్ధిలో. ఇతవు = హితము. తతిన్ = సమయమువచ్చినప్పుడు.

2. అలరిన = ఎప్పుడును ప్రకాశించెడి. కలుష మెడయన్ = పాపముతొలగునట్లు.

3 తడవన్ = స్మరింపను. హేయము = అశుద్ధము. నీమేలు = నీగొప్పతనము లేదా నీవు చేయగల యుపకారము. విడువలేవి = నన్ను నీవుగాని, నిన్ను నేనుగాని విడువ లేమని తా. కడదాక = ముక్తి లభించువరకు.

[తా. పా. Vol. II పు. 101] [రా. అ. కృ. శర్మ]

["సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణంవ్రజ, అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః॥ [భగవద్గీత అధ్యా. 18 శ్లో. 66] ఈ భగవద్గీతాశ్లోకమును విశిష్టాద్వైతులు చరమ శ్లోకం అంటారు. నమ్మాళ్వారు వ్రాసిన తిరువాయిమొళ్ళికి దీర్ఘశరణాగతి అని కూడ పేరు. 'సిద్ధాంతప్రతిపాదనలో, భక్తిభావఉద్బోధనలో శరణాగతిని వివరించి ప్రోత్సహించుటలో అన్నమయ్యరచనలు తిరువాయిమొళ్ళిని తలపిస్తా యని' విజ్ఞుల అభిప్రాయం.

అన్నమయ్యహృదయగతమైన శరణాగతి తత్త్వమే ఈ పాటలో ప్రతిబింబిస్తున్నది. అన్నమయ్య జీవితమే ఒక దీర్ఘ శరణాగతి. శరణాగతిలో ప్రధానమైన అంశం భక్తి. ఇవి రెండు దశలు. ఈ సన్నివేశంలో ప్రథమదశ దాటింది. అహంకారం పూర్తిగా తొలగింది. ఇక రెండవ దశ. ఇందు జీవునిప్రమేయం లేదు. అసహాయత్వం, దీనస్వభావం ఏర్పడినవి. పరవస్తు అన్వేషణలో జీవుడు కోరే దేమీ లేదు - భగవత్ప్రసాదకాంక్ష తప్ప. పరమవైష్ణవ భక్తుడైన అన్నమాచార్యుడు తన హృదయకిన్నెరను మీటుతూ పాడిన పాట యిది.]

నేను దీనుడను. నీవు దేవుడవు. సత్యమైన నీమహిమనే నేను వ్యాపింప చేస్తాను. నేను చావు పుట్టువులను గురించి ఏమాత్రం తెలియని అవివేకిని. నిన్ను తెలుసుకొనుట ఎట్లు? ఈ భూమిలో నన్ను పుట్టించినావు. సమయము వచ్చినప్పుడు నామీద దయతలచుము. అది చాలు! ఇది పాపము, ఇది పుణ్యము అని కూడ తలపులేని అజ్ఞానిని. నిన్ను తలచుట ఎట్లు? నాలో నిత్యం ప్రకాశించే అంతర్యామివి. నాపాపం నశించేటట్లు కాపాడు. ఇది అశుద్ధము, ఇది మలినము అనే స్మరణే లేని నేను నీగొప్పతనాన్ని స్మరించుట ఎట్లు? నిన్ను నేను విడువలేను. నన్ను నీవూ విడువలేవు. ముక్తిలభించేవరకు ఈ జీవుని కాపాడే బాధ్యత నీదే.

[శా. శ్రీ.]

నీలాంబరి — 29 వ మేళజన్యం — ఆది

మూ:— స రి గ మ ప ని ని స - స ని ప మ గ రి గ సా ॥

పల్లవి :—

1. ; , పా న సా స రి గా మా ; । ; , గ మ ప పా । పా ప ప మ గ మా ॥
   దీ ను డ నే ను దే వు డ వు నీ వు

   ; , గ మ ప పా ప ని నీ సా ; । : స నీ ప పా । ప ప మ గ రి గ మ గ మ ॥
   నీ ని జ మ హి మే నా ర ఘు ట గా క

2. గా స స గ స స ని స రి గ మ గ మా ; । ; , గ మ ప పా । ప మ ద ప మ గ మా ॥
దీ నుడ నే ను దే వుడ వు నీ వు

; , గ మ ప పా ప ని నీ సా ; । ; స రి స ని ప పా । ప ప మ గ రి గ మ గ మ ॥
నీ ని జ మ హిమే నె ర వుట గా క

3. గా స స గ స స ని స రి గ మ పా మ మ । ; , గ మ ప పా । ప ని ప ని పా మ మా ॥
దీ నుడ నే ను దే వుడ వు నీ వు

; , గ మ ప పా ప ని నీ సా ; । ; స రి స ని ప పా । ప ప మ గ రి గ మ గ మ ॥ గా స
నీ ని జ మ హిమే నె ర వుట గా క (దీనుడ)

చరణము:—

1. ; గ మా ప పా పా పా ప ద ద ప । మా ప సి ని పా , । ప మ ద ప మ గ మా ॥
మ తి జ న న మె రు గ ము ర ణం బె రు గ ను

; గ మా ప మ గ రి పా మ గా సా । ; స పా సా , । మ పా గ మా ; ॥
యి త వు గ ని ను నిం క సె రి వ

ప పా మ గ మ ప ని నీ సాఁ సా । ; సాఁ , స సా । స ని ద ని సా ని స ని ॥
పు లి బ ట్టిం చి న శ్రీ ప తి వి ని వే

, ప గ మా పా ; పా స ద ద ప పా । ; మ పా మ గా । గ రి పా ప మ మా ; ॥
త ల తా పై ద య ద ల తు వు గా క

2. ; గ మా ప దా నీ* స ద దా ని* ప ప । ; మ పా మ గా । రి గ మ ప మ గ రి గ ॥ గా స
త ల తా పై ద య ద ల తు వు గా క

(ఇట్లే మిగిలిన చరణములు)

——[ ]——

గమనిక :— * గుర్తు కైశికి నిషాదముగా గుర్తించవలెను.

22

రేవతిరాగం — ఆదితాళం

నానాటి బదుకు నాఁటకము । కానక కన్నది కైవల్యము. ॥ పల్లవి ॥

1. పుట్టుటయు నిజము పోవుటయు నిజము । నట్టనడిమి పని నాఁటకము
యెట్టనెదుటఁ గల దీ ప్రపంచము । కట్టఁ గడపటిది కైవల్యము ॥ నానాటి ॥

2. కుడిచే దన్నము కోక చుట్టెడిది । నడుమంత్రపు పని నాఁటకము
వొడి గట్టుకొనిన వుభయకర్మములు । గడి దాఁటినపుడె కైవల్యము. ॥ నానాటి ॥

3. తెగదు పాపము తీరదు పుణ్యము । నగినగి కాలము నాటకము
యెగువనె శ్రీవేంకటేశ్వరుఁ డేలిక । గగనము మీఁదిది కైవల్యము. ॥ నానాటి ॥

[IX — 287]

లఘుటీక :

రేకులో పేర్కొన్న రాగం 'ముఖారి'

[వ] బదుకు = బ్రతుకు, బ్రదుకు - జీవనము. కానకకన్నది = లేకలేక పొందినది. కైవల్యము = మోక్షము.

1. నట్టనడిమిపని = జననమరణాలమధ్య సాగే జీవయాత్ర.
2. కుడుచు = భుజించు. నేటి సభ్యవ్యవహారంలో ఈ శబ్దం అర్థవిపరిణామాన్ని పొందింది. కోక = వస్త్రసామాన్యము. నేడు స్త్రీలు ధరించే వలువకే పేరు. నడుమంత్రపుపని - నడుము + అంతరము - రెండూసమానార్థకాలే. మధ్యకాలమున వచ్చినది. అంటే భార్య, బిడ్డలు మొదలైన సంసారపు తగులము. వొడిఁగట్టుకొనిన వుభయకర్మములు = ప్రారబ్ధ - సంచిత కర్మలు - పుణ్యపాపములు. ఇవి ప్రాక్తనములు; ప్రయత్నించి పొందినవి. గడిదాఁటినపుడె = ఆ కర్మములు రెండు ఎల్లలు దాటినప్పుడే, వానిని అధిగమించగలిగినప్పుడే కైవల్యము — 'పుణ్యపాపే విధూయ' అను ఉపనిషద్వాక్యమే ప్రమాణం.
3. నగినగి = "వగీనగీ" అనే తద్ధర్మార్థకరూపాలు. కావచ్చు నవి పూజ్యులు అనంతకృష్ణశర్మగారు సూచించిరి. కాలం నవ్వుతూ నవ్వుతూ సాగిపోతుం దని. అంతా నవ్వులాటనాటక మని. ఎగువనె = ఏడుకొండలపైన. దిగువ అంటే ఇహలోక మని ఎగువ అంటే పరలోక మని లోకవ్యవహారం.

[జీవితమంతా నాటకమని ప్రపంచ తత్త్వవేత్తలందరు భావించినదే. అన్నమయ్య ఒక మహాతత్త్వవేత్త. 'చక్కఁదెర నాటకము సంసారము,' 'వరి సంసారము సంతలకూటమి.... మఱుంగు విధమే మాపటికి' అని మాటిమాటికి జీవితంయొక్క అశాశ్వతత్వాన్ని తెలిపినవాడే. ఈ అన్నమునిభావాన్నే పెదతిరుమలయ్య తన వైరాగ్యవచనమాలికాగీతాలలో 'సర్వేశ్వరా యవధారు జగంబు నీనాటకశాల' [వై. వ. సం. 30] అని చక్కని రూపణం చేసి నిరూపించినాడు.

లౌకికజీవితం సత్యం కాదు - అది నాటకం. అలౌకికమైన పరతత్త్వాన్ని పొందడమే కైవల్యం - అది సత్యం. ఈ పాటలో అన్నమయ్య ప్రబోధించిన తత్త్వ మిది.]

మనం నిత్యా సాగించే జీవయాత్ర నాటకం. కోరి సాధించేది కైవల్యం. జనన మరణాలు సత్యాలు. వీని మధ్య సాగేదంతా నాటకం. ప్రత్యక్షంగా మనకు కనిపించేది ప్రపంచం. దీనిని అధిగమించి సాధించేది కైవల్యం. తినేది అన్నం; కట్టుకొనేది బట్ట; నడుమంత్రంగా నడిచే వ్యవహారమంతా నాటకం. ప్రారబ్ధ సంచితాలు ఉభయకర్మలు. ఇవి మనం ప్రయత్నించి ఒడిగట్టుకొన్న పుణ్యపాపాలు. ఇవి తొలగినప్పుడే కైవల్యం. పాపం తెగేది కాదు; పుణ్యం తీరేది కాదు. మనం చూస్తూ ఉండగానే మన కళ్ళ ఎదుటనే కాలం నవ్వుతూ దొర్లి పోతుంది. అందుకే మనం దిగువ ఏమీ సాధించలేము. సాధించేది సాధించవలసింది ఎగువనే. అక్కడ ప్రభువు వేంకటేశ్వరుడు. అతడే కైవల్యప్రదాత. [కా. శ్రీ.]

రేవతి — 14 వ మేళజన్యం — ఆది

మూ:— స రి మ ప ని సా — సా ని ప మ రి స ॥

పల్లవి :—

; రి మా రీ , సా సా సా రి స | ని ప ని సా రి రీ | రీ ; ; ; ॥
నా నా టి బ దు కు నా ట క ము

; రి మా మ మా , మ పా , ప పా | ; మ పా నీ , | సా , ని ప మ రి స ॥
కా న క క న్నది కై వ ల్య ము

2. స్ రి మ ధ మ రీ , పా పా పా రి స । ని ధ ని పా రి గా । మ ధ మ మ రి రీ ; ॥
నా నా టి బ దు కు నా ట క ము

; రి గా మ గా , రి మ పా , ధ పా । ; మ ధ నీ నీ , । సా , ని ధ మ రి స ॥ స్
కా న క క న్న ది కై వ ల్య ము

చరణము:—

; ని పా ధ స్ పా పా పా ; । ; ని పా రి రీ । రీ మ ధ మ మ రి రీ ॥
పు ట్టు ట యు ని జ ము పో వు ట యు ని జ ము

; రి గా మ గా పా ; పా , ని ని పా , । , మ మ పా ని నీ । సా , ని ధ మ రి స ॥
న ట్ట న డి మి ప ని నా ట క ము

2. స్ ని పా ధ స్ పా పా పా ; । ; ని పా రి రీ । రీ మ ధ మ మ రి రీ ॥
పు ట్టు ట యు ని జ ము పో వు ట యు ని జ ము

; రి గా మ గా పా ; పా , ని ని పా , । , మ మ పా ని నీ । నీ స ని ధ ని స ని పా ; ॥
న ట్ట న డి మి ప ని నా ట క ము

; ని స్ ద నీ స్ స్ స్ రి స । నీ నీ స ; । ని స్రి మ మ రి రీ సా ॥
ఎ ట్టు వాడు ట గ ల దీ ప్రపం చ ము

; స రీ ని సా పా నీ దమ పా , । ; మ ద ని స రి స । స ని ని ద ద మ మ రి ॥ రి స
గ ట్టు గ డ వ టి ది దై ర ల్యా ము

(శాశాటి)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

23

శుద్ధధన్యాసిరాగం — ఆదితాళం

భావములోనా - బాహ్యమునందును । గోవింద గోవింద యని - కొలువవో మనసా ॥ పల్లవి ॥

1. హరి యవతారములే - యఖిలదేవతలు । హరిలోనివే బ్రహ్మాండంబులు
హరినామములే - అన్ని మంత్రములు । హరి హరి హరి హరి యనవో మనసా. ॥ భావ ॥

2. విష్ణుని మహిమలే - విహిత కర్మములు । విష్ణుని పొగడెడి - వేదంబులు
విష్ణు డొక్కడే - విశ్వాంతరాత్ముడు । విష్ణువు విష్ణు వని - వెదకవో మనసా. ॥ భావ ॥

3. అచ్యుతుఁ డితడే - ఆదియు నంత్యము । అచ్యుతుఁడే - యసురాంతకుఁడు
అచ్యుతుఁడు శ్రీ వెంకటాద్రి మీఁద నిదె । అచ్యుత యచ్యుత శరణనవో మనసా. ॥ భావ ॥

[IX — 272]

లఘుటీక :

రేకులో పేర్కొన్న రాగం 'దేసాళి'

[ప] భావము = హృదయము; అంతరంగము. బాహ్యము = వెలుపలిది; బహిరంగం. కొలువవో = సేవించవో.

1. 'బ్రహ్మాండము' 'బ్రహ్మాండంబులు' అని పాట సౌకర్యార్థం మార్పు.

2. విహితకర్మములు = వేదాదులలో విధింపబడిన నిత్యనైమిత్తికాది సర్వకర్మములు. 'వేదములు' 'వేదంబులు' అని పాటకోసం మార్పు. 'విష్ణువిష్ణువని' ముద్రితప్రతిలోని పాఠం. 'విష్ణువు విష్ణు వని' మార్పు.

['జీవ మతిసూక్ష్మము, చిత్తము చంచలము' అని నమ్మి నడచిన భక్తుడు అన్నమాచార్యుడు; 'నటనల భ్రమయకు నామనసా' అని చిత్తచాంచల్యాన్ని అరికట్టుకోవాలని ప్రయత్నించినాడు. 'నట్టనడుమనే నరహరినామము గుట్టున దలచవో మనసా' - అని హరినామస్మరణతోనే జీవయాత్ర సాగించిన హరిభక్తుడు అన్నమయ్య. ఇది అన్నమయ్య మానసబోధ.]

మనస్సు అంతరంగం. మాట బహిరంగం. ఒకటి భావం, మరొకటి బాహ్యం. మనసు, మాట, చేష్ట ఏకముఖంగా సాగినప్పుడే త్రికరణ శుద్ధి. ఓ మనసా। గోవిందుని త్రికరణశుద్ధితో సేవించు.

హరినామస్మరణం సకలపాపహరం. దేవతలందరూ హరిఅవతారాలే. బ్రహ్మాండాలన్నీ దామోదరుని ఉదరంలోనివే. హరినామాలే సకల మంత్రాలు. ఓ మనసా। హరిని స్మరించు.

విష్ణువు విశ్వవ్యాపకుడు. విష్ణుమహిమల నభివర్ణించేవే విహితకార్యాలు. విష్ణువును పొగిడేవే వేదాలు. విశ్వాంతరాత్ముడైనవాడు విష్ణువు ఒక్కడే. ఓ మనసా। విష్ణువును వెదకు.

అచ్యుతుడు చ్యుతి లేనివాడు. ఆద్యంతాలలో స్థిరంగా భాసించేవాడు. అసురులను అంతం చేసినవాడు అచ్యుతుడే. శ్రీ వేంకటగిరి శిఖరాలలో వెలసిన దీతడే. ఓ మనసా। అచ్యుతునే శరణు వేడు. [కా. శ్రీ.]

శుద్ధధన్యాసి - 20 వ మేళజన్యం - ఆది

మూ:.. స గ మ ప ని స - స ని ప మ గ స ||

పల్లవి:—

1. ; ని సా ని పా మ గ ధ మ గ మ గ స । ; ని సా ధ మా । పా నీ ధ మ పా ॥
భా వ ము లో న భా వ్యము నం దు ను

; గ మా ధ పా ; ని సా- స సా । ; స గా ని సా । ని పా ; ని ప మ గా గ మ ॥
గో విం ద గో విం ద యని కొలు వ వో మ న

2. ధని ని గ స ని పా . గ మ ధ ని ధ మ ధ మ గ స । ; ని సా ధ మా । పా , ని స ని ప మ పా ॥
పా, భా వ ము లో న భా వ్యము నం దు ను

; గ మా ధ పా నీ సా సా సా । ; స గా ని సా । ని పా ; ని ధ మ గా గ మ ॥ ధ ని
గో విం ద గో విం ద యని కొలు వ వో మ న సా (భావము)

చరణము :—

; గ మా మ మా మా , మ ధ మ గా । ; గ మా ప గా । మ ని ప మ గ సా సా ॥
హ రి యన తా ర క ము లే అ ఖి ల దే వ త లు

; గ మా గా ప స ని గ స ని స సా । ; ని పా గ మా । ధ ని ని సా ని పా ॥
హ రి లో ని వే బ్ర హ్మాం డం బులు

; గ మా పా ప ని స ని ప నీ సా । ; స గా ని సా । స స ని పా ని సా ॥
హ రి నా మ ము లే అ న్నిమం త్ర ములు

; స గా ని సా , ధ నీ మ పా । ; మ పా గ పా । మ గ సా గ మ ధ ని । స గ
హ రి హ రి హ రి హ రి హ రి యన వో మ న సా (భావము)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

24

మధ్యమావతిరాగం — ఆదితాళం

ఉయ్యాలా బాలు నూఁచెదరు కడు । నొయ్య నొయ్య నొయ్యనుచు. ॥ పల్లవి ॥

1. బాలయవ్వనలు పసిడివుయ్యాల । బాలునివద్ద పాడేరు
లాలి లాలి లాలి లాలెమ్మ[1] । లాలి లాలి లాలి లాలనుచు ॥ ఉయ్యా ॥

2. తమ్మిరేకుఁ గనుఁదమ్ముల నవ్వుల । పమ్మఁజూపులఁ బాడేరు
కొమ్మలు మట్టెలగునుకుల నడపుల । ధిమ్మి ధిమ్మి ధిమ్మి[2] ధిమ్మనుచు. ॥ ఉయ్యా ॥

3. చల్లఁజూపుల జవరాండ్లు రే । పల్లెబాలునిఁ బాడేరు
బల్లిదు వేంకటపతిఁ జేరి యందెలు । ఘల్లు ఘల్లు ఘల్లు[3] ఘల్లనుచు. ॥ ఉయ్యా ॥

[XII — 245]

రేకులో పేర్కొన్న రాగం 'శంకరాభరణం'

[వ] 'ఉయ్యాలా' దీర్ఘం సంగీతానికి అనుకూలంగా వచ్చి చేరిందే.

1. బాలయవ్వనలు = తొలిప్రాయపుజవ్వనలు. పసిడివుయ్యాలబాలుడు = బంగరుతూగుటుయ్యేలలో పడుకొన్నబాలుడు.

2. పమ్మ ... = కమ్ముకొను, ఆవరించు. కొమ్మలు = స్త్రీలు. గుమకు = కొద్దిగాపరుగెత్తునట్లు నడచుట; 'gentle run' అని బ్రౌణ్యం - అటువంటి నడకలతో.

3. చల్లు(జూపులజవరాండ్లు = చూపులను చల్లే వయసుగత్తెలు. బల్లిదు = బల్లిదుడు - బలశాలి,

1. 'మొల్ల' తొలగించడం; 2. ధిమ్మి 3. ఘల్లు అను శబ్దాలు అధికంగ చేర్చడం పాట సౌకర్యార్థమే.

బాలకృష్ణుని పసిడిఉయ్యాలలో ఉంచి, యౌవనవతులు లాలిపాటలు పాడినారు. ఉయ్యాల ఆరోహణ అవరోహణ క్రమాలతో సాగింది. వారిపాట ఉయ్యాలవలె సాగింది. ఉయ్యాల పాటవలె సాగింది. అన్నమయ్య ఉయ్యాలలోని బాలుని వదలి ఉయ్యాల నూచే గొల్లభామలపైన దృష్టి నిలిపినాడు. ఆ భామలు కాముబాణాలు - వారికన్నులు విచ్చినతామరలు. ఆ ఎలజవ్వనల నవ్వులు చూపులతో దోబూచులాడినవి. వారి చూపులు మనసిజసుమ శరములను మించినవి. వారి నడకల కులుకులకు కాలిమట్టెల రవళులు చిలికినవి. అవి పాటలకు తాళగతులను కూర్చినవి. ఆ వయసుగత్తెలు వాలుచూపులతో ఒయ్యారాలు ఒలకబోస్తూ కాలి అందెలు ఘల్లు ఘల్లు మనగా వేంకటపతిని చేరి పాడినారు.

[కా. శ్రీ.]

మధ్యమావతి – 22 వ మేళజన్యం — ఆది

ఆ:— స రి మ ప ని స̇ – స̇ ని ప మ రి స ॥

పల్లవి:—

ని̣ స రీ మ రి రి స స మ రి సా ని̣ ని̣ ప̣ । ని̣ స రి మ రి రి ప మ । మ ని ప ప మ మ రి స ॥
ఉ య్యా లా ళా లనూ చె ద రు క డు నొ య్య నొ య్య నొ య్యనుచు

చరణము:—

రి మ మ మా ప మ రి స రి మ మ మ ప పా ప । ప ని స̇ ని ని ప పా , ని । మ ప పా ; పా ॥
ళా ల య వ్వ న లు వ సి డి తొ య్యాల ళా లు ని వ ద్ద పా డే రు

మ ప మ ప ని ప ని స̇ ని స̇ రి̇ నీ , సా̇ । స̇ రి̇ ని ని స̇ ప ప ని । మ మ ప ప మ మ రి స
లా లి లా లి లా లి లా తె మ్మ లా లి లా లి లా లి లా లనుచు

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

25

కమాన్‌రాగం — ఆదితాళం

ఉగ్గువెట్టరే - వోయమ్మా చె । య్యొగ్గీ నిదె శిశు వోయమ్మా ॥ పల్లవి ॥

1. కడుపులోని లోకమ్ములఁ గదలీ । నొడలూఁచకురే - వోయమ్మా
తొడికెడి సరుగనఁ - దొలఁగఁదీయరే । వుడికెడి పాలివి - వోయమ్మా ॥ ఉగ్గు ॥

2. చప్పలు వట్టుక - సన్నపు బాలుని । నుప్పర మెత్తకు - రోయమ్మా
అప్పుడె సకలము - నదిమీ నోరనె । వొప్పదు తియ్యరె - వోయమ్మా. ॥ ఉగ్గు ॥

3. తొయ్యలు లిటు చేతుల నలఁగించక । పుయ్యల విడరే - వోయమ్మా
కొయ్యమాటలను - కొండల తిమ్మని । నొయ్యన తిట్టకు - రోరమ్మా. ॥ ఉగ్గు ॥

[XII — 97]

లఘుటీక :

రేకులో పేర్కొన్న రాగం 'భైరవి'

[చె] చెయ్యొగ్గి నిదె - చెయ్యి ఒగ్గి నిదె — చేయి చాచెడి నిదె, చేయి అగ్గుట.

1. ఒడలు = దేహం. తొడికెకి ...పాలివి = అర్థం స్పష్టం కాలేదు. తొడికెడు = తాకెడి - పట్టెడి. తొడుకు స. క్రి. కాబోలు. సరుగన = సరగన = శీఘ్రముగ. వేడిపాలను తాకి మీద ఒలకబోసుకొంటాడని, బాలుని శీఘ్రముగా తొలగ తీయుమని హెచ్చరికకాబోలు.

2. చప్పులు = జబ్బలు. ఉప్పరము = ఆకాశం. సకలము = సర్వం; సృష్టియంతటిని.

3. కొయ్యమాటలు = తేలికమాటలు; దుబారామాటలనుట.

ఇది ఒక కన్నతల్లి ఉత్కంఠ. ఇది ఒక భక్తుని తపన. ఈ పాటలో యశోదే అన్నమయ్యగా, అన్నమయ్యే యశోదగా కనిపిస్తారు. వాత్సల్యం రసం అయినా కాకపోయినా రసానుభూతిని కలిగించే ఈ పాటలో వాత్సల్యం రసస్థాయినే అందుకొన్నది,

గోపభామినులు యశోదాకిశోరుని వదలి క్షణమైనా నిలువలేరు. ఆ బాలుని తలచి, తల లూచి, అనిర్వచనీయమైన అనుభూతినే పొందినారు. కాని ఏమిటో? వారికి తీరని అసంతృప్తి. పరమాత్మని దర్శించి తరించలేని జీవాత్మల పరితాపం వారిది. పరబ్రహ్మను భావించి అనుభవించలేని ఆవేదన వారిది.

భామలు బాలుని చేరినారు. పరిసరములు గమనించకయే పరవశించి రసలోలుపలైనారు. బాలుని బొమ్మవలె ఆడించినారు. బొంగరంవలె త్రిప్పినారు. యశోద సరుగున చేరి, వారిని వారించింది. చిన్నిచేతులు

సాచే చిన్ని శిశువుకు ఉగ్గుపెట్టు మన్నది. ఆ ఒయ్యారిభామలు బాలుని చేతులలోనికి తీసుకొని కదపసాగినారు. 'అయ్యో! కడుపులోని లోకాలు కదలిపోతాయి. జాగ్రత్త!' అని యశోద వారిని హెచ్చరించింది. వేడిపాలను ఎక్కడ తన బాలుడు తాకి ఒలకపోసుకొంటాడో అని బాలుని తొలగదీయు డని వాపోయింది. కాంతలు బాలుని బుబ్బలు పట్టుకొని పైకెత్తి బంతులాడ సాగినారు. 'మీరు వానిని పైకెత్తితే బాలుడు సృష్టినంతా చప్పరించి వేస్తాడు సుమా'! అన్నది ఆ తల్లి. మగువలు ముద్దుకృష్ణుని నలపసాగినారు. కన్నతల్లిసహానం చచ్చిపోయింది. 'ఎందుకమ్మా, చిన్ని బాలుని అంతగా నలపడం; ఉయ్యాలలో ఉంచండి' అని మందలించింది. వారేవో దుబారాగ మాట్లాడినారు బాలునిగురించి. 'నా బాలు డంటే ఎవ రనుకొన్నారే? సాక్షాత్తు ఏడుకొండలవాడే! మీకొయ్య మాటలు మాని వచ్చిన దారిన వెళ్ళండి' అని కసరి పంపింది.

భక్తుని హృదయం విచిత్రమైంది. బాలుడంటూనే పరతత్త్వాన్ని బోధించినాడు.

[కా. శ్రీ.]

కమాస్ — 28 వ మేళజన్యం — ఆది

మూ:— స మ గ మ ప ద ని స - స ని ద ప మ గ రి స ||

పల్లవి :—

గా మ పా ప ద ప మ గ రి గ మా మ గ | మా ద ప ద స ని ద | ద ప ప మ మా గా మా ||

ఉ గ్గ బె ట్ట రే వో య మ్మా చె య్యొగ్గీ ని దె శి శు వో య మ్మా (ఉగ్గుపెట్టరే)

చరణము ;—

గ మ ప పా ప ద ప మ గ రి గ మ మ మా | గ మ ద ప ద స ని ద | ద ప మ గ మా ; ॥
క డు పు లో ని లో క మ్మా లు గ ద లీ నో డ లా చ కు రే వో య మ్మా

గ మ ద ప ద ని స స స మ గ రి స స సా | ప ప ద ప ద ని స రి స | స ని ని ద ద ప మ గ గ
తో డి కో డి స రు గ న దో ల గ దీ య రే వు డి కో డి పా లి వి వో య మ్మా (ఉగ్గుపెట్టరే)

(ఇట్లే మిగిలిన చరణములు)

—[౯]—

26

కురంజిరాగం — ఆదితాళం

ముద్దుగారే యశోద ముంగిటి ముత్యము వీఁడు । తిద్దరాని మహిమల దేవకీ సుతుఁడు. ॥ పల్లవి ॥

1. అంత నింత గొల్లెతల అరచేతి మాణికము । పంతమాడే కంసునిపాలి వజ్రము
కాంతుల మూఁడు లోకాల గరుడపచ్చఁబూస । చెంతల మాలో నున్న చిన్ని కృష్ణుడు. ॥ ముద్దు ॥

2. రతికేళి రుక్మిణికి రంగుమోవి పగడము । మితి గోవర్ధనపు గోమేధికము
సతమై శంఖచక్రాల సందుల వైడూర్యము । గతియై మమ్ముఁ గాచేటి కమలాక్షుఁడు. ॥ ముద్దు ॥

3. కాళింగుని తలలపైఁ గప్పిన పుష్యరాగము । యేలేటి శ్రీవేంకటాద్రి యింద్రనీలము
పాలజలనిధిలోనఁ బాయని దివ్యరత్నము । బాలునివలెఁ దిరిగీఁ బద్మనాభుఁడు. ॥ ముద్దు ॥

[IX — 288]

అనుటీక :

† రేకులో పేర్కొన్న రాగం 'సాళంగనాట'

[ప] ముంగిటిముత్యము = యశోదమ్మముందర ముద్దుల మూటకట్టుతూ తిరిగే గోపాల బాలుడు ముత్యమువలె ఉన్నాడని తా.
తిద్దరాని మహిమలు = వంకలు పెట్టుటకు వీలులేని మహిమలు.

1. అరచేతిమాణికము = అందుబాటులో ఉన్నవాడనుటకు. నల్లనయ్య గొల్లభామల ఇండ్ల చల్లమీగడలు తిని పెరిగినవాడే.
2. సతమై = శాశ్వతమై.
3. ఏలేటి శ్రీ వేంకటాద్రి = శ్రీ వేంకటశైలంలో నిలిచి సకలచరాచరసృష్టిని ఏలేటివాడు. వేంకటేశ్వరుడే. ఈ పాటలో నవరత్నాలప్రసక్తి ఉన్నది – ముత్యం, మాణిక్యం, వజ్రం, పచ్చ, పగడం, గోమేధికం, వైడూర్యం, పుష్యరాగం, ఇంద్రనీలం. మాణిక్యం = పద్మరాగం, కెంపు. గరుడపచ్చబూస = మరకతం. పగడం = ప్రవాళం.

రత్నాలగుణాలన్నీ రాశిపోసి రాజీవాక్షుని అన్నమయ్య అనంతభావనాబలంతో ఉల్లేఖించిన పాట ఇది.

కృష్ణుడు దేవకీదేవి కన్నబిడ్డే కాదు, యశోద కన్నబిడ్డ కూడ. గోపాలుడు ఇద్దరు తల్లుల ముద్దుబిడ్డడు. అందుకే ఒకరికి ముంగిటముత్యమై, మరొకరికి తిద్దరాని మహిమలవాడైనాడు.

కృష్ణుడు – గొల్లభామలకు అరచేతి మాణిక్యము. అందరికీ అందుబాటులో ఉండేవాడు. కంసునిపాలిటి వజ్రము – దుష్టశిక్షకుడు. గరుడుని ఎక్కి సకలలోకాలు సంచరించే సర్వాంతర్యామి – గరుడపచ్చపూస.

మాచెంత మాలోనే ఉన్నవాడు చిన్నికృష్ణుడు. ముఖానికి మోవి ప్రధానం; ఇది రతికేళి విషయం. అందుకే రుక్మిణికి రంగుమోవి పవడమైనాడు. గోవర్ధనగిరిధారి జగద్రక్షకుడు. జగత్పతి గోమేధికం కావడంలో ఆశ్చర్యం లేదు. ఇరు కేల శంఖచక్రాలు ధరించినాడు; వానిమధ్య వైడూర్య కాంతులతో ప్రకాశించే దేవుడు వైడూర్యమే. తనకరుణాకటాక్షాలతో సకలప్రాణికోటిని కాపాడే స్వామి కమలాక్షుడే.

కాళియుని పడగలపై చిందులు త్రొక్కిన చతుర నటమూర్తి పుష్యరాగమే. శ్రీ వేంకటాద్రి వెలసిన వేంకటేశ్వరుడు ఘనశ్యాముడు ఇంద్రనీలం కాక మరేమి? పాలకడలిలో పవ్వళించిన శేషశాయి రత్నమే; రత్నాకరంలో పుట్టని దివ్యరత్నం. బ్రహ్మదేవుని కన్నతండ్రి పద్మనాభుడు బాలునివలె పారాడినాడు. [శా. శ్రీ.]

కురంజి - 29 వ మేళజన్యం - ఆది

మూ :— ని స రి గ మ ప ద – ద ప మ గ రి స ని ॥

పల్లవి :—

, గా గ గా మ గ గ రి మ గ రి స పా సా । ; ని స రి గ రి సా । స ని రి స స ని నీ ॥
ము ద్దు గా రే య శో ద ముం గి టి ము త్యా ము వీ డు

, నీ స రీ రీ , రి గా గ రి గా । , మ ద ప ప ద మ గ । గ రి రి స ని స రీ ॥
తి ద్ద రాని మహి మ ల దే వ కీ సు తు డు (ముద్దుగారే)

చరణము :—

1. , రి మ గ రి స సా సా ని స రీ , గ రి స సా సా । ; ని స రీ గ రి సా । స ని రి స స ని నీ ॥
అం త నిం త గొ ల్లె త ల అ రచే తి మా ణి క ము

, స ని స రీ రీ , రీ గ గ రి గా | , మ ద ధ ప ప మ గ | గ రి మ గ రి స సా ; ॥
వం తమాడే కంసుని పా లి వ జ్ర ము

, పా ధ ని ధ మ గ మ రి గ మ పా పా | , రి గ రి గా మ ద ధ | ధ గ ప మ మ గ గా ॥
కాంతు ల మూ డు లో కా ల గ రు డ ప చ్చ బూ స

, గా గ గా రి గ గ మ గ రి సా , పా | , ని స రీ రి గ | స రీ , రి గ స రి ॥
చెం త ల మా లో ను న్న చిన్నికృష్ణు డు

2. , గా గ గా రి గ గ మ గ రి సా , సా | , ని స రీ గ ధ మ | రీ ; రి గ స రి ॥
చెం త ల మా లో ను న్న చి న్నికృష్ణు డు

3. , గా గ గా గా మ గ ధ ని గ రి రీ | , రి గ రి గ మ ద ధ | మ గ ధ మ గ రి సా ॥ రి
చెం త ల మా లో ను న్న చి న్ని కృ ష్ణు డు (ముద్దుగారే)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[०]——

27

యదుకులకాంభోజి – ఆదితాళం

కొలని దోఁపరికి గొబ్బిళ్ళో యదు । కుల స్వామికి గొబ్బిళ్ళో. ॥ పల్లవి ॥

1. కొండ గొడుగుగా గోవులఁ గాచిన । కొండుక శిశువుకు గొబ్బిళ్ళో
దుండగంపు దైత్యుల కెల్లను తల । గుండు గండనికి గొబ్బిళ్ళో. ॥ కొలని ॥

2. పాప విధుల శిశుపాలుని తిట్టుల । కోపగానికిని గొబ్బిళ్ళో
యేపునఁ గంసుని యిడుమలఁ బెట్టిన । గోపబాలునికి గొబ్బిళ్ళో. ॥ కొలని ॥

3. దండివైరులను తఱిమిన దనుజుల । గుండె దిగులునకు గొబ్బిళ్ళో
వెండిఁ బైఁడి యగు వేంకటగిరిపై । కొండలయ్యకును గొబ్బిళ్ళో. ॥ కొలని ॥

[XII — 98.]

లఘుటీక :

రేకులో పేర్కొన్న రాగం 'దేసాళం'.

"గొబ్బి గోపి శబ్ద భవ మనియు గొబ్బినృత్యము గోపికల రాసక్రీడవంటి దనియు కొందఱు పండితుల తలంపు. అది ఉత్తరహిందూదేశమున రాజాస్థానాది ప్రదేశములలోఁ బ్రచారమున నున్న గర్బనృత్యమువంటిదనియు, గర్బశబ్దభవమే గొబ్బి యనియుఁ

గొందటి తలంపు. ఆ రెండింట నేదైనను నది ప్రిప్రాయమైన మండలాకారనృత్యమే. తదనుకూలమైన గీతప్రబంధ విశేషమే. గొబ్బి పదము. ఈ గొబ్బి పదము క్రీ. శ. 15వ శతా. నాటికే ఆంధ్రదేశమునఁ బ్రచారమున నుండిన దనుటకు తాళ్లపాక అన్నమాచార్యులు రచించిన గొబ్బి పదమే తార్కాణ. యక్షగానము లందును దీనికిఁ దగు ప్రసక్తి గలదు....ఇది గొబ్బి పాట యనియు వ్యవహృత మైనది." [యస్వీ జోగారావు - ఆంధ్ర యక్షగానవాఙ్మయ చరిత్ర. పు. 280]

పాల్కురికి సోమనాథుడు కూడ ఈ గొబ్బిపదాన్ని పేర్కొన్నాడు. "....వివాళి - పదములు వాలేశుపదములు గొబ్బి పదములు ...[పండి. పు. 513] ఈ 'గొబ్బిపదం' నిబంధపదంగా తాళ్లపాకవారి సంకీర్తనలక్షణంలో పేర్కొనబడింది. [చిన తిరుమలయ్య సం. ల. వ. 50 - 51.]

[ప] కొలనిదోఁపరి = కొలని దొంగ - కొలనిలో జలకాలాడే గోపికల వలువల నపహరించినవాడు. కాత్యాయనీవ్రతం పేరుతో కొలనులో నగ్నంగా జలకాలాడే గోపికల వలువలతోపాటు వారిసిగ్గులనుకూడ అపహరించి, ముక్తిమార్గంలో నడిపించినవాడు ఈ కొలనిదొంగ. యదుకులస్వామి = 'యదుకులముస్వామికిని' అని ముద్రితప్రతిలోని పాఠం. 'యదుకులస్వామికి' అని పాట సౌకర్యార్థం మార్పు.

1. కొండ....శిశువు = గోవర్ధనపర్వతాన్ని కొనవ్రేల ఎత్తి గోవులను గోపాలురను కాపాడిన బాలకృష్ణుడు. ఇంద్రయాగం మాన్పించినా డనే కోపంతో ఇంద్రుడు కుంభవృష్టిని కురిపించగా, గోవర్ధనాన్ని కొనవ్రేలితో ఎత్తి గొడుగుగా పట్టి రేపల్లెలోని ఆబాలగోపాలాన్ని కాపాడినవాడు ఈ కొండుకశిశువు. కొండుక - కొండొక - శిశువు = చిన్న శిశువు. తలగుండుగండదు = తలకోయుఖూరుడు. తలగొండుగండ. క॥ తలెగొండు. త॥ తలెగొళ్ - తలతీయుట. [సూర్య.ని.]

2. పాప....కోపగానికిని = పాపకార్యాలలో ఆసక్తుడై తన్ను దూషించిన శిశుపాలుని కోపగించినవాడు. మేనత్త సాత్వతి కిచ్చిన మాటమేరకు శిశుపాలుని శతాపరాధములు మన్నించి మితిమీరిన వానిని తన చక్రాయుధమునకు బలిచేసినవాడు ఈ కోపగాడు. యేపున....బాలునికి = బాలఘాతకుడు, శిశుహంత అయిన తన మేనమామ కంసుని అంతులేని మానసిక వ్యధకు గురిచేసి సంహరించినవాడు ఈ గోపబాలుడు.

3. వెండిఁ బైడి యగు వెంకటగిరిపై = రజతాచలం, మేరుశైలం రెండూ వెంకటగిరే అనుట. కొండలయ్య = కొండలలో నెలకొన్న వేంకటేశ్వరుడు.

ఈ గొబ్బిళ్ళపాట యదుకులతిలకుని నాయకునిగా చేసి, కన్నెపిల్లలు పాడినది. గోపికలు తమ ఊహాలలో ఉయ్యాల లూగిన వీరశృంగారమూర్తి అయిన వంశీమోహనుని పారవశ్యంతో గానంచేసినారు. అన్నమయ్య ఆ గోపికలలో గోపికయై ఆడినాడు; పాడినాడు.

కృష్ణుడు కొలనిదొంగ. జలకాలాడే గోపికల వలువలను అపహరించినవాడు. గోవర్ధనగిరిని ఎత్తి, గొడుగుగా పట్టి గోవులను, గోపాలురను కాపాడినవాడు. దుండగులైన దైత్యుల తలలు తరిగిన దిట్ట. పాపి అయిన శిశుపాలుని తల త్రుంచినవాడు. కంసుని మానసిక చిత్రవధకు గురిచేసి చంపినవాడు. దుర్మార్గులై విర్రవీగిన రాక్షసుల గుండెలకు దిగులైనవాడు. మేరురజత శైలాలు రెండూ అయిన వేంకటశైలంలో కాపురమై నిలచినవాడు.

ఈ పల్లవాంగనల గొబ్బిపదం మన హృదయాలనే పల్లవింపచేస్తుంది.

[కా. శ్రీ.]

యదుకుల కాంభోజి — 28వ మేళజన్యం — ఆది

మూ:— స రి మా గ మ ప ద సా - స ని ద ప మ గ రి గ రి స ॥

వల్లవి:—

ప ద సి సా ద ద ప పా ద ప మ గ గా , రి స రి ప మ గ రి మ గ | రి స సా సా ; ॥
కొ ల ని దో ప రి కి గొ బ్బి ళ్లో య దు కు ల స్వా మి కి గొ బ్బి ళ్లో (కొలని)

చరణము :—

స రి మ మ మ మ మా గ మ ప ప పా ప ప |
కొం డ గొ డు గు గా గో వు ల గా చి న
మ ప ద ద ద ద ద మ | పా దా సా ; ॥
కొం డు క శి శు వు కు గొ బ్బి ళ్లో

మ గ ప దా సి రి మ గ రి స సి సి మ మ |
దుం డ గం పు దై త్యు ల కె ల్ల ను త ల
ప ద సి ద పా , ప మ గ | పా రి మ ప దా ॥
గుం డు గం డ ని కి గొ బ్బి ళ్లో (కొలని)

(ఇట్లే మిగిలిన చరణములు)

28

అఠాణరాగం — ఆదితాళం

కులుకక నడవరో - కొమ్మలాలా । జలజల ‡ రాలీని - జాజులు మాయమ్మకు. ॥ పల్లవి ॥

1. ఒయ్యనే మేను గదలీ - నొ౦ప్పుగా నడవరో । గయ్యాళి శ్రీపాదతాఁకు - కాంతలాలా
పయ్యెద చెఱఁగు జారీ - భారపుగుబ్బలమీఁద । అయ్యో చెమరించె మాయమ్మకు నెన్నుదురు. ॥ కులుక ॥

2. చల్లెడి గందవొడి మై-జారీ నిలువరో । పల్లకి వట్టిన ముద్దు - బణఁతులాల
మొల్లమైన కుందనపు - ముత్యాలకుచ్చు లదర । గల్లనుచుఁ గంకణాలు - గదలీ మాయమ్మకు. ॥ కులుక ॥

3. జమళిముత్యాల తోడి - చమ్మాళిగ లిడరో । రమణికి మణుల నారతు లెత్తరో
అమరించి కౌఁగిట - నలమేలుమంగ నిదె । సమకూడె వేంకటేశ్వరుఁడు మాయమ్మకు. ॥ కులుక ॥

[XII — 73]

లఘుటీక :

రాగిరేకులో సూచింపబడిన రాగం 'దేసాళం'

‡ జలజలన - 'న' పాటసౌకర్యార్థం తొలగింపబడింది.

[ప] కొమ్మ = స్త్రీ. జాజులు = జాజి పూలు.

1. గయ్యాళి = ధిక్కరించి మాట్లాడే స్వభావం గల స్త్రీ. శ్రీపాదతాఁకుకాంతలు = లక్ష్మీదేవి పాదాలు తాకే అధికారం గల ఆడవాళ్లు; పాదదాసీ లని తా. తమిళంలో 'శ్రీపాదతాంగి' అవగా శ్రీపాదాలను ధరించే లేక మోసేవాడు (Vahanam bearer). భగవంతుని వాహనాలను మోసే జనానికి ఈ పేరు ఉన్నది అని ఈయుణ్ణి గోపాలకృష్ణమాచార్యులవారు తెలిపినారు.

2. గందవొడి = గందపొడి; కొన్ని సుగంధద్రవ్యాలు కలిపి చేసిన పొడి. మిశ్రము. స్త్రీలు దీనిని పావటలో చల్లుకొంటారు.

3. జమళి = జంట. 'జమల' అని కూడ రూపం. 'యమళ' శబ్దభవం. చమ్మాళిగలు = సమ్మాళిగలు; పాదరక్షలు. సంబాళిగలుయొక్క రూపాంతరము. పావలకు - "అట్టిటు తొడిగిన యంఘ్రుల రత్నంపు సమ్మాళిగలు సారె జాఱుచుండ" (సంబాళిగలు అను పాఠాంతరము) కళా. ద్వి. ఆ. [శ. ర.]

["వేంకటేశ్వరస్వామి పెండ్లితిరునాళ్ల మన యన్నమాచార్యుడే తొలుత వెలయించినవాఁడుగాఁ దోచుచున్నాఁడు. అగమ శాస్త్రమున వివాహోత్సవము చేయుచున్న మాన్యుడే కన్యాదాతగా వర్తిల్లనగు నని కలదట". శ్రీపాదరేణు మాహాత్మ్యంలో — "శ్రీ లలరంగ మంగ మును శ్రీహరి కెన్నఁడు దారవోయుచోఁ దాళులపాక యన్నమయ దాఁ గడిగెఁ బదముల్ ...." అని ఉన్నది. శకుంతలాపరిణయకృత్యవతరణికలో — "మఱియు నమ్మహాదేవుఁడు మదీయమాతామహవంశశిఖారత్నంబగు నన్నమాచార్యునకు జామాతురుం డనిపించుకొని, భవదీయ సంకీర్తనంబు లాలించిన కర్ణంబుల నితర సంకీర్తనంబు లాలించ నని ప్రతిజ్ఞ గావించె నట." (చూ. అన్న. చరిత్ర పీఠిక పు. 116 - 117). వేంకటేశ్వరుని అల్లునిగా పొందిన అన్నమయ్య నిజముగా ధన్యుడు. అలమేలుమంగ

అన్నమయ్యకమ్మలవెలుగు. తన ఒడలి బడలికలు తీర్చి కడుపార ప్రసాదాన్నములు పెట్టి హృదయంలో గానకవితాసుధారసధారలు కురిపించిన అమృతమయి అలమేలుమంగను అన్నముడు మరచు టెట్లు? అన్నమయ్య ప్రధానంగా అలమేలుమంగాంబాభక్తుడు. తాళ్లపాక వంశీయులకు 'అలమేలు బలువేలుపై యుండు' నట. అలమేలుమంగ...ను వాక్ప్రసూనాలతో అర్చించి ఈ భక్తుడు శతకమాలికను సమర్పించినాడు.

ఈ పాటలో అన్నమయ్య అలమేలుమంగను నవవధువుగా సింగారించి, పల్లకిలో కల్యాణవేదికకు తరలించినట్లు భావించవచ్చును.

క్రొత్త పెళ్లికూతురు పల్లకిలో కూర్చున్నది. కుసుమకోమలి కూర్చున్న పల్లకిని బిరుసుబోయీలు మోయుటను ఈ మృదు హృదయుడు సహింపలేకపోయినాడు కాబోలు! పల్లకీ మోతకు ముద్దు పణతులను నియోగించినాడు. వాళ్లు మంగమ్మపాదదాసీలు. పల్లకి కల్యాణవేదికవైపు సాగింది. పల్లకీపట్టిన మిసిమిగత్తెలు విసవిస నడచినారు. పల్లకీ కుదింపులకు కలిమిజవరాలు కంపించిపోయినది. ఆమె నెరులు చెదరినవి - విరులు జలజల రాలినవి. రాలిన జాజులను చూచిన అన్నమయ్యశరీరమే జలదరించినది. అమదమరాళగమనలను హెచ్చరించినాడు. ఓ కొమ్మలాల! గయ్యాళులాల! కులుకక నడవండి. మాచిన్నితల్లి మేను కదలీని, పయ్యెదచెరగు జారీని, భారపుగుబ్బలు బయటపడీని నుదురు చెమరించీని.' మదవతులు ముందుకు కదలినారు. ఆ గజగమనలకు గమనవిలాసాలు తప్పలేదు; పల్లకీకుదింపులూ తగ్గలేదు. అన్నమయ్య వాళ్లను నిలిపినాడు. మృదువుగా మందలించినాడు. 'ఓ ముద్దుగుమ్మలారా। కొంచెం

నెమ్మదిగా నడవండే. అటు చూడండి నా బంగారు తల్లి పాపటలో చల్లిన గంధపొడి శరీరమంతా జారింది. ధరించిన ముద్దుల ముత్యాల కుచ్చు లదరినవి; కంకణాలు కదలి కిసలయపాణి ఎంత కందిపోయిందో!' అ భామలు ముసిముసి నగవులతో ముందుకు సాగినారు. పల్లకి కల్యాణ వేదిక చేరింది. అందాలభామ అందలం దిగినది. అన్నమయ్య అందలమే ఎక్కినాడు. ఈ కన్యాదాత ఆరాటం చెప్పనలవికాదు. ఇందిరా సుందరాంగికి ముత్యాల పావుకోళ్ల పెట్టరో; రమణికి మణుల నారతు లెత్తరో - అని చెలికత్తెలను పురమాయించినాడు.

అలమేలుమంగా శ్రీనివాసుల కల్యాణం అంగరంగవైభవంగా జరిపించినాడు. శేషగిరీశ్వరుని కాళ్ళు కడిగి, కన్యాదానం చేసినాడు. వేంకటశైలవల్లభుడు మంగమ్మను బిగికౌగిట చేర్చినాడు. ఈ మహాభక్తునికన్నులు ఆనందంతో ఆర్ద్రమైనవి.

[కా. శ్రీ.]

అఠాణా — 29-వ మేళజన్యం - ఆదితాళం

మూ:-- స రి మ ప ని స - స ని దా ప మ ప గా మ రి స ||

పల్లవి :—

1. ; ధపా గమా పా పా పా పా | ; పా ; పా | పా , ద ద నీ ధ ॥
కు లు క క న డ వ రో కొ మ్మ లా లా

; మ పా రి సా సా , స ని దా దా | ; ధ దా ని స ని | రి స ని ధ ని ధ ని ని ||
జ ల జ ల రా లి ని జా జా లు మా య

2. ధ మ ప పా గ మా పా పా పా పా | ; పా ; పా | ధ ద నీ ; రి స ||
మ్రుకు కు లు క క న డ వ రో కొ మ్మ లా లా

ని ధ మ పా రి సా స రి మ రి స ని ద దా | ; ధ దా ని స ని | రి స ని ధ ని ధ ని ని ||
జ ల జ ల రా లి ని జా జా లు మా య

3. ధ మ ధ పా గ మా పా పా పా పా | ; పా ; పా | ధ ద ధ ద నీ ద ని సా ని స రి స ||
మ్రుకు కు లు క క న డ వ రో కొ మ్మ లా లా

ని ప మ పా రి సా స రి మ రి స ని ద దా | ; ప దా ని సా | రి గ రి సా రి స ని ధ ని ని || ధ మ
జ ల జ ల రా లి ని జా జు లు మా య మ్రుకు (కులుకక)

చరణము :—

1. ; దా , ద దా దా , ద ద ద దా |; పా దా నీ | ; ని రీ స ని పా ||
ఒ య్యానే పే ను గ ద లీ నొ వ్వ గా న డ వ రో

; ని స ని పా ధ మ పా , ని ధ మ రీ , మ స రీ , | , స రీ , సు పా | ధ ద పా , ద ద నీ , ప పా ॥
గ య్యాళి శ్రీ పా ద తా కు కాం త లా లా

; మ పా ద పా స స సా సా సా | ; రి షూ రి సా | సా స ని రి స దా ॥
ప య్యెద చె ర గు జా రీ భా ర పు గు బ్బల మీ ద

; ప దా ని దా ద నీ సా ; సా | ; ని స రీ , గ సా , రి | స ని పా ని ప ని ని ॥
అ య్యో చె మ రిం చె మా య మ్మ కు నె న్న

2. పమ ప దా ని దా ద నీ సా ; సా | ; ని స రీ గ రి సా రి స | ని ప ప ద నీ స ని దా ని ద ॥ పా ద ప
దురు అ య్యో చె మ రిం చె మా య మ్మ కు నె న్న దు రు (కులుకక)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

29

తిలంగ్ రాగం - రూపకతాళం

ఏమొకొ చిగురుటధరమున - యెడనెడఁ గస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన - పత్రిక కాదుగదా. ॥ పల్లవి ॥

1. కలికి చకోరాక్షికిఁ గడకన్నులు కెంపై తోఁచిన
చెలువం బిప్పుడి దేమో - చింతింపరె చెలులు
నలువునఁ బ్రాణేశ్వరుపై - నాఁటిన యా కొనచూపులు
నిలువునఁ బెరుకఁగ నంటిన - నెత్తురు కాదు గదా. ॥ ఏమొకొ ॥

2. పడఁతికి చనుఁగవ మెఱుఁగులు - పైపై పయ్యెదవెలుపల
కడు మించిన విధ మేమో - కనుఁగొనరే చెలులు
ఉడుగని వేడుకతోఁ బ్రియుఁ డొత్తిన నఖశశిరేఖలు
వెడలఁగ వేసనికాలపు - వెన్నెల కాదు గదా. ॥ ఏమొకొ ॥

3. ముద్దియ చెక్కుల కెలఁకుల - ముత్యపు జల్లుల చేర్పుల
వొద్దికలాగు లివేమో - వూహించరె చెలులు
గద్దరి తిరువేంకటపతి - [1]కామినివదనాంబుజమున
అద్దిన సురతపుఁజెమటల - అందము కాదు గదా ॥ ఏమొకొ ॥

[XII — 82]

లఘుటీక :

రేకులో పేర్కొన్న రాగం 'నాదరామక్రియ'.

[1] పతి - కౌఁగిటి యధరామృతముల అద్దిన సురతపువేళల అందము....' సా.రే. పాఠం.

[ప] చిగురుటధరమున = చివురువలె ఎర్రనైన మృదువైన పెదవియందు.

1. కలికి = మనోజ్ఞమైన స్త్రీ. చకోరాక్షి – చకోరముకన్నులవంటి కన్నులు కలది. 'చకోరమంటే గజ్జిలం. దీని కళ్ళు ఎర్రగా ఉంటాయి. రాత్రిపూటే వీనికి సంచారం. ఈ విషయాన్ని నాకు తెలిపినవారు శ్రీరాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు. వారికి కీ. శే. కట్టమంచి రామలింగారెడ్డిగారు తెలిపినా రట। కెంపై - ఎర్రనై ; చెలువము = సౌందర్యం. వలువునన్ - అందంగా, సమర్థవంతంగా.

2. ఉడుగని = తగ్గని, తక్కువకాని. నఖశశిరేఖలు = రతిసమయంలో కుచములపై నఖక్షతాలు ఏర్పడడం ప్రసిద్ధం. గోటి నొక్కులు శశిరేఖలను పోలిన వనుట. నఖశశిరేఖ లనడం చక్కని రూపణ.

3. ముత్యపు జల్లుల చేర్పులు = ముత్యాల జాలరులతో కూడిన ఆభరణ విశేషం కాబోలు. ఆడవాళ్ళు చెంపలపై వ్రేలాడుతుండేటట్లు వేసుకొనే 'జాంకీల' వంటివి. ఒద్దికలాగులు = అనుకూలమైన విధాలు; గద్దరి = గద్దరి - దిట్టతనము గల. ఏమొకొ....కాదుగదా = రాత్రి నాయికానాయకులకు సమాగమ మైనది. ప్రియుడు ప్రియురాలి అధరాలలో దంతక్షతాలు చేసినాడు కాబోలు ఆ కసికాట్లలో కస్తురి కప్పినది. (ఆ కస్తురి తాంబూలంలోనిది కాబోలు) ఎర్రని మృదువైన పెదవి – అక్కడక్కడ అంటిన కస్తురి – అది భామ విభునికి వ్రాసిన ప్రేమలేఖవలె ఉన్నది. తాటాకుమీద మషీపంకంతో (సిరావంటిది) లేఖలు వ్రాయడం పరిపాటే. ఇది రాత్రి ప్రేయసీప్రియులమధ్య జరిగిన ఒడంబడికలో భామిని భర్తకు వ్రాసి యిచ్చిన ఆమోద పత్రమైనా కావచ్చు. కలికి....కాదు గదా = కలికి కనుగొనల ఎర్రసెరలు సౌందర్యరేఖలేకాదు, అదృష్టరేఖలు కూడ. ఆ కనుగొనల ఎర్రదనాన్ని గూర్చి ఆలోచించి, హేతువును తెలుసుకోవలసిన అవసరం ఏర్పడింది. ఒడుపుగా ప్రాణేశ్వరుపైన నాటిన తన కడగంటి చూపులను నిలువుగా లాగినందువల్ల అంటిన నెత్తు రట. చెలువకనుగొనల అరుణిమకు కారణం తెలిసినది. వడతికి .... కాదుగదా ! ఆ యౌవనవతి బిగిచనుగవకాంతులు పైటచెరగును దాటినవి. ప్రణయపు ప్రొద్దులలో వేడుకకు కొదువ లేదు. క్షణక్షణానికి అతిశయమే. ప్రియుడు పడతిగురుకుచములపై నఖక్షతములను చేసినాడు. అవి గోటినొక్కుల నెలవంకలు. ఇక వికాసమునకు అటంకము లెక్కడివి. అవి వెన్నెలలను వెద జల్లినవి. అది మామూలు వెన్నెలైన సుఖములేదు. అందుకే వేసవి కాలపువెన్నెలైనది. ముద్దియ .... కాదు గదా = ఈ ముగ్ధ చెక్కుటద్దాలలో చెమటబిందువులు వ్యాపించినవి. అవి చెంపలకిరువైపుల వేసుకొన్న ముత్యాల జాలరుల వంటి ఆభరణాలై తోచినవి. అవి సురతపు వేళల చెమట బిందువులు, తిరువేంకటపతి కౌగిట బిగించి, కామిని వదనాంబుజమున అందంగా అద్దినవి.

అన్నమయ్య కవిత, గానం దేశమంతటా వెన్నెలవలె వ్యాపించినది. సాళ్వనరసింగుడు ఈ భక్తుని తన కొలువున కాహ్వానించినాడు. 'అంగజగురునిమీద వలినవంబైన శృంగారయుత పదశ్రేణి' పాడించినాడు. "చెలులార వేంకటశిఖరి నాయకుని, కలికిఁ గడగంటఁ గనుపట్టు నెఱుపుచెలువ మేగతి నుండెఁ జెప్పరే" యనిన, "వలపునఁ బ్రాణేశునాటిన చూపు, విలుపునఁ బెఱుక నూనిన శోణితంబు తలపోయఁ గాదు గదా" యన్న పదము, పలుమారుఁ బాడించి పాడించి, చొక్కి, తల యూచి, "యిదిః కవిత్వం" అని మెచ్చినాడు. అంతటితో ఆగక, గర్వాంధుడైన రాజు 'వేంకటపతిమీద నుడువు పదములరీతి నాపై నొక్క పదము చెప్పుమా' అన్నాడు. వెంటనే అన్నమయ్య 'హరీ హరీ' అని చెవులు మూసికొని, "హరిముకుందునిఁ గొనియాడు నాజిహ్వ వినుఁ గొనియాడంగ నేరదని 'నీవు వద్దు నీ కొలువు వద్దని' సభానిష్క్రమణం చేసినాడు. రాజధిక్కారమును సహింపని రాయడు అన్నమయ్యను పట్టి, మూరు రాయరగండ సంకెల వేసి, చెరసాలలో త్రోయించినాడు. 'అధిపులు క్రూరఫణిస్వభావులు.' తర్వాత ఆ హరిభక్తుడు పాటపాడినంతనే సంకెళ్ళు తెగి పడినట్లు, రాయలు పశ్చాత్తాపంతో అన్నమాచార్యుని శరణు వేడి, అనుగ్రహింపబడినట్లు చిన్నన్న వ్రాసిన అన్నమాచార్య చరిత్రలో కలదు. (అన్న. చరిత్ర. పు. 36-37.)

ఈ పదం చుట్టూ ఇంత కథ అల్లుకొని ఉన్నది. ఈ పాటలోని భావ సౌందర్యానికి ముగ్ధుడు కాని సాహిత్యరసికు డుండడు. ఈ పదంలో పచ్చిశృంగారం ఉందని పెదవి విరిచేవాళ్ళ నేమనగలం. "వేంకట శైలవల్లభుని రతిక్రీడారహస్యములై .... తాళ్ళపాక యన్నయవచో నూత్నక్రియల్ చెన్నగుఁ' [చూ. సం. ౧. పు. 12.] అను చిన తిరుమలయ్య వాక్యమే వారికి సమాధానం కాగలదు.

అప్పుడే కేళికామందిరము వెడలి వచ్చిన నాయికను చెలికత్తెలు పట్టుకొని పరియాచకాలాడుట పదవస్తువు. ఆ నాయిక కనుగొనల అరుణిమ, పయ్యెదచెరగు దాటిన చనుగవ మెరుగులు, చెక్కిళ్ళ జారిన 'ముత్యాల జాలరుల

వంటి చెమట బిందువులు - వీనిని చెలులు చింతించి, కనుగొని, ఊహించి, తెలుసుకొనవలసిన అవసరం ఏర్పడినది. ఛామచిగురుటధరం మీద నిండిన కస్తురికి కారణాలు వెదికితే మిగిలినవన్నీ స్పష్టంగా బోధపడేవే.

ఆ పల్లవాధర అధరం మీద అక్కడక్కడ కస్తురి నిండినది. అది ఛామ తన విభునకు వ్రాసిన పత్రిక యట. కలికి కనుగొనలు ఎరవారినవి. అవి పింత అందాన్ని సంతరించుకొన్నవి. సతి పతిపై నాటిన కొనచూపులను నిలువుగ పెరికినప్పుడు అంటిన నెత్తురట. పడతికి చనుగవమెరుగులు పయ్యెదచెరగు మించి వ్యాపించినవి. వేడుకతో ప్రియుడు తనమగువచనుగవపై ఒత్తిన నఖశశిరేఖలు వెదజల్లిన వేసవికాలపు వెన్నెలట. ఆ ముద్దియచెంపల కిరువైపుల ముత్యాలజాలరుల ఆభరణాలు అమరినవి. అవి తిరువేంకటపతి కామినిని కౌగిట చేర్చి అద్దిన సురతపువేళల చెమటల అందమట. [శా. శ్రీ.]

తిలంగ్ - 29 వ మేళజన్యం - రూపకం

మూ:— స గ మ ప ని సే - సే ని* ప మ గ స ॥

పల్లవి:—

1. పా స్ని గ స్ని పా గ మా ॥ ప ని ని ప మ గ ప మ మ గా గా ॥ ; గ మా గ పా స గ స్ని ॥ సా , గా , మా పా ; ॥

ఏ మొ కొ చి గు రు ట ధ ర ము న యె డ నె డ క స్తు రి నిం డె ను

; గమా ధనీ, ధనీ ; నీ నీ ని ధ మ గ మా పా ॥ ; , గా మ పా మ ప ని స ॥ నీ సా స ని ని ప ప మ గ మ ॥
భా మి ని వి భు న కు వ్రా సి న ప త్రి క కా , దు గ దా (ఏమొకో)

చరణము :—

; ప పా మ గ మా పా ; ॥ ని ప ప మ గా మా , మ గా ॥ పా మా నీ పా ; ప స ॥ నీ గ స సా ని. ప ని ధ ప మ మా మా ॥
క లి కి చ కో రా క్షి కి క డ క న్నులు కెం పై తో చి న

; గ మా పా ని మ ప నీ ॥ నీ నీ నీ స ని ధా పా ని ప మ గ ॥ ; గ మ స గ గ స ని ప పా ॥ ; మ ని ని ప ప మ మ గ గా ॥
చె లు వం బి ప్పుడి దే మో చిం తిం ప రె చె లు లు

; ప పా మ గ మా పా , ని ॥ మ ధ ని స నీ నీ సా ; ॥ ; ప నీ స గా గా ; ॥ గా గా మా ప మ మా గా సా ॥
న లు వు న ప్రా ణే శ్వరు పై నా టి న యీ కొ . న చూ పు లు

; ధ నీ స రి గ రి స ని రి స ॥ ని ధ పా ధ ని ప మ ప మ గా మా ॥ ; గ మా గ సా గా మా ॥ ధ గ గ స స ని ని ధ ప మ గ మ ॥
ని లు వు న పె రు క గ నం టి న నె త్తు రు కా దు గ దా
(ఏమొకో)

గమనిక :- * గుర్తు కైశికి నిషాదముగా గుర్తించవలెను. గుర్తు చతుశ్రుతి రిషభముగా గుర్తించవలెను.

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

30

కర్ణాటకదేవ గాంధారిరాగం — ఖండచాపుతాళం

పలుకుతేనెల తల్లి పవళించెను । కలికితనముల విభుని గలసినది గాన ॥ పల్లవి ॥

1. నిగనిగని మోముపై నెఱులు గెలఁకుఁ జెదర । పగలైన దాఁకఁ జెలి పవళించెను
తెగని పరిణతులతో తెల్లవారినదాఁక । జగదేకపతిమనసు జట్టిగొనెఁగాన. ॥ పలుకు ॥

2. కొంగు జారిన మెఱుఁగు గుబ్బలొలయఁగఁ దరుణి । బంగారుమేడపైఁ బవళించెను
చెంగలువ కనుఁగొనల సింగారములు దొలఁక । అంగజ గురునితోడ నలసినదిగాన. ॥ పలుకు ॥

3. మురిపెంపు నటనతో ముత్యాల మలఁగుపై । పరవశంబునఁ దరుణి పవళించెను
తిరువేంకటాచలాధిపుని కౌఁగిటఁ గలసి । అరవిరై నును జెమట నంటినదిగాన. ॥ పలుకు ॥

[IV — 74]

లఘుటీక :—

ఈ సంకీర్తనకు ని. రే. 21లో నాటరాగము నిర్దేశింపఁబడినది.

[ప] కలికితనములన్ = నేర్పరితనముంచేత.

1. నెఱులు = వెంట్రుకలు. కెలకులన్ = ఇరుప్రక్కలందు. పరిణతులతో = ముగింపులతో. జట్టిగొనెన్ = వెంటఁ గొనెను. జట్టి యనఁగా వెలయని తెలుఁగు నైఘంటికులు. తమిళమున 'చంపుట' అని 'చట్టి' శర్థము. చంపుటనుండి పరాభవించుట, స్వాధీనపఱచుకొనుట మొదలగు భావములు వచ్చియుండును.

2. అంగజగురునితోఁడ = మన్మథునితండ్రియైన వేంకటేశ్వరునితో.

3. మురిపెము = మురియు భావార్థకం. ఒరలు విఱుచుకొనుట. సోమరితనము. నేతఁగానితనము - ఇత్యాదులు ఛాయలు. దానినటన. దీనినే 'మోట్టాయితం' అన్నారు శృంగారలాక్షణికులు. 'మోట్టాయితం ప్రియం స్మృత్వాసాంగభంగ విజృంభణం' అని అమర వ్యాఖ్యలో క్షీరస్వామి (1-6-33). మలఁగు = శయ్య; మలగుధాతువునకు కన్నడమున 'శయనించు' అని యర్థము. అరవిరి = సగము విచ్చిన పూవు. ఇది భోగమందలి అతృప్తిని సూచించును. కమకనే నునుజెమట అల్పమైన - చెమట.

[రా. అ. కృ. శర్మ]

దివ్యశృంగారం అమలినమైనది. అందుకే 'తల్లి' శయనలీలలను భక్తుడు తడబాటులేక వర్ణించినాడు. అలమేలుమంగ తాళ్ళపాక వారిఇంటి ఆడపడుచు. తన చిన్నారితల్లి - కలిమిలేమ - ఎక్కడ కందిపోవునో యని ఆ 'పలుకుతేనెలతల్లి' పవ్వళించుటకు సంకీర్తనాచార్యుడు బంగారుమేడలో శయనమందిరమును సృష్టించి, ముత్యాల పాన్పును అమర్చినాడు.

అలమేలుమంగ పగలైనదాక పవ్వళించినది. సఖులు మంగమ్మ శయనమందిరం చేరి, ముసిముసి నగవులతో గుసగుసలాడినారు.

పలుకుతేనెల తల్లి కలికితనములతో విభుని మెప్పించి, కలసి, పవ్వళించినది.

చెలి పగలైనదాక పవ్వళించినది. ఆమె నిగనిగలాడు మోమున కిరువైపుల వినీలకుంతలములు చెదరినవి. జగదేకపతి మనస్సును తనజవ్వనమునే జన్నెవట్టి కొన్నది. కలిమికాంతకు స్వాధీనముకాని దేమున్నది? రేయి సరసములు తెల్లవారువరకు సాగినవి. అందుకే పగలైనప్పటికి పడక వదలలేదు.

తరుణి బంగారుమేడపై పవ్వళించినది. కొంగు జారినది. చనుగుబ్బల మెరుగులు వ్యాపించినవి. రాత్రి ఆమె శ్రీనివాసునితో కలసి, అలసినది. వాడు 'అంగజగురుడు.' ఇంక చెప్పవలసిన దేమున్నది? రాత్రంతా ఆమెకు నిదురపోవు అవకాశ మెక్కడిది? ఆమె కనుగొనలు ఎర్రవారినవి. అవి చెంగలువ కనుగొనల తొలకిన సింగారములు.

వనితమురిపాల నటనతో, పారవశ్యముతో ముత్యాలపాన్పుపై పవ్వళించినది. ఆమె తారుణ్యలావణ్యములు పరచిన ట్లున్నవి. వేంకటేశ్వరుని బిగికౌగిలినలుగుటవలన ఆమెమేన చిరుచెమట వ్యాపించినది. సగము విచ్చిన పూవువలె అలమేలుమంగ పవ్వళించినది.

[గా. శ్రీ.]

కర్ణాటక దేవగాంధారి - 22 వ మేళజన్యం — ఖండచాపు

స్వా:-- స గ మ ధ ని స - స ని ద ప మ గ రి స ‖

పల్లవి:

; ధ నీ ద పా ; ‖ మ గ ప మ గ రి సా పా ‖ ; ప్ర నీ స గా రీ ‖ సా ; ; ; ; ‖
ప లు కు తే నె ల త ల్లి ప వ ళిం చె ను

; స గా మ పా పా ‖ మ ధ మ గ గా మా పా పా ‖ ; ధ నీ స ని ద పా ‖ మ ద ధ ప మ గ రి స రి ని స ‖
క లి కి త న ము ల వి భు ని గ ల సి న ది గా న

2. గమ మ పా స ని ని ద ద ధ ‖ గ మ ద ప ధ మ గ రి పా ‖ ; ప్ర నీ స గా రి ‖ సా ; ; ; ; ‖
ప లు కు తే నె ల తి ల్లి ప వ ళిం చె ను

; స గా మ పా పా ‖ మ ప ధ మ గ గా మా పా పా ‖ ద ధ స ని రి స ని ద పా ‖ ద ద ధ మ గ రి స రి ని స ‖
క లి కి త న ము ల వి భు ని గ ల సి న ది గా న

3. గమ మ పా స ని ని ద ద ప ॥ గ మ ద ప ప మ గ రి స ని ॥ ని స ప ని స గా రి ॥ పా ; ; ; ; ॥ ; స గా మ పా పా ॥
ప లు కు తే నె ల త ల్లి ప వ ళిం చె ను క లి కి త న

స ని ద ప నీ సా సా ॥ ; ని సా గ రీ సా ॥ స ని ద ప ప మ గ రి ని స ॥ గ మ
ము ల వి భు ని గ ల సి న ది గా న (పలుకు)

చరణము:—

; గ రీ ని సా సా ॥ గా ; మా పా ; ॥ ; ప గా మ పా పా ॥ ద ప మ గ గా మా పా పా ॥
ని గ ని గ ని మో ము పై నె రు లు గు ల కు ల చె ద ర

; గ మా ప స్ నీ నీ ॥ ని ద దా ప మ పా పా ॥ ; మ పా మ గ గా , మా ॥ పా ; ప మ గ రి స రి స ॥
ప గ లై న దా క చె లి ప వ ళిం చె ను

2. ; గ రీ ని సా సా ॥ ప మ మ గ గ మ పా ; ॥ ; ప గా మ పా పా ॥ మా ప నీ ద పా పా ॥
ని గ ని గ ని మో ము పై నె రు లు గు ల కు ల చె ద ర

; గ మా ప ని రి స స్ ని నీ ॥ ని ద దా ప మ పా పా ॥ ; ని పా మ గ గా , మా ॥ పా గ మ పా , స్ ని ద పా ॥
ప గ లై న దా క చె లి ప వ ళిం చె ను

; ధ గా మ పా ని ధ || నీ సా సా సా ; || ; ద ని సా స మ గా || గ రి స ని నీ సా ; సా ||
తె గ ని వ రి ణ తు ల తో తె ల్ల వా రి న దా క

2. ; ధ గా మ పా ని ధ || నీ సా సా స రి స ని స ని || నీ ధ ని సా సా , మ గా ప మ || మ గ గా రి స ని సా సా ||
తె గ ని వ రి ణ తు ల తో తె ల్ల వా రి న దా క

; ధ నీ సా ; రి గ రి | రి ని రి సా ని ద పా పా || ; పా నీ దా పా || మ ద ధ ప మ గ రి స రి ని స | గ మ
జ గ దే క ప తి మ న సు జ ట్టి గొ ని గా న (పలుకు)

(ఇట్లే మిగిలిన చరణములు)

——[o]——

సవరణలు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
iii	6	అధ్యకాత	ఆకాధ్యత
3	6	పాలిపాలి	పాలిపాలి
10	7	నిజవైనది	నిజమైనది
30	7	దూడల	దూడల
70	9	పరమాత్ముడు	పరమాత్ముడు
100	5	కేషువలు	కేష్టువలు
108	1	ని రి స ని జ య రా	ని రి స ని జ యు రా
	2	మ గ రి స మా	మ గ రి స మా
109	2	గ రి గ స మా	గ రి గ స మా
113	1	ప మ ద ప వు నీ	ప పు ద ప వు నీ
	2	రి గ మ క	రి గ మ క
	4	స ని ప పా ర వు ట	స ని ప పా ర వు ట
		రి గ మ క	రి గ మ క

ధర్మమే మనల్ని కాపాడుతుంది

తిరుమల తిరుపతి దేవస్థానముల

ధర్మ ప్రచార పరిషత్